




తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM








నిజామాబాద్ : fb.com/vaartha

PUBLISHED FROM NIZAMABAD, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

9-12-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 309 పేజీలు : 10+4 వెల : 6.50







శుక్రవారం డెహ్రాడూన్‌లో జరిగిన 'ఉత్తరాఖండ్ గ్లోబల్ ఇన్వెస్టర్ల సదస్సు'లో ప్రధాని మోడీ

# ఆపరేషన్ సక్సెస్

>> నుంచి 8 వారాల సమయం పడుతుందని తెలిపారు. కెసిఆర్ ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం నిలకడగానే ఉందని తెలిపారు. చికిత్స పొందుతున్న కెసిఆర్ వెంట భార్య శోభమ్మ, తనయుడు మాజీ మంత్రి కెటిఆర్, కుమార్తె కవిత, ఎంపీ సంతోష్‌కుమార్, మాజీ మంత్రి హరీశ్‌రావు తదితర కుటుంబ సభ్యులు ఉన్నారు. కాగా, మాజీ సిఎం కెసిఆర్‌కు సాయంత్రం యశోద డాక్టర్ల ఆధ్వర్యంలో తుంటి ఎముక మార్పిడి(హిప్ రిప్లేస్‌మెంట్) శస్త్ర చికిత్స విజయవంతంగా ముగిసింది. డాక్టర్ ఎంవీ రావు ఆధ్వర్యంలోని వివిధ విభాగాలకు చెందిన వైద్యుల బృందం పరీక్షల అనంతరం హిప్ రిప్లేస్‌మెంట్ శస్త్రచికిత్స చేయాలని నిర్ధారించారు. దీంతో శుక్రవారం సాయంత్రం వైద్యుల బృందం... శస్త్ర చికిత్సను విజయవంతంగా పూర్తి చేసింది. కుటుంబ సభ్యులతో పాటు పలువురు నేతలు ఉదయం నుంచి ఆసుపత్రిలోనే ఉండి కెసిఆర్ ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకున్నారు. మాజీ సిఎం కెసిఆర్‌కు మెరుగైన వైద్య సహాయం అందేలా చూడాలని సిఎం రేవంత్‌రెడ్డి ఆసుపత్రి వర్గాలను ఆదేశించారు. స్వయంగా పర్యవేక్షణ కోసం వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి రిజ్వీని ఆసుపత్రి వద్దకు పంపించారు. సిఎం ఆదేశాల మేరకు యశోద ఆసుపత్రికి వెళ్లిన ఆయన వైద్యులతో మాట్లాడి కెసిఆర్ ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. అనంతరం కెసిఆర్ ఆరోగ్య పరిస్థితిని రిజ్వీ రేవంత్‌కు వివరించారు. కెసిఆర్ త్వరగా కోలుకోవాలని సిఎం రేవంత్ ఆకాంక్షించారు. కెసిఆర్ ఆరోగ్యంపై ప్రధానమంత్రి నరేంద్రమోడీ స్పందించారు. తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు గాయం అయ్యిందని తెలిసి చాలా బాధపడ్డాను. ఆయన త్వరగా కోలుకోవాలని, మంచి ఆరోగ్యంతో తిరిగి రావాలని ప్రార్థిస్తున్నాను' అని ట్వీట్ చేశారు. కెసిఆర్ ఆరోగ్యంపై స్పందించిన గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ కెసిఆర్‌కు గాయం కావడం బాధ కలిగించిందన్నారు. కెసిఆర్ త్వరగా కోలుకోవాలని ట్వీట్ చేశారు. హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ మాజీ మంత్రి కెటిఆర్‌కు ఫోన్ చేసి మాజీ సిఎం కెసిఆర్ ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. మాజీ సిఎం కెసిఆర్ ఆరోగ్య పరిస్థితి తెలుసుకోవడానికి యశోద ఆసుపత్రి వద్ద ఉదయం నుంచి అభిమానులు పోటెత్తారు.

## ఉద్యమకారులపై కేసుల ఎత్తివేతకు సర్కార్ నిర్ణయం

**హైదరాబాద్, డిసెంబర్ 8, ప్రభాతవార్త:** తెలంగాణ ఏర్పాటు సందర్భంగా ఉద్యమంలో పాల్గొన్న వారిపై నమోదైన కేసులను ఎత్తివేసేందుకు సర్కారు నిర్ణయించింది.
ఇందుకోసం 2009 డిసెంబర్ 9 నుంచి 2014 జూన్ రెండు వరకు ఉద్యమంలో పాల్గొన్న వారిపై వున్న కేసుల వివరాలు తెలపాలని జిల్లాల ఎస్‌పిలు, కమిషనర్లకు సిఐడి ఉన్నతాధికారులు శుక్రవారం ఆదేశించారు.
ఇందు కోసం సిఐడిలో ప్రత్యేకంగా ఓ విభాగాన్ని ఏర్పాటు చేసి ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారిని బాస్‌గా నియమించారు

# నేటినుంచి అసెంబ్లీ

>> రాజన్ ప్రమాణ స్వీకారం చేయిస్తారు. ఈ మేరకు ప్రొటెం స్పీకర్ నియామకంపై రాజ్‌భవన్ నోటిఫికేషన్ విడుదల చేసింది. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తర్వాత నవంబర్ 30న మూడోసారి అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఫలితాలు డిసెంబర్ 3వ తేదీన వెలువడ్డాయి. ఈ ఫలితాల్లో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మిత్రపక్షమైన సిపిఐతో కలిసి అధికారంలో ఉన్న బిఆర్‌ఎస్ పార్టీని ఓడించింది. 65 స్థానాలతో స్పష్టమైన మెజారిటీ సాధించింది. బిఆర్‌ఎస్ మాత్రం కేవలం 39 స్థానాలతో సరిపెట్టుకుంది. గురువారం తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు దీరింది. సిఎంగా రేవంత్‌రెడ్డి 11 మంది ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. అదే రోజు తొలి కేబినెట్ సమావేశం కూడా నిర్వహించారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన ఎమ్మెల్యేలు, శనివారం ప్రమాణ స్వీకారం చేయించేందుకు అసెంబ్లీ ప్రత్యేక సమావేశం నిర్వహించబోతుంది. ప్రొటెం స్పీకర్ శాసనసభలో అధ్యక్ష స్థానంలో ఉండి, 118 మంది ఎమ్మెల్యేలతో ప్రమాణ స్వీకారం చేయిస్తారు. ఆదివారం సభకు సెలవు ప్రకటించే విషయంపై స్పష్టత రాలేదు. ఈ నేపథ్యంలో 10వ తేదీ లేదా 11వ తేదీన స్పీకర్ ఎన్నిక కోసం నోటిఫికేషన్ జారీ అవుతుంది. సభలోనే అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వేదాంతం నరసింహాచార్యులు వద్ద స్పీకర్ పదవికి ప్రతిపాదిత ఎమ్మెల్యే నామినేషన్ దాఖలు చేస్తారు. సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ దాఖలుకు గడువు విధించనున్నారు. అనంతరం అదే రోజు మరుసటి రోజు స్పీకర్ స్థానంలో ఎన్నికైన అభ్యర్థి ఆసీనులవుతారు. ఈసందర్భంగా నూతన స్పీకర్‌ను సభలోని ఆయన స్థానం వరకు సిఎంతో పాటు విపక్ష నేతలు మర్యాద పూర్వకంగా తోడుకొని వస్తారు. అనంతరం కొత్త స్పీకర్‌కు అభినందనలు తెలుపుతారు. స్పీకర్‌గా వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్‌ను కాంగ్రెస్ అదిష్ఠానం ఇప్పటికే ప్రకటించింది. గడ్డం ప్రసాద్‌కుమార్ ఒక్కరే ఈ పదవికి నామినేషన్ దాకలు చేసే అవకాశం కనిపిస్తోంది. దీంతో స్పీకర్‌గా గడ్డం ప్రసాద్‌కుమార్ ఎన్నికలో ఏకగ్రీవం కానున్నారు. కాగా, శనివారం జరిగే శాసనసభ కేవలం ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారాల వరకే పరిమితమవుతుందని సంబంధిత వర్గాల సమాచారం.

**ప్రోటెం స్పీకర్‌గా అక్బరుద్దీన్ ఉంటే నేను ప్రమాణ స్వీకారం చేయను: రాజాసింగ్**

ప్రొటెం స్పీకర్‌గా అక్బరుద్దీన్ ఒవైసి ఉంటే తాను ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేయబోనని గోషామహల్ బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్ స్పష్టం చేశారు. తాను బతికున్నంత వరకు ఎంఐఎం సమక్షంలో ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేయనని తేల్చి చెప్పారు. 2018లో కూడా ఇలానే ఎమ్మెల్యేలనే ప్రొటెం స్పీకర్‌గా నియమించారని అప్పుడు కూడా తాను ప్రమాణ స్వీకారం చేయలేదని గుర్తు చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఒక మాట అడగాలని అనుకుంటున్న అంటూ మీరు కూడా కెసిఆర్ అడుగుజాడల్లోనే వెళ్లాలని అనుకుంటున్నారా అంటూ రాజాసింగ్ ప్రశ్నించారు. తెలంగాణలో బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేశాక వాళ్ల కారు స్టీరింగ్‌ను ఎంఐఎం పార్టీ చేతుల్లో పెట్టి తప్పు చేశారని అన్నారు. ఎంఐఎం పార్టీ వారి ముందు ప్రమాణ స్వీకారం చేయాలా? వారు కాకుండా ఎవరైతే సీనియర్ నాయకులు ఉంటారో వారికే స్పీకర్‌గా నియమించవచ్చు కదాఅని ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ఓ వీడియో సందేశాన్ని విడుదల చేశారు.

# మహిళలకు బస్సులు ఫ్రీ

>> లలో మహిళల ఉచిత ప్రయాణానికి సంబంధించిన చార్జీల మొత్తాన్ని ప్రభుత్వం టీఎస్‌ఆర్టీసీకి చెల్లించనుంది. ఈమేరకు శుక్రవారం టీఎస్‌ఆర్టీసీ ఎండీ విసి సజ్జన్నార్ నిర్వహించిన మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆర్టీసీ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణం పథకానికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. మహాలక్ష్మి పథకానికి సంబంధించి మార్గదర్శకాలు విడుదల చేయాలని సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారనీ, శనివారం మధ్యాహ్నం 1.30 గంటలకు అసెంబ్లీ ప్రాంగణం నుంచి ఈ పథకాన్ని అమలు చేయనున్నట్లు వెల్లడించారు. మహిళామంత్రులు, సీఎస్, ఎమ్మెల్యేలతో పాటు మహిళా ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారనీ, ప్రజా రవాణా వ్యవస్థలో ఇది చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా ప్రజా రవాణాకు మేలు జరుగుతుందనీ, మహిళా సాధికారతకు దోహదపడుతుందని చెప్పారు. కోవిడ్ తరువాత దేశవ్యాప్తంగా ప్రైవేటు వాహనాల సంఖ్య పెరిగిందనీ, ఈ కారణంగా ఆర్టీసీపై తీవ్ర ప్రభావం పడిందన్నారు. ఉచిత బస్సు ప్రయాణం పథకం వల్ల మహిళలకు రక్షణ ఉంటుందనీ, ట్రాఫిక్ సమస్య తగ్గుతుందని వెల్లడించారు. కాగా, జిల్లాలలో పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సులలో నగరాలలో ఆర్డినరీ, మెట్రో బస్సులలో మహిళలు రాష్ట్ర సరిహద్దు వరకు ఎక్కడి నుంచి ఎక్కడికైనా ప్రయాణించవచ్చని సజ్జన్నార్ వెల్లడించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన ఏదో ఒక స్థానికత ధృవీకరణ కార్డును మహిళలు చూపిస్తే సరిపోతుందన్నారు. ప్రయాణ సమయంలో మహిళలకు జీరో టికెట్ ఇస్తామనీ, 5, 6 రోజుల తరువాత ఎలక్ట్రానిక్ మిషన్ ద్వారా జీరో టికెట్ ప్రింటింగ్ చేయనున్నట్లు వెల్లడించారు.

## అప్పులు తేల్చండి

>> నప్పటికీ ఆయన వెళ్లకపోవడం చర్చనీయాంశంగా మారింది. సెక్రటేరియట్‌లో జరిగిన విద్యుత్ శాఖపై సమీక్షకు సంబంధించి తనకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని ప్రభాకర్‌రావు మీడియాకు తెలిపారు. సిఎం రేవంత్ వద్ద జరిగిన సమీక్షా సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలతో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సిఎం కార్యాలయ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతదితరులు హాజరయ్యారు.



శుక్రవారం కెసిఆర్‌ను పరామర్శించడానికి ఆసుపత్రికి వస్తున్న జానారెడ్డి

## కెసిఆర్‌ను పరామర్శించిన
# కాంగ్రెస్ నేత జానారెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు8:** బిఆర్‌ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావును కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి తన సతీమణి, తనయుడు, నాగార్జున సాగర్ ఎమ్మెల్యే జయవీర్ వెంకట్‌రెడ్డితో కలిసి పరామర్శించారు.
శుక్రవారం యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కెసిఆర్‌ను పరామర్శించి వివ రాలను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, అసెంబ్లీ మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్, మాజీ మంత్రులు జగదీష్‌రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్‌గౌడ్, సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్, ఇంద్రకరణ్‌రెడ్డి, దయాకర్‌రావు, గంగుల కమాలకర్, వేముల ప్రశాంత్‌రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మాజీ చైర్మన్లు ప్రజాప్రతినిధులు కెసిఆర్ ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు.

# నేనున్నా.. పరిష్కరిస్తా

>> లోపల ప్రజలు కూర్చోవడానికి 320 సీట్లను ఏర్పాటు చేశారు. బయట కూడా క్యూలైన్లు ఏర్పాటు చేశారు. ఎండ నుంచి రక్షణ కోసం క్యూలైన్ల పైన నీడను కల్పించారు. ద్వారాల వద్ద నిలుచున్న వారికి, ప్రజా దర్బార్‌లోకి వచ్చిన ప్రజలకు తాగునీటి వసతి. ఇతర మౌలిక సదుపాయాలను కల్పించారు. హైదరాబాద్ నగరం నుంచే కాకుండా వివిధ జిల్లాల నుంచి విజ్ఞాపనలతో వచ్చిన ప్రజలతో ప్రజా దర్బార్ కిక్కిరిసింది.
తొలి రోజు అత్యధిక సంఖ్యలో ప్రజలు ప్రజా భవన్‌కు రావడంతో సిఎం రేవంత్ అందరినీ కలువలేకపోయారు. పలువురు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా, సిఎం రేవంత్‌రెడ్డి ప్రజా భవన్‌లో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించింది. మొదటి రోజు ప్రజా దర్బార్‌పై సామాజిక మాధ్యమం ఎక్స్ ద్వారా స్పందించిన రేవంత్ రెడ్డి జనం కష్టాలు వింటూ, కన్నీళ్లు తుడుస్తూ తొలి ప్రజా దర్బార్ సాగిందని వివరించారు. జనం నుంచి ఎదిగి ఆ జనం గుండె చప్పుడు విని వాళ్ల సేవకుడిగా సాయం చేసే అవకాశం రావడానికి మించిన తృప్తి ఏముంటుందని ట్వీట్‌లో పేర్కొన్నారు.

## లాల్దుహోమా ప్రమాణం

>> చిందని తెలిపారు. 12 మంది మంత్రివర్గంలో లాల్‌రిన్‌పులి ఏకైక మహిళా మంత్రిగా ఉన్నారు. వీరిలో ఏడుగురు మొదటిసారి ఎన్నికల్లో పోటీచేసి గెలిచిన వారే ఉన్నారు. మంత్రులుగా ప్రమాణం చేసినవారిలో కె.సప్దంగా, వన్‌లాల్‌హనా, సి.లాల్‌తావివుంగా, లాల్‌తన్‌సంగా, డా.వన్‌లాల్తనా, పిసి వన్‌లాల్‌రువాతా, లాలరిన్‌పుయ్‌లు కేబినెట్ మంత్రులుగా ప్రమాణాలుచేసారు. రోడింగ్లియానా, లాల్‌చన్‌జోవా, లాల్నిలావమా, లాల్‌నిగిన్‌గ్లోవా హమర్‌లను సహాయమంత్రులుగా నియమించారు.
2019లో రాజకీయ పార్టీగా రిజిస్టరు అయిన జడ్‌పిఎం ఈ ఎన్నికల్లో అప్రతిహత విజయం సాధించింది. మొత్తం 27 స్థానాలు గెలుచుకుని ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరించింది. అప్పటి వరకూ జోరాంతంగా నాయకత్వంలో ఉన్న మిజో నేషనల్‌ఫ్రంట్ ప్రభుత్వాన్ని కాదని ఇపుడు జడ్‌పిఎం అధికారం చేపట్టింది. 2018లో ఎంఎన్‌ఎఫ్ 26 స్థానాలు గెలిచింది. ఈసారి ఎన్నికల్లో కేవలం పది మాత్రమే గెలిచింది.

## లోక్‌సభ సభ్యత్వానికి సిఎం రేవంత్ రాజీనామా

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం రాత్రి లోక్‌సభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గం నుంచి ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్నారు. లోక్‌సభ స్పీకర్ ఓమ్ బిర్లాతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమావేశమైనారు. ఆయన రాజీనామా పత్రాన్ని స్పీకర్ ఓమ్‌బిర్లాకు రేవంత్‌రెడ్డి సమర్పించారు. తెలంగాణ వ్యవహారాల మాజీ ఇంచార్జీ మాణిక్యం ఠాకూర్‌తో కలిసి ఆయన స్పీకర్‌ను కలిశారు. అనంతరం మాణిక్యం ఠాకూర్‌తో సమావేశమైనారు.

## వారం - వర్జ్యం

తేది : 09-12-2023, శనివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
ద్వాదశి ఉ.6.12, చిత్త ఉ.10.43,
వ.సా.4.34-6.15,
దు.ఉ.6.25-7.09
శుభసమయం లేదు, జ్యేష్ఠ కార్తె
రాహుకాలం ఉ.9.00-10.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** దూరప్రాంత విషయాలు సానుకూల దిశలో ఉంటాయి. వ్యాపార పరంగా అభివృద్ధి బాగుంటుంది.

**వృషభం :** స్టేషనరీ వ్యాపారస్తులకు అనుకూలంగా ఉంది. ఉద్యోగంలో నిపుణతను నిరూపించు కోగలుగుతారు.

**మిథునం :** వర్గ రాజకీయాలను సమర్థవంతంగా నడుపుతారు. జీవిత భాగస్వామి సలహాలను పాటిస్తారు.

**కర్కాటకం :** వృత్తి, ఉద్యోగాల పరంగా ఉన్నతిని సాధించడానికి గాను దృష్టిని సారిస్తారు.

**సింహం :** ఆర్థికపరమైన లాభాలను పూర్తి స్థాయిలో అందుకోవడానికి గాను శ్రమిస్తారు. ధనలాభం.

**కన్య :** చెల్లించవలసిన ఇన్‌స్టాల్ మెంట్లను వాయిదా వేస్తారు. విదేశీ ప్రయాణ యత్నాలు కలిసి వస్తాయి.

**తుల :** ఇ-మెయిల్స్‌ను సకాలంలో సరిచూసుకోవడం వలన ఉపయుక్తమైన సమాచారాన్ని తెలుసుకుంటారు.

**వృశ్చికం :** అసమర్థవంతమైన సన్నిహిత వర్గం వలన కొన్ని చికాకులను ఎదుర్కొన వలసి వస్తుంది.

**ధనుస్సు :** రహస్య ప్రయాణాలను, చర్చలను సాగిస్తారు. మీ అభిప్రాయాలతో కుటుంబ సభ్యులు ఏకీభవిస్తారు.

**మకరం :** కొంతమంది మిమ్మల్ని ఇరుకున పెట్టే ప్రయత్నాలు సాగిస్తారు. అయితే ఆ ప్రయత్నాలేవీ ఫలించవు.

**కుంభం :** ప్రతి పని నిదానంగా నింపాదిగా సాగుతుంది. ఆత్మస్థైర్యం కొండంత అండగా నిలుస్తుంది.

**మీనం :** అనుకున్న పనులు అతి కష్టం మీద సానుకూల పడతాయి. రాజకీయ సమీకరణలు చేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కొం, హైదరాబాద్

# ఢిల్లీ వెళ్లిన ముఖ్యమంత్రి

>> విప్‌పదవులు కేటాయించాల్సి వుంది. వీటి కోసం తీవ్ర స్థాయిలో పోటీ నెలకొంది. ప్రస్తుతం ఆదిలాబాద్, నిజమాబాద్ హైదరాబాద్ జిల్లాల నుంచి ఎవ్వరికి అవకాశం లభించలేదు. ఉమ్మడిరంగారెడ్డి జిల్లాకు చెందిన గడ్డం ప్రసాద్‌కుమార్‌కు స్పీకర్ పదవి లభించింది. ఆజిల్లాకు కూడా మంత్రి పదవి లభించలేదు. సామాజిక భౌగోళిక సమీకరణాల నేపథ్యంలో తమకు మంత్రి పదవులు లభిస్తాయని చాలా మంది భావిస్తున్నారు. ఇబ్రహీం పట్నం నుంచి విజయం సాధించిన మల్‌రెడ్డి రంగారెడ్డి, బోధన్ శాసనసభ్యులు సుదర్శన్‌రెడ్డి, మంచిర్యాల శాసనసభ్యులు కె.ప్రేమసాగర్‌రావు, వేములవాడ నియోజకవర్గం ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మంత్రి పదవుల రేసులో ఉన్నారు. మున్నూరు కాపు సామాజిక వర్గం ప్రభావితంచేయడానికి ఆదిశ్రీనివాస్‌కు మంత్రి పదవి ఇవ్వడం తప్పదని చర్చసాగుతోంది. ఆలేరు బీర్ల ఐలయ్యయాదవ్, షాద్‌నగర్ నుంచి ఎన్నికైన రజిక సామాజిక వర్గం ఈర్లపల్లి శంకరయ్యకు ఎంబిసి కోటాలో మంత్రి పదవి వస్తుందని చర్చలు సాగుతున్నాయి. మరోవైపు ఓటమి చెందిన వారికి మంత్రి పదవులు ఇవ్వకూడదని రాహుల్‌గాంధీ ఖరాఖండిగా చెప్పిన ఓటమిపాలైన వారిలో ఆశలు చావడంలేదు. ముషిరాబాద్ నుంచి ఓడిన అంజన్‌కుమార్‌యాదవ్, నిజామాబాద్ అర్బన్ అభ్యర్థిగా పరాజయంపొందిన షబ్బీర్ అలీ, ఎల్‌బి నగర్ ఓటమితో పరాభవంచెందిన మధుయాష్కీల పేర్లు పరిశీలించాలని డిమాండ్ కూడా వుండటంతో రేవంత్‌రెడ్డి అదిష్ఠానంతో శుక్రవారం జరిపే కీలక సమావేశంపై అందరి దృష్టి కేంద్రీకృమైంది.

# మహువాపై వేటు

>> ఆమెను సభ నుంచి బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు. ఆమెపై వచ్చిన ఆరోపణలపై ఏథిక్స్ కమిటీ ఇచ్చిన నివేదిక శుక్రవారం (ఈరోజు) మధ్యాహ్నం లోక్‌సభ అనంతరం ఆమెను బహిష్కరించాలని డిమాండ్ చేస్తూ పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి తీర్మానాన్ని పెట్టారు. అయితే ఈ తీర్మానాన్ని విపక్షాలు వ్యతిరేకించాయి. ఎథిక్స్ కమిటీ ఇచ్చిన నివేదికపై అధ్యయనం చేసేందుకు తమకు కొంత సమయమివ్వాలని, నివేదికపై ఓటింగ్‌కు ముందు సభలో జరపాలని టిఎంసి సహా పలువురు విపక్ష ఎంపీలు డిమాండ్ చేశారు. ఈ క్రమంలో నివేదికపై కొంతసేపు చర్చించేందుకు స్పీకర్ ఓం బిర్లా అనుమతిచ్చారు. ఈ క్రమంలోనే అధికార, విపక్షాల మధ్య వాడీ వేడీ చర్చ జరిగింది. అయితే, చర్చలో తనకు అవకాశమివ్వాలని మహువా కోరగా సభాపతి అందుకు నిరాకరించారు. అనంతరం మూజువాణీ ఓటింగ్ ద్వారా .. ఈ నివేదికను ఆమోదించింది. అనంతరం మహువాను బహిష్కరిస్తున్నట్లు ప్రకటించిన స్పీకర్ సభను వచ్చే డిసెంబర్ 11కి వాయిదా వేశారు. విపక్షాలు వాకౌట్ చేశారు. తన బహిష్కరణను మహువా తీవ్రంగా వ్యతిరేకించారు. ఎథిక్స్ కమిటీ ప్రతి నిబంధనను ఉల్లంఘించిన మమ్మల్ని అణగదొక్కేందుకు ఈ కమిటీని ఓ ఆయుధంగా ఉపయోగిస్తున్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా కేవలం ఇద్దరు వ్యక్తులు చెప్పిన మాటలను నమ్మి నన్ను దోషిగా నిర్ధారించారు. ఇక, రేపు మాఇంటికి సిబిఐని పంపించి నన్ను వేధిస్తార్లో అని మహువా మండిపడ్డారు. లోక్‌సభలో ప్రశ్నలు అడిగేందుకు హిరానందానుంచి మెయిత్రా డబ్బులు, ఖరీదైన కానుకలు తీసుకున్నారని పార్లమెంట్ లాగిన్ వివరాలు దుబాయ్ నుంచి యాక్సెస్ చేశారని ఆరోపణలపై దర్యాప్తు చేపట్టిన ఎథిక్స్ కమిటీ ఆమెపై ఫిర్యాదు చేసిన బిజెపి ఎంపీ నిషికాంత్ దూబె, న్యాయవాది అనంత్ దెవద్రాయ్‌ను విచారించి అనంతరం 500 పేజీల నివేదిక రూపొందించిన అనైతిక ప్రవర్తన, సభాధిక్కరణకు పాల్పడ్డారని పేర్కొంది. పార్లమెంట్ లాగిన్ వివరాలు బయటవ్యక్తులకు ఇచ్చినట్లు కమిటీ నిర్ధారించింది.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:08/12/23

DAY - SINGAM SERIES Dr No:216
1st Prize Rs.100000/- 175783
2nd Prize Rs.7000/- 58443
3rd Prize Rs.3500/-
10660 11272 32551 41608 70876
72006 75479 76968 79692 85483
4th Prize Rs.200/-
2583 4778 5639 6139 6223 6402 6549
7071 7689 8707
5th Prize Rs.100/-
1483 4197 5809 5917 6071 6579 6740
6995 7580 7875
6th Prize Rs.50/-
0129 1446 2609 4036 6259 8007 9023
0213 1503 2711 4233 6585 8102 9050
0339 1775 2859 4375 6723 8200 9100
0385 1787 2913 4513 6952 8360 9213
0664 1838 2922 4933 6958 8502 9329
0838 1921 3047 5090 7159 8509 9662
0971 1984 3425 5127 7199 8619 9702
0982 2003 3450 5336 7353 8628 9843
0999 2004 3481 5524 7623 8667 9879
1035 2033 3521 5581 7694 8669 9990
1162 2057 3583 5637 7711 8791
1236 2126 3794 5672 7841 8813
1361 2306 3869 6060 7879 8828
1375 2384 3947 6175 7902 8845
1438 2545 3986 6233 7905 8896

DAY - KUIL SERIES Dr No:216
1st Prize Rs.100000/- 738309
2nd Prize Rs.7000/- 60013
3rd Prize Rs.3500/-
06615 12900 33009 34649 68516
72972 80126 90284 96218 99024
4th Prize Rs.200/-
0460 0934 1522 2171 2775 4136 4204
7916 8288 9702
5th Prize Rs.100/-
1246 2643 2647 2810 3392 4276 4346
4584 5273 7770
6th Prize Rs.50/-
0054 2096 3465 4868 6565 8001 8896
0206 2336 3809 4904 6591 8068 8967
0558 2427 3860 5170 6824 8262 8983
0570 2428 3866 5238 6966 8332 9050
0833 2533 3885 5260 7292 8466 9274
1038 2554 3978 5791 7304 8501 9297
1174 2632 4197 5893 7352 8591 9486
1491 2766 4236 5907 7440 8684 9710
1601 2869 4279 5930 7507 8686 9952
1626 2898 4362 6022 7524 8711 9955
1811 2944 4381 6200 7588 8713
1825 2993 4462 6208 7751 8724
1909 3211 4538 6268 7936 8768
2061 3324 4759 6272 7979 8795
2090 3333 4867 6393 8000 8845

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:08/12/23

DAY - ROSA SERIES Dr No:216
1st Prize Rs.100000/- 529345
2nd Prize Rs.7000/- 81288
3rd Prize Rs.3500/-
01892 20212 22986 25581 26200
28377 42135 49789 54437 88748
4th Prize Rs.200/-
0951 1887 3610 3738 4443 5467 8344
8413 9689 9969
5th Prize Rs.100/-
0618 3172 3764 5283 5942 6110 6294
6466 7913 8897
6th Prize Rs.50/-
0042 1270 3146 4591 5890 7979 9129
0064 1575 3183 4831 5897 8220 9209
0124 1798 3189 5127 5920 8278 9234
0168 1905 3230 5130 5950 8438 9389
0196 2007 3377 5262 6129 8459 9479
0326 2072 3390 5328 6153 8485 9510
0459 2082 3439 5436 6245 8531 9657
0496 2083 3488 5458 6472 8547 9740
0594 2297 3732 5459 7233 8655 9804
0755 2371 4039 5472 7453 8704 9874
0876 2596 4201 5504 7709 8725
0969 2651 4244 5579 7804 8973
1116 2833 4284 5629 7849 9042
1193 3111 4297 5641 7931 9048
1231 3117 4568 5753 7932 9083

DAY - DEAR SERIES Dr No:216
1st Prize Rs.100000/- 331461
2nd Prize Rs.7000/- 70479
3rd Prize Rs.3500/-
17275 24123 49649 54055 73458
74908 83484 96318 99436 99544
4th Prize Rs.200/-
2161 2956 4256 4592 4927 4946 5971
7042 8211 8216
5th Prize Rs.100/-
3147 4894 4969 5385 5643 5875 6167
6181 7997 8249
6th Prize Rs.50/-
0021 1776 3094 4768 6642 7906 9314
0180 1777 3425 4887 6733 8042 9338
0217 2034 3577 4932 6930 8100 9448
0257 2193 3612 5054 6984 8120 9538
0421 2280 3759 5112 7010 8163 9608
0665 2389 3813 5141 7024 8239 9616
0864 2398 3864 5232 7393 8308 9622
0923 2485 3873 5404 7404 8367 9644
1056 2497 4090 5491 7625 8378 9692
1168 2502 4274 5842 7729 8595 9751
1169 2794 4284 5844 7744 8755
1227 2827 4357 6125 7761 8988
1327 2845 4508 6234 7791 9053
1374 2854 4532 6394 7828 9222
1584 2983 4669 6450 7842 9306

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:08/12/23

DAY - THANGAM SERIES Dr No:216
1st Prize Rs.100000/- 257208
2nd Prize Rs.7000/- 37042
3rd Prize Rs.3500/-
14482 16348 17314 24434 29026
46184 67886 72469 77923 89953
4th Prize Rs.200/-
0931 2166 2812 2874 3788 6731 8305
8711 8990 9763
5th Prize Rs.100/-
1465 1706 1807 2478 3035 4170 5564
6557 7173 9996
6th Prize Rs.50/-
0107 1991 3420 4435 6017 7722 8960
0380 2215 3503 4505 6040 7727 9170
0490 2260 3520 4558 6042 7928 9188
0591 2327 3711 4603 6059 7937 9324
0796 2538 3736 4858 6082 8121 9359
0802 2626 3746 4870 6157 8255 9488
0927 2668 3757 4969 6231 8364 9607
0942 2679 3917 5024 6300 8372 9614
1430 2754 4054 5100 6537 8406 9742
1483 2844 4062 5263 6666 8493 9991
1676 2943 4237 5273 7186 8506
1708 2946 4353 5414 7209 8642
1726 3292 4375 5725 7214 8713
1906 3325 4385 5822 7343 8821
1954 3374 4431 5857 7473 8927

DAY - VAIRAM SERIES Dr No:75
1st Prize Rs.50000/- 948151
2nd Prize Rs.7000/- 76526
3rd Prize Rs.3500/-
37864 58601 61890 63442 68729
77799 87232 89265 89409 91419
4th Prize Rs.200/-
2287 3029 3246 3735 4388 4857 5489
7742 9246 9900
5th Prize Rs.100/-
1236 1747 2225 2346 4813 7017 7909
8072 8799 9136
6th Prize Rs.50/-
0042 1301 3209 4606 5841 7503 8894
0088 1381 3264 4694 5990 7556 9263
0124 1393 3573 4766 6037 7588 9355
0130 1404 3611 4859 6107 7863 9411
0178 1541 3628 4884 6210 7894 9486
0356 1725 3664 4968 6260 7923 9601
0392 2241 3676 5131 6589 8117 9795
0395 2253 3697 5266 6685 8129 9860
0639 2345 3734 5366 6704 8212 9942
0659 2398 3875 5394 6801 8309 9969
0689 2709 4026 5727 6946 8326
0779 2777 4138 5732 7196 8554
1185 2787 4477 5747 7342 8577
1223 2807 4492 5773 7387 8626
1280 2995 4515 5818 7500 8683

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:08/12/23

DAY - NALLANERAM SERIES Dr No:216
1st Prize Rs.50000/- 128933
2nd Prize Rs.7000/- 20968
3rd Prize Rs.3500/-
07134 13422 31675 35676 44236
45520 49862 50897 59612 93760
4th Prize Rs.200/-
0303 0785 0947 5750 6554 7962 8255
8635 8900 9681
5th Prize Rs.100/-
0718 4506 4552 5109 5504 5703 6837
6998 7026 9905
6th Prize Rs.50/-
0158 1736 3460 4474 5666 6899 8788
0166 1776 3468 4493 5941 6993 8920
0192 1940 3483 4521 5947 7027 9040
0279 2322 3484 4610 5956 7044 9076
0391 2385 3495 4891 6011 7275 9474
0397 2598 3626 4990 6041 7535 9574
0541 2620 3841 5001 6059 7556 9584
0555 2816 3928 5069 6066 7910 9667
0774 2849 3938 5077 6178 7935 9702
0796 2876 3969 5128 6207 8010 9755
0821 2895 4195 5141 6495 8338
1126 2969 4287 5381 6591 8471
1542 2974 4324 5479 6632 8514
1583 3165 4394 5489 6695 8557
1643 3295 4425 5617 6862 8709

DAY - MANI SERIES Dr No:75
1st Prize Rs.50000/- 859687
2nd Prize Rs.7000/- 52968
3rd Prize Rs.3500/-
20031 24984 25561 26265 49376
54843 58046 64631 73348 98070
4th Prize Rs.200/-
3272 3834 3989 4093 5681 6539 6857
7307 8011 9207
5th Prize Rs.100/-
0711 1069 1525 1528 3159 3448 3462
5061 6427 6680
6th Prize Rs.50/-
0059 2124 3259 4791 6837 7818 8765
0193 2196 3303 4924 7082 7842 8851
0421 2374 3330 5328 7124 7887 9038
0890 2539 3524 5462 7167 7907 9436
0970 2561 3572 5500 7182 8082 9540
1208 2562 3593 5792 7198 8109 9619
1327 2601 3707 5847 7286 8166 9638
1496 2612 4072 5858 7420 8234 9783
1543 2647 4073 6067 7470 8268 9891
1552 2800 4108 6227 7485 8273 9911
1638 2851 4122 6361 7510 8279
1732 2888 4196 6411 7517 8376
1834 3172 4301 6425 7644 8448
1955 3189 4313 6583 7759 8489
2019 3241 4418 6783 7805 8584

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:08/12/23

DAY - KUMARAN SERIES Dr No:216
1st Prize Rs.50000/- 432149
2nd Prize Rs.7000/- 83751
3rd Prize Rs.3500/-
12846 13152 14624 22873 28824
52514 61786 62072 67314 90330
4th Prize Rs.200/-
0002 0122 0910 1140 1631 2884 3215
6656 7373 7498
5th Prize Rs.100/-
0591 0864 1165 1776 2402 2657 2760
3169 7822 8715
6th Prize Rs.50/-
0138 2169 3883 5344 7113 8681 9415
0316 2195 3926 5457 7160 8707 9465
0333 2256 4042 5630 7304 8721 9524
0695 2444 4162 5899 7405 8833 9569
0709 2481 4187 6041 7447 8847 9596
0753 2627 4242 6141 7734 8856 9632
0818 2652 4257 6228 7745 8885 9659
1069 3016 4477 6507 7813 8897 9661
1115 3122 4584 6854 7840 8898 9751
1374 3134 4847 6879 7992 8971 9807
1517 3239 5055 7000 8033 9018
1544 3436 5152 7027 8058 9142
1590 3486 5162 7057 8201 9264
1763 3735 5170 7068 8362 9282
1772 3788 5266 7087 8563 9388

DAY - VISHNU SERIES Dr No:216
1st Prize Rs.50000/- 945497
2nd Prize Rs.7000/- 57929
3rd Prize Rs.3500/-
28640 47513 51108 55658 56034
60451 69737 72302 73503 76176
4th Prize Rs.200/-
0190 0470 0579 1650 3683 4116 4357
5708 6714 6765
5th Prize Rs.100/-
0366 1280 1632 3431 3922 4420 6625
6968 7741 8432
6th Prize Rs.50/-
0322 2199 4148 5612 6703 7650 9425
0407 2205 4337 5711 6716 7777 9433
0443 2475 4381 5808 6812 7813 9491
0684 2615 4436 5838 6852 7914 9500
0745 2688 4475 5840 6908 8033 9697
0747 2700 4513 5970 7049 8053 9706
0911 2731 4526 6078 7236 8318 9723
1078 2807 4589 6174 7339 8652 9770
1144 2844 4821 6299 7400 8664 9774
1213 2962 4871 6316 7414 8670 9821
1511 3081 5048 6382 7501 8736
1623 3124 5146 6463 7572 8944
1964 3186 5439 6615 7593 8991
1975 3610 5474 6680 7594 9004
2042 3861 5508 6702 7628 9305

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:08/12/23

SWARNALAXMI SERIES Dr No:216
1st Prize Rs.50000/- 262809
2nd Prize Rs.7000/- 84200
3rd Prize Rs.3500/-
16195 27220 38101 49492 51281
51775 62172 73430 84881 95328
4th Prize Rs.200/-
0400 0657 1288 1564 3508 3523 3860
4173 5884 8781
5th Prize Rs.100/-
0072 0553 1118 1827 4608 6117 6445
8062 9536 9709
6th Prize Rs.50/-
0091 2027 3433 4862 6460 7834 9289
0236 2092 3482 4934 6520 7851 9578
0258 2382 3520 5073 6553 7901 9645
0320 2390 3614 5235 6601 7962 9676
0340 2635 3631 5253 6610 7977 9688
0370 2667 3698 5264 6611 8093 9829
0379 2706 3707 5305 6715 8203 9847
0582 2828 3798 5448 6748 8348 9880
0661 2866 3902 5468 6776 8358 9929
1137 3053 4241 5619 6801 8633 9982
1415 3098 4529 5681 6833 8669
1447 3138 4650 5732 6930 8832
1657 3277 4716 5886 7119 8929
1681 3318 4718 6163 7345 9180
1795 3428 4744 6274 7733 9221

DAY - LION SERIES Dr No:75
1st Prize Rs.50000/- 126311
2nd Prize Rs.7000/- 48940
3rd Prize Rs.3500/-
15390 15613 26537 37469 48158
59901 61506 72145 83293 94387
4th Prize Rs.200/-
1611 2109 3082 3472 4892 6305 7322
7369 8318 8913
5th Prize Rs.100/-
0249 1869 2666 3754 6241 6759 6772
8473 8934 9620
6th Prize Rs.50/-
0182 1630 3176 4275 6099 6924 8631
0190 1645 3217 4294 6152 6995 8668
0200 1729 3234 4298 6157 7101 8807
0289 1787 3282 4409 6244 7175 9055
0330 1938 3288 4495 6440 7232 9140
0337 2044 3302 4680 6538 7321 9311
0570 2190 3610 4775 6576 7323 9391
0588 2363 3676 4941 6690 7619 9481
0639 2405 3677 4958 6732 7673 9712
0692 2452 3716 5078 6750 8090 9898
0718 2739 3844 5082 6789 8116
0752 2783 3972 5114 6818 8167
0899 2845 4029 5456 6849 8169
1588 2903 4096 5484 6881 8225
1594 3075 4233 5972 6918 8279



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

9-12-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 309 పేజీలు : 10+4 వెల : 6.50



సీనియర్ మావోయిస్టు నేత ముక్కు సుబ్బారెడ్డి మృతి 3లో

గిరిజన వర్సిటీ బిల్లుకు లోక్‌సభ ఆమోదం 7లో


# నేటినుంచి అసెంబ్లీ


శుక్రవారం అసెంబ్లీ వద్ద భద్రతా ఏర్పాట్లు పరిశీలిస్తున్న సిఎస్ శాంతికుమారి, డిజిప రవిగుప్త తదితరులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబరు 8:** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు శనివారం నుంచి ప్రారంభం కానున్నాయి. మూడు లేదా నాలుగు రోజుల పాటు ఈ సమావేశాలు జరిపించాలని రేవంత్‌రెడ్డి సర్కార్ భావిస్తున్నట్లు సమాచారం. ఈ మేరకు ప్రోటెం స్పీకర్‌గా ఎంఐఎం నేత అక్బరుద్దీన్ ఒవైసిని నియిమించింది. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేల చేత ప్రోటెం స్పీకర్ ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. ఈ మేరకు తెలంగాణ 3వ శాసనసభ శనివారం ఉదయం 11 గంటలకు సమావేశం కానుంది. ఉదయం 8-30 గంటలకు ప్రొటెం స్పీకర్‌గా అక్బరుద్దీన్ ఒవైసీతో రాజ్‌భవన్‌లో గవర్నర్ తమిళిసై సౌందర ≫2

- తొలుత కొత్త ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారం
- 10 లేదా 11న స్పీకర్ ఎన్నికకు నోటిఫికేషన్
- గడ్డ ప్రసాద్ కుమార్‌కే స్పీకర్ అవకాశం
- ప్రోటెం స్పీకర్‌గా అక్బరుద్దీన్ ఉంటే ప్రమాణం చేయనన్న రాజాసింగ్



## ప్రోటెం స్పీకర్‌గా అక్బరుద్దీన్ ఒవైసి

**పభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్8:** తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో తొలి సమావేశాలకు ప్రొటెం స్పీకర్‌గా ఎవరు వ్యవహరిస్తారనే చర్చకు తెరపడింది. అక్బరుద్దీన్ ఒవైసి ప్రొటెం స్పీకర్‌గా వ్యవహరించనున్నారు. ఈమేరకు శనివారం ఉదయం 8-30గంటలకు ప్రమాణ స్వీకారం ≫2

## ఢిల్లీ వెళ్లిన ముఖ్యమంత్రి

### మంత్రుల శాఖలు, ఖాళీల భర్తీపై అధిష్ఠానంతో చర్చలు

**హైదరాబాద్,డిసెంబర్ 8,ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తొలిసారి ముఖ్యమంత్రి హోదాలో శుక్రవారం ఢిల్లీకి వెళ్లారు. లోక్‌సభ సభ్యత్వంకు రాజీనామా చేయడంతో పాటు, మంత్రుల శాఖల కేటాయింపుపై కాంగ్రెస్ అధిష్ఠానంతో ఆయన చర్చించడానికి పర్యటన ముఖ్య ఉద్దేశ్యమని పార్టీ వర్గాలద్వారా తెలిసింది.. ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్‌గాంధీతో ముఖ్యమంత్రి చర్చించారు. క్యాబినెట్‌లో ఖాళీగా వున్న మిగిలిన మంత్రిత్వ శాఖలలో కొత్తవారిని ఎవరిని నియమించుకోవాలో అనే అంశం తెలుసుకొనేందుకు ఆయన వెళ్లినట్లు తెలిసింది. క్యాబినెట్‌లో ఇంకా ఆరు మంత్రి పదవులు కేటాయించాల్సి వుంది. వీటితో పాటు డిప్యూటీ స్పీకర్, చీఫ్ విప్,మూడు ≫2

లోక్‌సభ సభ్యత్వానికి సిఎం రేవంత్ రాజీనామా 2లో



## తృణమూల్ ఎంపి మహువాపై వేటు

### లోక్‌సభనుంచి బహిష్కరణ

### ప్రశ్నలకు డబ్బు వ్యవహారం

**న్యూఢిల్లీ, డిసెంబరు 8:** తృణమూల్ కాంగ్రెస్ ఎంపి మహువా మొయిత్రాను లోక్‌సభ నుంచి బహిష్కరించారు. డబ్బులు తీసుకుని ప్రశ్నలు అడిగారన్నకేసులో ఆమె ఎథిక్స్ కమిటీ ఇచ్చిన నివేదికను లోక్‌సభ ఆమోదించింది. పార్లమెంట్‌లో ప్రశ్నలు అడిగినందుకు డబ్బులు తీసుకున్నారనే ఆరోపణలు ఎదుర్కొంటూ ఎంపీ మహువామొయిత్రాపై బహిష్కరణ వేటు పడింది. ఈ వ్యవహారంపై విలువల కమిటీ ఇచ్చిన నివేదికను లోక్‌సభ ఆమోదించింది. 'ఎంపీ మహువా అనైతికంగా, అమర్యాదగాను ప్రవర్తించారని కమిటీ చేసిన తీర్మానాన్ని సభ అంగీకరించింది. ఆమె లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దుచేస్తూ .. ≫2



## మిజోరం సిఎంగా లాల్డుహోమా ప్రమాణం

**ఐజ్వాల్, డిసెంబరు 8:** మిజోరమ్ ముఖ్యమంత్రిగా జోరామ్ పీపుల్స్ మూవ్‌మెంట్ అధినేత లాల్డుహోమా ప్రమాణ స్వీకారం చేసారు. ఇతర జడ్‌పిఎం నాయకులు కూడా మంత్రులుగా రాజ్‌భవన్ కాంప్లెక్స్‌లో ప్రమాణ స్వీకారాలుచేసారు. ముందురోజు జడ్‌పిఎం శాసనసభా పక్ష సమావేశం జరిగింది. నాయకుడిగా లాల్డుహోమాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డిప్యూటి నేతగా కె.సప్దంగాను ఎన్నిక చేసుకున్నారు. జడ్‌పిఎం మీడియా సెల్ ప్రధానకార్యదర్శి ఎడీ జోసాంగ్లియానా మాట్లాడుతూ వాల్ ఉపా మండలి అంటే పార్టీ సలహా మండలి లాల్డుహోమాను కలిసి మంత్రివర్గం కూర్పుపై చర్చిం ≫2

## నేటి నుంచి మహిళలకు బస్సులు ఫ్రీ

### అసెంబ్లీ ప్రాంగణం వద్ద ప్రారంభించనున్న సిఎం రేవంత్



### జిల్లాల్లో పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీలో ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ సర్వీసులకు వర్తింపు

### చిన్నారులు, బాలికలు, ట్రాన్స్‌జెండర్లకు కూడా ఉచితమే

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త :** తెలంగాణలో మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రాష్ట్రంలో అధికారంలోకి వస్తే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తామని అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంది. ఈ మేరకు కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో భాగమైన మహాలక్ష్మి పథకం అమలులోకిరానుంది. శనివారం సోనియా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా మధ్యాహ్నం 1.30 గంటలకు అసెంబ్లీ ప్రాంగణం వద్ద సిఎం రేవంత్ ఈ పథకాన్ని ప్రారంభించనున్నారు. ఆ తరువాతి నుంచి నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చని ప్రకటించింది.

రాష్ట్రంలోని బాలికలు,ట్రాన్స్‌జెండర్లకు కూడా ఈ పథకం వర్తిస్తుందని స్పష్టం చేసింది. ఈమేరకు శుక్రవారం దీనికి సంబంధించిన ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సులలో ప్రయాణానికి మాత్రమే వర్తింప జేయనున్నట్లుప్రకటించింది. ఆర్టీసీ బస్సు ≫2

# నేనున్నా.. పరిష్కరిస్తా

- ప్రజా దర్బార్‌లో విజ్ఞాపనలు స్వీకరించిన సిఎం రేవంత్
- ఎక్కువగా ధరణి సమస్యలే..
- దర్బార్‌కు క్యూకట్టిన ప్రజలు


శుక్రవారం ప్రజాభవన్‌లో జరిగిన ప్రజా దర్బార్‌లో ప్రజలనుండి వినతులు స్వీకరిస్తున్న సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబరు8:** రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి పదవీ బాధ్యతలు చేపట్టిన మరుసటి రోజే ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు శ్రీకారం చుట్టారు. ముఖ్యమంత్రి అధికార నివాసమైన మహాత్మా జ్యోతిభా పూలే ప్రజా భవన్‌లో శుక్రవారం ఉదయం ప్రజా దర్బార్ నిర్వహించారు. మొదటగా దివ్యాంగులకు ప్రాధాన్యం ఇచ్చి వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకుని వినతులను స్వీకరించారు. ప్రజా దర్బార్ వేదికకు వివిధ సమస్యలపై విన్నవించుటకు పెద్ద ఎత్తున వచ్చిన ప్రజల విజ్ఞాపనలు ముఖ్యమంత్రి స్వీకరించి,వారి సమస్యలను క్షుణ్ణంగా తెలుసుకున్నారు. వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. కాగా, ఎక్కువగా ధరణి సమస్యలను ప్రజలు నివేదించినట్లు సమాచారం. ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దనసరి అనసూయ (సీతక్క) ఉన్నారు.

తర్వాత ముఖ్యమంత్రి అత్యవసర సమావేశం నిమిత్తం సెక్రటేరియట్‌కు బయలుదేరారు. అనంతరం ప్రజా దర్బార్‌కు వివిధ సమస్యల పరిష్కారానికి వచ్చిన ప్రతి ఒక్కరి నుంచి సీతక్క విజ్ఞాపనలు స్వీకరించారు. ప్రజాదర్బార్ నిర్వహణకు ప్రభుత్వం విస్తత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ముఖ్యమంత్రి కార్యాలయం ముఖ్యకార్యదర్శి శేషాద్రి, డిజిపి రవి గుప్తా, జలమండలి ఎండి దానకిషోర్, జిహెచ్‌ఎంసీ కమిషనర్ రోనాల్‌రోస్, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్, ముషారాఫ్ తదితర అధికారులు ప్రజా దర్బార్ నిర్వహణను సమన్వయం చేశారు. గ్రీవెన్స్ రిజిస్ట్రేషన్లకు 15 డెస్క్‌లను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ప్రతి విజ్ఞాపన పత్రాన్ని ఆన్‌లైన్ ఎంట్రీ చేసి, ప్రతి విజ్ఞాపనకు ప్రత్యేక గ్రీవెన్స్ నెంబర్ ఇచ్చి, ప్రింటెడ్ ఎకనాలెడ్జిమెంట్ ఇవ్వడం, పిటీషన్ దారులకు ఎస్‌ఎంఎస్ ద్వారా కూడా ఎకనాలెడ్జిమెంట్ పంపేవిధంగా ఏర్పాటు చేశారు. ప్రజా దర్బార్ ≫2

# కరెంటు అప్పులు తేల్చండి

## ట్రాన్స్‌కో, జెన్‌కోకు సిఎం రేవంత్ ఆదేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 8:** 2014 జూన్ 2 ముందు ఉన్న విద్యుత్ పరిస్థితి,ప్రస్తుతం ఉన్న పరిస్థితి పూర్తి నివేదిక ఇవ్వాలని ట్రాన్స్‌కో, జెన్‌కో అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. శుక్రవారంనాడు సచివాలయంలో విద్యుత్ సంక్షోభంపై సిఎం రేవంత్ సమీక్ష నిర్వహించారు. విద్యుత్ శాఖ సమీక్షలో విద్యుత్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సునీల్ శర్మ, సింగరేణి సిఎండి శ్రీధర్, విద్యుత్ శాఖ జేఎండీ శ్రీనివాసరావు, ఎస్పీడిసియేఎల్ సిఎండి రఘుమారెడ్డి, ఎన్పీడీసీఎల్ సిఎండి గోపాల్‌రావు, జెన్‌కో,ట్రాన్స్‌కో విద్యుత్ సంస్థల డైరెక్టర్లు పాల్గొన్నారు. రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి, పంపిణీ,కొనుగోలుపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఉన్నతాధికారులు ఇచ్చారు. రూ.85వేల కోట్ల నష్టం వచ్చిందని అధికారులు తెలిపారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలు రాకపోవడం, ప్రభుత్వ కార్యాలయాల విద్యుత్ బిల్లులు చెల్లింపులు జరగపోవడం, రైతుల ఉచిత విద్యుత్ వాడకం వాటాను ప్రభుత్వం చెల్లించకపోవడం వల్లే ఈ నష్టాలకు కారణమని వివరించారు. అధికారులు చెప్పిన విషయాన్ని సిఎం రేవంత్, స్పందిస్తూ 2014 జూన్2 కంటే ముందు పరిస్థితులు, తర్వాత విద్యుత్ ఉత్పత్తి,కొనుగోలు ప్రస్తుత పరిస్థితులపై వివరాలు స్పష్టంగా ఇవ్వాలని తెలిపారు. మరోవైపు సిఎండి ప్రభాకర్‌రావు గైర్హాజరు కావడంతో సిఎం రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారని తెలుస్తోంది. విద్యుత్ సమీక్ష సమావేశానికి ఎందుకు హాజరు కాలేదో తెలుపాలని అన్నారు. కాగా, ట్రాన్స్‌కో,జెన్‌కో సిఎండి దేవులపల్లి ప్రభాకర్‌రావు ఇటీవల రాజీనామా చేశారని తెలిపారు. అయితే సిఎండి ప్రభాకర్‌రావు రాజీనామాను ఆమోదం తెలుపవద్దని సిఎం రేవంత్ అధికారులను ఆదేశించిన విషయం తెలిసిందే. సమీక్షకు ఆయన్ను కూడా పిలవాలని ఆదేశాలు జారీ చేసి ≫2

ఉద్యమకారులపై కేసుల ఎత్తివేతకు సర్కార్ నిర్ణయం 2లో


శుక్రవారం ఆసుపత్రిలో మాజీ సిఎం కెసిఆర్. పక్కన కెటిఆర్, సంతోష్ తదితరులు

## కెసిఆర్ తుంటిమార్పిడి ఆపరేషన్ సక్సెస్

### మాజీ సిఎం ఆరోగ్యపరిస్థితిపై సిఎం రేవంత్ ఆరా

### కెసిఆర్ త్వరగా కోలుకోవాలని ప్రధాని మోడీ, గవర్నర్ తమిళిసై ఆకాంక్ష

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,డిసెంబరు 8:** ఎర్రవల్లిలోని తన నివాసంలో గురువారం రాత్రి బాత్‌రూంలో కాలు జారి పడటంతో మాజీ ముఖ్యమంత్రి బిఆర్‌ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఎడమకాలి తుంటి ఎముక ఫ్రాక్చర్ అయింది. వెంటనే సోమాజీగూడలోని యశోద ఆసుపత్రిలో చేర్పించారు. సిటీస్కాన్ చేసిన వైద్యులు ఎడమకాలి తుంటి విరిగిందని,శస్త్ర చికిత్సద్వారా రీప్లేస్ చేయాల్సి వస్తుందని డాక్టర్లు హెల్ బులిటెన్ విడుదల చేశారు. కోలుకోవడానికి 6 ≫2

## నకిలీ టోల్‌ప్లాజాతో కోట్లల్లో టోపీ

### గుజరాత్‌లో ఘరానా మోసం

**గాంధీనగర్, డిసెంబర్ 8:** గుజరాత్‌లో ఘరానా మోసం బయటపడింది.కొందరు మోసగాళ్లు రోడ్డు వేసి మధ్యలో టోల్‌ప్లాజా కట్టేశారు. ఏడాదిన్నరగా రూ కోట్లు వసూలు చేసున్నా అధికారులు గుర్తించకపోవడం గమనార్హం. మోర్బీ జిల్లాలో కొందరు మోసగాళ్లు బైపాస్ రోడ్డును నిర్మించి.. మధ్యలో టోల్‌ప్లాజా ఏర్పాటు చేశారు. ఏకంగా ఏడాదిన్నర పాటు వాహనదారుల నుంచిటోల్ వసూలుచేసి రూ.కోట్లు దండుకున్నారు. వివరాల్లోకి వెళితే మోర్బీ,కచ్ జిల్లాలను కలిపే 8ఏ నంబరు జాతీయ రహదారిపై వాఘసియా టోల్ ప్లాజా తగలకుండా ఉండేందుకు కొందరు వాహనదారులు పక్కనే ప్రత్నామ్నాయంగా ఉన్న మరో మార్గంలో వెళ్తుండేవారు. దీన్ని గమనించిన మోసగాళ్లు ఈ మార్గంలో సిరామిక్ ఫ్యాక్టరీని అద్దెకు తీసుకున్నారు. దానికి ఇరువైపులా హైవేవరకు ఫ్యాక్టరీలో టోల్ ప్లాజాను ఏర్పాటుచేశారు. దాదాపు ఏడాదిన్నర నుంచి ఈ 'నకిలీ టోల్‌ప్లాజాన్ను నడిపిస్తున్నట్లు సమాచారం. హైవేపై చార్జీల కంటే తక్కువగా వసూలు చేయడంతో వాహనాదారులు కూడా దీనిపై ఎవరికీ ఫిర్యాదు చేయలేదని తెలుస్తోంది. దీనిపై ఇటీవల స్థానిక మీడియాల్లో వార్తలు రావడంతో ఈ నకిలీ టోల్ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. దీంతో స్థానిక అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఐదుగుర్ని అరెస్టు చేశారు.



## వణికిస్తున్న చలిపులి

### సాధారణంకంటే తగ్గిన ఉష్ణోగ్రతలు

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** తెలంగాణలోని వాతావరణంలో అనూహ్య మార్పులు చోటు చేసుకుంటున్నాయి. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా చలి పంజా విసురుతోంది. మధ్యాహ్న సమయంలో సాధారణ స్థాయిలో ఉండాల్సిన ఉష్ణోగ్రతలు భారీగా పడిపోతున్నాయి. రాత్రి సమయాల్లో ఉష్ణోగ్ర తలు సాధారణం కన్నా పెరుగుతున్నాయి. మరోపక్క రాష్ట్రంలోని నిజామాబాద్, ≫2

వార్త

వృద్ధులు యుద్ధం ప్రకటిస్తే
పోరాడేది, మరణించేది మాత్రం యువకులే.

-హెర్బర్ట్ హూవర్

# విస్తరిస్తున్న విద్యావ్యాపారం!


ఒకనాడు ఎంతో పవిత్రంగా భావించి ఆరాధించి పూజించిన విద్యరానురాను అంగడి సరుకుగా మారిపోతుంది. నేడు విద్య ఒక వ్యాపారంగా రూపుదాల్చింది. విద్యనే కాదు విద్యార్థులతోసహా ఏకంగా విద్యాసంస్థలను అమ్ముకునే దురదృష్టపు రోజులు దాపురించాయి. బాలబాలికలకు పుస్తకాల బరువు తల్లిదండ్రులకు ధనభారం మోయలేనంతగా పెరిగిపోతున్నాయి. విద్యాశాఖ అసమర్థతకు నిదర్శనంగా విద్యావ్యాపారం తెలుగు రాష్ట్రాల్లోనే కాదు ఆ మాటకొస్తే దేశవ్యాప్తంగా మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతున్నది. రోజురోజుకు ప్రైవేట్ రంగంలో విద్యావ్యాపారం విస్తరించి వెర్రితలలు వేస్తున్నది. లాభసాటిగా ఉన్న ఈ వ్యాపారంలో గతంలో ఇతర వ్యాపారాలు చేసేవారు, కాంట్రాక్టర్లు అన్నింటికంటే ముఖ్యంగా రాజకీయ నాయకులు నేరుగా భాగస్వాములు అవుతున్నారు. విద్యాశాఖలో పటిష్టమైన చట్టాలున్నా అమలు చేయగలిగిన సామర్థ్యం ఉన్న అధికారగణం ఉన్నా పరిస్థితి రానురాను అగమ్యగోచరంగా మారుతున్నది. వాస్తవంగా చూస్తే ఒకనాడు ప్రభుత్వ పాఠశాలలే తప్ప ప్రైవేట్ బడులు లేవు. ఎక్కడో పట్టణాల్లో, నగరాల్లో నడిచేవి. వాటిలో కూడా వ్యాపార ధోరణులు కన్పించేవి కాదు. లాభనష్టాలతో సంబంధం లేకుండా కేవలం సేవాదృక్పథంతో ఆ విద్యాసంస్థలు సేవలు అందించేవి. నిర్వాహకులు సామాజిక బాధ్యతగా భావించి బడులు నడిపేవారు. అందువల్ల ఆనాటి ప్రైవేట్ పాఠశాలలను ఆరికట్టే అవసరం లేకుండా పోయింది. అందుకే చట్టాల అవసరం తలెత్తలేదు. ప్రభుత్వరంగంలో కూడా అంతో ఇంతో పటిష్టంగానే నడిచేవి. కానీ పరిస్థితులు మారిపోయాయి. పాలకుల అశ్రద్ధ అరకొర నిధులు, అవినీతి వీటన్నింటిని మించిన రాజకీయ జోక్యంతో విద్యనానాటికీ దిగజారిపోతున్నది. రాబోయే రోజుల్లో పరిస్థితి ఎలా ఉంటుందో అనే ఆందోళన వ్యక్తమవుతున్నది. బీదాబిక్కి జనం కూడా నాణ్యమైన విద్య ప్రైవేట్ పాఠశాలల్లోనే దొరుకుతుందనే నమ్మకంతో ఆ వైపే మొగ్గుచూపుతున్నారు. ఏమాత్రం ఆర్థిక వసతి లేనివారు, మరో దారి లేనివారే విధిలేని పరిస్థితుల్లో ప్రభుత్వ పాఠశాలల బాటపడుతున్నారు. గ్రామాలకు కూడా ఈప్రైవేట్ విద్యావ్యాపారం విస్తరించింది. ఇక రానురాను ప్రభుత్వ పాఠశాలల భవిష్యత్ ఏమిటనేది ప్రశ్నార్థకంగా కన్పిస్తున్నది. ఎందుకు ఈ పరిస్థితి దాపురిస్తున్నది? కారకులెవరు? కారణాలు ఏమిటి? అనేది అటు అధికార వర్గాలకు కానీ, ఇటు పాలకులకు కానీ తెలియందికాదు. అయినా ఈ దుర్మార్గపు వ్యాపారానికి అడ్డుకట్ట వేయలేకపోతున్నారు. అయితే ప్రభుత్వాలు ఏమీ చేయడం లేదని చెప్పడం లేదు. ప్రభుత్వ పథకాలు, ఆశయాలు కాగితాల వరకు బాగానే ఉంటున్నాయి. కానీ ఆచరణకు వచ్చేసరికి అసలు సమస్యలే కారణమవుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో యేటా వేలాది కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నారు. అన్ని పాఠశాలల్లో కలిపి ఒకటో తరగతిలో నలభైలక్షల మందికి పైగా చేరుతున్నారు. వీరిలో యాభై శాతం కూడా ఉన్నత విద్య దశకు చేరుకోవడం లేదు. రకరకాల కారణాలతో ప్రాథమిక విద్య దశలోనే చదువుకుస్వస్తి చెప్పున్న లక్షలాది మంది బాలబాలికలు ఉన్నారు. మొన్న కరోనా రక్కసి సృష్టించిన బీభత్సంతో బడిబాట వదిలిపెట్టిన వారు దేశవ్యాప్తంగా లక్షలాది మంది ఉన్నారు. ప్రభుత్వాలు బడిబాట అంటూ మళ్లీ పాఠశాలల్లో చేర్పించేందుకు ఎన్నో ప్రోత్సాహకాలు ప్రకటించి ప్రయత్నం చేస్తున్నా ఆశించిన మేరకు ఫలితాలు ఇవ్వడం లేదు. అన్నింటి కంటే ముఖ్యంగా పాఠశాలల్లో కనీస వసతుల కొరత తీవ్రంగా కన్పిస్తున్నది. తెలంగాణ రాష్ట్రం వరకే పరిశీలించినా దాదాపు పదమూడువేలకుపైగా ఉపాధ్యాయ పోస్టులు ఖాళీ ఉన్నట్లు అంచనా. ఈ ఖాళీలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం విద్యా వలంటర్లీను నియమించారు. కరోనా సమయంలో కొందరిని తొలగించారు. ఇక ప్రభుత్వ పాఠశాలల్లో మంచినీరు, మరుగుదొడ్లు వంటి కనీస వసతులు లేకపోవడంతో ప్రధానంగా బాలికలు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. ఏడున్నర దశాబ్దాలు గడిచిపోయినా అందరికి విద్య అందించాలన్న లక్ష్యం కనుచూపు మేరలో సాధించే అవకాశాలు కన్పించడం లేదు. దేశాభివృద్ధికే కాదు మానవ జాతి అభ్యున్నతికి విద్య పునాది అనేది నిర్వివాదాంశం. ఆరేళ్ల నుంచి పధ్నాలుగేళ్ల బాలబాలికలందరికీ ఉచిత విద్య అందించాలని ఈ కార్యక్రమం పదేళ్లలో పూర్తి చేయాలని స్వాతంత్ర్యం రాగానే పెద్దలు నిర్ణయించారు. ఆ సంకల్పం కాగితాల్లోనే కన్నుమూసింది. ఇక డిపెప్, ఎపెప్, సర్వశిక్షణ అభియాన్ వంటి కార్యక్రమాలు చేపట్టి దేశవ్యాప్తంగా లక్షలాది కోట్ల రూపాయలు వెచ్చించారు, వెచ్చిస్తున్నారు. కానీ లక్ష్యాన్ని చేరుకోలేకపోతున్నారు. ఇప్పటికైనా పాలకులు కళ్లుతెరవాలి. బాలబాలికలను భావిపౌరులుగా తీర్చిదిద్దాల్సిన విద్యావ్యవస్థను ఇంతటి దారుణ పరిస్థితుల్లోకి నెట్టడం సమంజసంకాదు. మారిన పరిస్థితులకు అనుగుణంగా చట్టాలు రూపొందించాలి. విద్యావిధానానికి రూపకల్పన చేయాలి. ఇప్పటికైనా విద్యావ్యాపారాన్ని ఆపకపోతే భవిష్యత్‌లో ఎలాంటి విపరీత పరిణామాలు చోటుచేసుకుంటాయో ఊహిస్తేనే భయాందోళనలు కలుగుతాయి. విద్యను వ్యాపారంగా మార్చేవారిపై ఉక్కుపాదం మోపాలి. కొత్త చట్టాల సంగతి అటుంచి ఉన్నచట్టాలను త్రికరణశుద్ధిగా అమలుకు కృషి జరగాలి.

మంచి ధానుష్కుడు వదిలిన బాణం ఒకర్ని చంపుతుంది. కానీ అరాచక రూపంలో ఉన్న మేధావి ఆలోచన దేశాన్నంతటిని నాశనం చేస్తుంది.



చాణక్యుడు

నీ తప్పులను, నీ తెలివితక్కువ పనులను నీ ముందు నిదానంగా నివేదించేవాడే నిజమైన స్నేహితుడు.



జాన్ రస్కిన్

## ప్రజావాక్కు



### నిరాటంకంగా కొనసాగించాలి

విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పుకు నాంది పలికే దిశగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటో తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులందరికీ ఉదయం అల్పాహారంఅందించే పథకాన్ని గత ప్రభుత్వం ప్రారంభించింది. తెలంగాణ రాష్ట్రంలో 28,807 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా ఇందులో22,05,081మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఈ పథకం వల్ల సర్కారు బడుల్లో చదువుతున్న వారందరికీ లబ్ధి చేకూరుతుంది. గ్రామాల్లో ఉంటున్న తల్లిదండ్రులు తమ పిల్లలకు ఉదయాన్నే వంటచేసి పెట్టే తీరికఉండదు. కావున పాఠశాలల్లో పొద్దున్నే అల్పాహారం పెట్టడం వల్ల మధ్యాహ్నం భోజనం పెట్టడం వల్ల విద్యార్థులు ఆకలి బాధ లేకుండా ఉంటారు. కనుక ఈ పథకాన్ని ఇలాగే కొనసాగించాలి.

-సి.చంద్రశేఖర్‌రావు, నల్గొండజిల్లా

### అగ్నిమాపక కేంద్రాలను ఏర్పాటు చేయాలి

ఇప్పటివరకు అగ్నిమాపక కేంద్రాల కొరత అధికంగా వేధిస్తున్నది. ప్రస్తుతం చాలా వరకు ఈ అగ్నిమాపక కేంద్రాలు రెవెన్యూ డివిజన్ కేంద్రాలకే పరిమితమైనవి. అవి పల్లెలకు చాలా దూరంలో ఉండటం వల్ల అగ్నిప్రమాదాలు సంభవిస్తే అగ్నిప్రమాదాలను అదుపు చేయలేకపోతున్నారు. ఈ అగ్నిమాపక కేంద్రాలను పాత మండల కేంద్రాలలో అయినా ఏర్పాటు చేస్తే కొంతవరకు అగ్ని ప్రమాదాలను నివారించవచ్చును. కావున ప్రభుత్వయంత్రాంగం ప్రజాసంక్షేమం కొరకు ఎన్నోనిధులు ఖర్చుచేస్తుంది. ఈఅగ్నిప్రమాదాల నివారణకు, అగ్నిమాపక కేంద్రాల ఏర్పాటుకు నిధులు విడుదల చేసి అవి నిర్మితం కావడానికి చర్యలు తీసుకోవాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### శబ్దకాలుష్యాన్ని నివారించాలి

మనిషి జీవన విధానానికి ఆటంకం, ప్రమాదం, ప్రాణాంతకం కలిగిస్తున్న వాటిలో శబ్దకాలుష్యం చాలా తీవ్రమైనది. తట్టుకోలేనంత శబ్దధ్వని మనిషికి, పక్షులకు, జంతువులకు ప్రాణాంతకమైంది. ఒకవైపు ప్రకృతి సృష్టించే ఉరుములు, పిడుగుల శబ్దాలతోపాటు అనేక దేశాలు ప్రయోగిస్తున్న అణుబాంబుల శబ్దాలు వాహనాల సైలెన్సర్లరోద, చాలా ప్రదేశాల్లో ఎయిర్ హారన్ కొట్టకూడదనే నిబంధన ఉన్నా ఎవరూ పట్టించుకోవడం లేదు.

-జి. వేణుగోపాల్, హైదరాబాద్

### రిజర్వేషన్లు మారుతాయా?

తెలంగాణ రాష్ట్రంలోని 12,769గ్రామ పంచాయతీలకు 2018 పంచాయతీరాజ్ చట్టం ప్రకారం ప్రస్తుత కొనసాగుతున్న పాలకవర్గం పదవీ కాలం 2024 జనవరి 31న ముగియనున్నది. 2024 ఫిబ్రవరి నుండి నూతన గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు ప్రత్యక్ష ఎన్నికల ద్వారా ఎన్నిక కావలసి ఉంది. 2018 పాలకవర్గం రిజర్వేషన్ ఐదు సంవత్సరాలకు ఒక కాల పరిమితి. మరొక ఐదుసంవత్సరాల కాలపరిమితికి రెండు పర్యాయాలు సర్పంచులు, వార్డు సభ్యులు 10 సంవత్సరాల కాలానికిఒకే రిజర్వేషన్ కొనసాగుతుందని చట్టం చేయడం జరిగింది. ఈ విధానం రూపొందించిన బిఆర్ఎస్ ప్రభుత్వం మారింది. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలో కొనసాగుతున్నా ప్రభుత్వం గత ప్రభుత్వం రూపొందించిన 10 సంవత్సరాల కాల పరిమితి, రెండు పర్యాయాల రిజర్వేషన్ మారుస్తుందా? లేదా అనేది రాజకీయ పార్టీల సమాలోచన.

-ఈదునూరి మహేష్, వరంగల్‌జిల్లా

### ఎన్నికల గుర్తు మార్చడం మంచిది

పంతొమ్మిది వందలఎనభై, తొంభైల్లో హీరోహోండా, యమహా, సుజికీ వంటి మోటారు బైకులు ఉండేవి. జనాలు వాటి మీదే తిరుగుతుండేవారు. అయితే ఇప్పుడు మార్కెట్‌లోకి సరికొత్త మోడళ్లు ఎన్నో వచ్చాయి. పాతవన్నీ మూలన పడిపోయాయి. మోటారు బైకుల్లో కార్లలోను కొత్త రకాలు వచ్చాయి. ఈ కారణంతో పాత మోటారు సైకిళ్లలానే అంబాసిడర్ కార్లు కూడా మూలన పడ్డాయి. చుద్దామనుకున్నా ఇప్పుడు ఎక్కడా అంబాసిడర్ కారు కనిపించడం లేదు. పాతకాలం నాటి అంబాసిడర్ కారు ఎన్నికల గుర్తుగా ఉన్న బి.ఆర్.ఎస్ పార్టీ ఇటీవల జరిగిన తెలంగాణ శాసనసభ ఎన్నికలలో ఓడిపోయింది.

-మిథునం, హైదరాబాద్

### ప్రాధాన్యత కల్పించాలి

గతదశాబ్ద కాలానికిపైగా భారతదేశంలో మహిళలకు చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్‌లను కల్పించాలని ప్రయత్నాలు చేస్తూ చేసిన పోరాటానికి ఫలితం లభించింది. కానీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించినా దానిని అమలు చేయకపోవడం చాలా బాధాకరం. రిజర్వేషన్ అమలులో జాప్యం వహించడం మంచిది కాదు. ఈ బిల్లును వెంటనే అమలు చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం మరోసారి ఆలోచన చేయాలి.

-కె.నాగమణి, కొండాపూర్, జనగామ

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# చింతించి వగచిన ఏమి ఫలం!

ప్రజాస్వామ్యంలో ఎంతటి పెద్దనేత అయినా ఐదేళ్లకొకసారి అయినా ప్రజల వద్దకుపోక తప్పదు. అందుకే అంటారు కావడి ఎన్ని వంకర్లు తిరిగినా ఇంటికి చేరక తప్పదని. ఇలా ఒకటి ఒకటి పెరిగి ప్రభుత్వంలో ఉండే పెద్దలపై ప్రజలకు ఒకసారి విముఖత ఏర్పడితే ఎన్ని సంక్షేమ కార్యక్రమాలు, నిర్మాణాత్మక పథకాలు చేపట్టి కోట్లాది రూపాయలు వెచ్చించినా, రంగురంగుల పుస్తకాలు ముద్రించి పంపిణీ చేసినా అవి నిరుపయోగం అవుతాయనేది నిన్నటి తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి రుజువు అయింది.

దామెర్ల సాయిబాబ

కడుపునింపే దారిచూపకపోయినా మాట తీపితోనైనా సంతృప్తిపరిచారనే సంతోషం ఉండాలన్నారు పెద్దలు. పనిచేసినా చేయకపోయినా నోరారా మాట్లాడాడు, మనస్ఫూర్తిగా ఆదరించాడు. అరనిమిషమైనా చెప్పింది విన్నాడు. ఇచ్చిన కాగితం చూశాడు. అదేచాలు. పనికాకపోతే తమ దురదృష్టమని అనుకునేవిధంగా ప్రజానాయకులు వ్యవహరించాలి. అయితే కొన్ని వందల మంది రోజూ వివిధ అభ్యర్థనలతో కీలకపదవుల్లో ఉన్ననేతలను కలుసుకునేందుకు వస్తుంటారు. వారి పనులన్నీ పరిష్కరించి అందరిని సంతృప్తి పరచడం సాధ్యమయ్యేపనికాదు. కానీ వచ్చినవాడు కనీసం వినే ఓపిక లేదు. ఇచ్చిన దరఖాస్తు చూడనైనా లేదు. ఇక పని ఏమవుతుందోనన్న అసంతృప్తితో మనసులో తిట్టుకుం టూ వెళ్లేవిధంగా ప్రవర్తించడం ప్రజానాయకులనుకున్న వారి లక్షణం కాదు. ప్రజాస్వామ్యంలో ఎంతటి పెద్దనేత అయినా ఐదేళ్లకొకసారి అయినా ప్రజల వద్దకుపోక తప్పదు. అందుకే అంటారు కావడి ఎన్ని వంకర్లు తిరిగినా ఇంటికి చేరక తప్పదని. ఇలా ఒకటి ఒకటి పెరిగి ప్రభుత్వంలో ఉండే పెద్దలపై ప్రజలకు ఒకసారి విముఖత ఏర్పడితే ఎన్ని సంక్షేమ కార్యక్రమాలు, నిర్మాణాత్మక పథకాలు చేపట్టి కోట్లాది రూపాయలు వెచ్చించినా, రంగురంగుల పుస్తకాలు ముద్రించి పంపిణీ చేసినా అవి నిరుపయోగం అవుతాయ నేది నిన్నటి తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి రుజువు అయింది. వాస్తవంగా చూస్తే తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఉద్యమనేత తెలంగాణ సాధనలో అలుపెరుగని పోరాటం చేశారు. మంచి వ్యూహకర్త, రాజకీయ చాణక్యత ఉంది. వీటన్నింటిని మించి వాక్చాతుర్యం ఉంది. మంచి ఊటకలిగిన బావిలో నీరు ఎలా తన్నుకు వస్తుందో అలా ఆయన నోటి వెంట మాటలధారలు పొంగి వస్తుంటాయి. ముఖ్యమంత్రి అయినతర్వాత తెలంగాణ అభివృద్ధికి ఆయన చేసినకృషి విస్మరించలేము. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, రైతు బంధు, కల్యాణలక్ష్మి, వృద్ధాప్యపెన్షన్ లాంటి ఎన్నో కార్యక్ర మాలు చేపట్టి ప్రజాభిమానం ఉందనుకున్న టిఆర్ఎస్ ప్రభుత్వానికి మొన్నటి ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు తిరస్కరించారు. దీనికి కొంతవరకు అధినేతే బాధ్యుడైనా ఆయన చుట్టూ సలహాదారుల రూపంలో ఉన్న అధికార, అనధికారు లందరూ భాగస్వాములే. కనీసం క్లిష్ట సమయంలోనైనా వాస్తవాలు చెప్పగలగాలి. ప్రత్యర్థుల వల్ల జరిగే నష్టం కంటే ఇలాంటి వారివల్లే కలిగే నష్టమే ఎక్కువ. అసలు విషయానికిపోయే ముందు ఒక్కమాట. ఇదేదో విమర్శల కోసమో, కించపరచడం కోసమో రాయడం లేదు. వాస్తవ పరిస్థితులకు అద్దంపట్టే ప్రయత్నమే ఇది. అధినేత వ్యవహార శైలితోకొంత, కొందరు ప్రజాప్రతినిధులు వ్యవహరిస్తున్న తీరు, అవినీతి, ఆశ్రిత పక్షపాతం లాంటివి ప్రభుత్వాన్ని క్రమేపీ ప్రజలకు దూరం చేశాయి. ఇక ముఖ్యమంత్రిని కలవడం అనేది సామాన్యులకు కలగా మారిపోయింది. సామాన్య ప్రజలే కాదు కొందరు ఎమ్మెల్యేలు, మరికొందరు ఎంపిలు, ఆమాటకొస్తే కొందరు మంత్రులకు కూడా ముఖ్యమంత్రి దర్శన భాగ్యం లభించడం గగనమైపోయింది. అదృష్టం కలిసి వచ్చి అపాయింట్మెంట్ దొరికినా ముఖ్యమంత్రి ముక్తసరిగా మాట్లాడి ఎప్పుడెప్పుడు వెళ్తారా అన్నట్లు వ్యవహరిస్తున్నారనే ఆవేదన కొందరు మంత్రులు, ప్రైవేట్ సంభాషణల్లో వ్యక్తమయ్యేది. మంత్రుల పరిస్థితే ఇలా వుంటే మామూలు ప్రజలకు ముఖ్యమంత్రి దర్శన భాగ్యం కలగడం ఎంత కష్టతరమో చెప్పనక్కర్లేదు. గతంలో ముఖ్యమంత్రులుగా పనిచేసిన ఎన్టీఆర్ కానీ, వైఎస్సార్ కానీ అంతకుముందు ముఖ్యమంత్రులు కానీ ఏదో కొంత

**ఒక్క మాట**

సమయం ప్రజలకు కేటాయించేవారు. ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి, రోజుల తరబడి ఎదురుచూసి ముఖ్యమంత్రిని కలుసుకున్న సామాన్య ప్రజలు ఈ తీపి జ్ఞాపకాలను మరిచిపోలేరు. ముఖ్యమంత్రి సంతకంతో ఆయన కార్యాలయాల నుంచి వెళ్లిన ఉత్తరాలను ఎంతో భద్రతంగా దాచుకునేవారు ఎందరో ఉన్నారు. అదికూడా నోచుకోకుండా అసలు దర్శనం అవకాశం లేకుండా తిప్పిపంపితే ఎంతో అసంతృప్తికిలోనవుతారు. అది ఎంతో మందికి చెబుతారు. మంచి అయినా, చెడు అయినా అంతే. ఆనోట, ఆనోట అందరి చెవుల్లోపడి నెగిటివ్ పబ్లిసిటీ ఎక్కువైతే చాలా ప్రమాదం. కెసిఆర్‌ను అభిమానించే కొందరు అధికారుల్లో కూడా అదే అభిప్రాయం. ఏదో చెప్పాలని ఉంది. అవకాశం దొరకడం లేదనేదే వారి ఆవేదన. వాస్తవంగా అధినేత అలా వ్యవహరిస్తుంటే ఎక్కడైనా పొరపాట్లు జరుగుతుంటే ఆయన మనసు కష్టపెట్టకుండా సరైనసలహాలు ఇచ్చి ఆయన ప్రతిష్టకు భంగం కలగకుండా సలహాదారులు కానీ, కార్యదర్శులు కానీ వ్యవహరించాలి. ఇక్కడ ఒక రాజుగారి గుర్రం కథ గుర్తొస్తుంది. రాజుగారికి అత్యంత ప్రీతిపాత్రమైన ఓ గుర్రం ఆకస్మికంగా చనిపోయింది. రాజుగారు పడిపోయి ఉన్న గుర్రాన్ని చూసి ఏమైందని అక్కడ ఉన్న బంట్రోతుని అడిగాడు. చనిపోయిందని చెప్పడంతో ఒక్కసారిగా ఉగ్రుడై తన గుర్రం చనిపోయిందనడానికి ఎంత ధైర్యం అంటూ బంట్రోతును ఉరి తీయాల్సిందిగా ఆదేశించారు. పక్కనున్నవారు తెలియక అన్నాడని, సర్దిచెప్పి ఆ బంట్రోతును రాజుకాళ్లపై కట్టిపడేశారు. మొదటి తప్పుగా క్షమిస్తూ ఎవరైనా ఈ గుర్రం చనిపోయిందంటే అన్నవారి తల తీయించాల్సిందిగా ఆదేశాలు ఇచ్చి ఆయన విసవిసా రాజభవనంలోనికి వెళ్లిపోయారు. దీంతో గుర్రం చనిపోయిందని చెప్పడానికి ఎవరికీ ధైర్యం చాలలేదు. కానీ భజనపరులేమో రాజుగారి వద్దకు వెళ్లి ఇతర పొగడ్తలతోపాటు గుర్రాన్ని గూర్చి ప్రస్తావిస్తూ బ్రహ్మాండంగా నిద్రపోతున్నదని, నిద్రలో ఎంతో అందంగా ఉన్నదంటూ యథాశక్తిగా భజన చేస్తూనే ఉన్నారు. ఇలా నాలుగైదు రోజులు గడిచిపోయాయి. అక్కడ గుర్రం మృతకళేబరం కుళ్లిపోయి భరించరాని దుర్గంధం వెదజల్లుతున్నది. ఆ పరిస్థితుల్లో రాజుగారి సలహాదారుల్లో ఒకరు ధైర్యం చేసి పనికల్పించుకొని రాజభవనంలోకి వెళ్లాడు. వచ్చిన పని గూర్చి వివరించి చివరున... గుర్రం గుర్రం అంటూ చిన్నగా నసిగాడు. గుర్రం ప్రస్తావన రావడంతో రాజుగారు గుర్రం ఎలా ఉందని ప్రశ్నించాడు. మీరు చూసినప్పటిలాగానే ఉందని జవాబు చెప్పాడు. అంటే అప్పటి నుంచి లేవనేలేదా? లేదని సలహాదారు చెప్పడంతో మళ్లీ రాజుగారు కల్పించుకొని గడ్డి తింటుందా? నీరుతాగుతుందా? అని అడిగితే లేదని జవాబు ఇచ్చారు. కనీసం శ్వాస అయినా ఆడుతుందా? అంటూ రాజుగారు అడగడంతో శ్వాసకూడా ఆడడంలేదని జవాబు చెప్పారు. అయితే అది చనిపోయినట్లే కదా అని రాజుగారే అన్నారు. అయ్యో ఇంతమంది మేము ఉన్నాం. మాకు ఎవరికి తెలియని విషయం మీకు తెలిసింది అంటూ రాజుగారిని మళ్లీ పొగిడి బయటకు వచ్చి గుర్రం చనిపోయిందనే విషయం మనకు ఎవరికి తెలియలేదు. లోపల ఉన్నరాజుగారికి తెలిసింది. ఆ విషయం రాజుగారే స్వయంగా చెప్పున్నారు అంటూ గుర్రం కళేబరాన్ని తరలించారు. కెసిఆర్ కొలువులో ఎంతో మంది సలహాదారులు, అధికారులు ఉన్నారు. పాలనాపరంగా ఎన్నో నిర్ణయాలు తీసుకోవలసి ఉంటుంది. ఆ నిర్ణయాలు తీసుకునే ముందు సలహాలు ఇవ్వడమే కాదు అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ముఖ్యమంత్రి చుట్టూ ఉన్న అధికారులు, ఉంటుంది. అందుకే అక్కడ సీనియర్లు, సమర్థులైన, నమ్మకస్తులైన అధికారులను నియమించుకుంటారు. ప్రధాన కార్యదర్శిది కూడా ఎంతో కీలకమైన పాత్ర. గతంలో పనిచేసిన ప్రధాన కార్యదర్శి ఒకరు తాను తప్ప ముఖ్యమంత్రికి ఎవరూ దగ్గర కాకూడదనే తాపత్రయంలో సర్వం తానే అన్నట్లుగా వ్యవహరించారు. అందుకు అనుగుణంగా ఆయన అనుకూలమైన కొందరు అధికారులను నియమించుకొని వాస్తవాలను ముఖ్యమంత్రి దృష్టికి వెళ్లకుండా చూడగలిగారు. సమర్థత ఉన్న కొందరు అధికారులు ఉన్నాఎందుకో వారు చొరవ చూపలేకపోయారు. పిలవని పేరంటానికి ముత్తైదు వేషం ఎందుకు కట్టాలనుకున్నారేమో. మౌనంగా ఉండిపోయారు. కొందరి పాత చరిత్ర చూస్తే సిఎం సలహాదారుగా పదవి పొందే అవకాశమే లేదు. ఇలాంటి కారణాలు ఎన్నో పరిపాలనపై ప్రభావం చూపింది. ఏదిఏమైనా కెసిఆర్ ప్రజలను, ప్రజాప్రతినిధులను కలవకపోవడం, క్షేత్రస్థాయిలో జరుగుతున్న వాస్తవాలను తెలుసుకోలేకపోవడంతో మూడోసారి ముఖ్యమంత్రి కావాల్సిన సువర్ణ అవకాశాన్ని కోల్పోయారు. ఏ ప్రజానాయకుడికైనా భరింపరాని వేదనాపూరితమైన పరిస్థితి ఇది. ఆయనను అభిమానించేవారు కూడా జీర్ణించుకోలేకపోతున్నారు. ఏదిఏమైతేనేమీ ఆయన చేతులను ఆయన్నే కాల్చుకున్నారు. ●

# మంత్రివర్గంలో మైనార్టీలు అవసరం లేదా?

ఫిరోజ్ ఖాన్

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరింది. రాష్ట్రం రెండో సీఎంగా ఎనుముల రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. మరో 11 మంది మంత్రులు సైతం బాధ్యతలు తీసుకున్నారు. అయితే వీరిలో ఒక్క ముస్లిం కూడా లేకపోవడం గమనర్హాం. మరోవైపు అధికార, ప్రధాన ప్రతిపక్ష పార్టీలో ఒక్క ముస్లిం ఎమ్మెల్యే లేకపోవడం రాష్ట్రచరిత్రలోనే ఇది మొదటిసారి, కాగా, ముస్లింలను మంత్రివర్గంలోకి తీసుకొని న్యాయం చేయడానికి కాంగ్రెస్ వద్ద అనేక మార్గాలు ఉన్నాయి. ఒక్కసీనియర్‌నైనా మంత్రివర్గంలోకి తీసుకొని ఆ తర్వాత ఎమ్మెల్సీగా ఎంపిక చేసుకోవాలనే డిమాండ్ మైనార్టీ వర్గాల నుంచి వినిపిస్తున్నది. కాంగ్రెస్ పార్టీ తరఫున 64 మంది ఎమ్మెల్యేలు విజయం సాధించారు. బీఆర్ఎస్ నుంచి 39 మంది, బీజేపీ 8, ఎంఐఎం ఏడుగురు, సీపీఐ నుంచి ఒకరు అసెంబ్లీలో అడుగు పెట్టనున్నారు. అయితే వీరిలో ఎంఐఎం మినహా వేరు ఏ ఇతర పార్టీ నుంచి ఒక్క ముస్లిం ఎమ్మెల్యే కూడా లేకపోవడం గమనార్హం. ఎంఐఎం పార్టీ నేరుగా ప్రభుత్వంలో చేరిన సందర్భం ఇప్పటికీ లేదు. మరోవైపు ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు బహిరంగంగా మద్దతు తెలిపిన ఆపార్టీని కాంగ్రెస్ అక్కున చేర్చుకునే పరిస్థితి లేదు. దీంతో మైనార్టీలకు ఈ సారి మంత్రివర్గంలో ఛాన్స్ఎలా అనే చర్చ మొదలైంది. కాంగ్రెస్ ఎన్నికల్లో ఆరుస్థానాలను ముస్లింలకు కేటాయించింది. నిజామాబాద్ అర్బన్ నుంచి మహమ్మద్ షబ్బీర్ అలీ, జబ్లీహిల్స్ నుంచి మహమ్మద్ అజారుద్దీన్, నాంపల్లి నుండి ఫిరోజ్ ఖాన్, మలక్‌పేట నుంచి షేక్ అక్బర్, చార్మినార్ నుంచి ముజీబ్ షరీఫ్, కార్వాన్ నుంచి ఉస్మాన్ అల్‌హాజ్రీ పోటీ చేశారు. అయితే కార్వాన్, చార్మినార్, మలక్‌పేట్‌లో ఎంఐఎం డామినేషన్ ఉన్నందున.. అక్కడ గెలుపుపై ఎవరికీ ఆశలు లేవు. వీరిని ప్రజలు డమ్మీ అభ్యర్థులుగానే భావించారు. అక్కడ ఎంఐఎం గెలిచింది. మరోవైపు జుబ్లిహిల్స్‌లో కూడా ఎంఐఎం తన అభ్యర్థిని నిలబెట్టడంతో అక్కడ అజారుద్దీన్ ఓడిపోయారు. అక్కడ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి గోపీనాథ్ విజయం సాధించారు. నాంపల్లి నుంచి ఫిరోజ్ ఖాన్ టఫ్‌ఫైట్ ఇచ్చినా ఎంఐఎం అభ్యర్థి మాజిద్ హుస్సేన్‌చేతిలో స్వల్ప ఓట్ల తేడాతో ఓటమిని చవి చూశారు. మహమ్మద్ షబ్బీర్ అలీ నియోజకవర్గం చేంజ్ చేయడంతో ఆయన ఓడిపోయారనే చర్చ జరుగుతున్నది. ఆయన కామారెడ్డి నుంచి గతంలో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అయితే ఈసారి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పోటీ చేయడంతో టిపీసీసీ ఛీఫ్‌గా ఉన్న రేవంత్ రెడ్డి సైతం అక్కడి నుంచి బరిలోకి దిగారు. అక్కడ బీజేపీ విజయం సాధించింది. షబ్బీర్ అలీకి నిజామాబాద్ అర్బన్‌నుంచి పోటీ చేసే అవకాశం కల్పించగా, ఆయన ఓడిపోయారు. తెలంగాణలో సీఎంతో కలిపి మొత్తం 18 మంది మంత్రులుగా ఉండే అవకాశమున్నది. కేసీఆర్ కేబినెట్‌లో 17 మంది మంత్రులు ఉన్నారు. ఈటలను తొలగించిన తర్వాత మంత్రి పదవి ఖాళీగా ఉంచిన కేసీఆర్.. ఎన్నికలసమయంలో దాన్ని పట్నం మహేందర్‌తో భర్తీచేశారు. అయితే ప్రస్తుతం సీఎం రేవంత్‌తోపాటు 11మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. అంటే మరో ఆరుగురికి మంత్రి పదవి ఇచ్చేఅవకాశముంది. దీంతో రెండోదశ మంత్రి విస్తరణసమయంలో కనీసం ఒక ముస్లింకైనా మంత్రి పదవి కేటాయించాలనే డిమాండ్ వినిపిస్తున్నది. దీంట్లో ముఖ్యంగా కామారెడ్డి నుంచి రేవంత్ రెడ్డిపోటీ చేయడంతో నియోజకవర్గం మారి ఓడిపోయిన షబ్బీర్ అలీకి అవకాశం కల్పిస్తేబాగుంటుంది. మహ్మద్ అజారుద్దీన్, ఫిరోజ్ ఖాన్‌లలో ఒకరికి అవకాశం ఇచ్చినా సరిపోతుంది. సీఎం రేవంత్ చేసినట్వీట్ 'తెలంగాణలో ప్రజా ప్రభుత్వ కొలువు దీరింది. బానిస సంకెళ్లు బద్దలయ్యాయి. ఇక తెలంగాణస్వేచ్ఛగా ఊపిరి పీల్చుకుంటుంది. సామాజికన్యాయం, సమాన అభివృద్ధి తో తెలంగాణ ఉజ్వలంగా వెలుగొందుతుంది' నిజమవుతుంది. కానీ మంత్రివర్గంలో మైనార్టీలు లేకపోవడమంటే తెలంగాణలో సామాజిక న్యాయం పూర్తి కానట్లే. ●

# గిరిజన యూనివర్సిటీ కోసం ఎదురు చూపులు!

రేలా

కారడవుల్లో కకావికలమైన బతుకులతో కాలం వెళ్లదీస్తున్న ఆదివాసుల్లో చదువుల వెలుగు నింపడానికి కేంద్ర ప్రభుత్వం వారి విద్య కోసం 889.07 కోట్ల రూపాయలతో కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం నిర్మాణానికి పూనుకుంది. ఆదివాసీల ఆరాధ్య దైవాల పేరు మీదుగా ఆ విశ్వవిద్యాలయానికి సమ్మక్క సారక్క కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయంగా పేరు పెడుతూ పార్లమెంట్‌లో బిల్లు పెట్టడం హర్షణీయం. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 ప్రకారం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు అనేక సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక అంశాలను కేంద్రం పరిగణనలోకి తీసుకొని కొన్ని ప్రత్యేకమైన హామీలను కల్పించారు. అందులోభాగంగా రెండు రాష్ట్రాలకు సెక్షన్ 93 షెడ్యూల్ 13(3) ప్రకారం రెండు గిరిజన యూనివర్సిటీలు ఏర్పాటు చేస్తామని కేంద్ర ప్రభుత్వం 2017లోనే ఆమోదం తెలిపింది. గిరిజనులు భాష, సంస్కృతి, ఆచా రాలు, కళలలో ప్రత్యేకశైలి కలవారు, అటవీ ఆధారిత ఉత్ప త్తులు, ఔషధాలను ఉపయోగించుకొనే ప్రావీణ్యం వారి సొంతం. కాబట్టి వారికి నాణ్యమైన విద్యను అందించి, వారి సేవలను సామాజిక పునర్నిర్మాణానికి అందించాలనే ఉద్దేశమంతో యూపిఏ ప్రభుత్వం 2008 మధ్యప్రదేశ్‌లోని అమర్ కంటక్ ప్రాంతంలో తొలి నేషనల్ ట్రైబల్ యూని వర్సిటీ నెలకొల్పింది. మన రాష్ట్రం అక్షరాస్యతలో దేశంలో చివరి నుంచి రెండోస్థానంలో ఉంది. కానీ గిరిజనుల అక్షరా స్యత రాష్ట్ర అక్షరాస్యతతో పోల్చితే సుమారు 17 శాతం తక్కువ. రాష్ట్రంలో వీరి జనాభా 10శాతంగా ఉంది. కళలు, సాహిత్యం, భాష ఆచార సంప్రదాయాలలో గిరిజనులది ప్రత్యేక శైలి. అలాగే నైపుణ్యాలు, సామర్థ్యాల విషయాల్లో అత్యంత ప్రతిభావంతులు. కానీ స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు గడిచినా ఉన్నత విద్యను అభ్యసించే సగటు జనాభాతో పోల్చి చూసినప్పుడు గిరిజనుల ప్రాతినిధ్యం చాలా తక్కువగా ఉంది. రాష్ట్రం విడిపోయాక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చొరవతో అక్కడ గిరిజన యూనివర్సిటీని విజయనగరం జిల్లా కొత్తవలస మండలం రెల్లి ప్రాంతంలో 2019లో ఏర్పాటు చేశారు. అక్కడ తాత్కాలికంగా తరగ తులు ప్రారంభమైనవి. కానీ, తెలంగాణలో ఇంకా ప్రారం భానికి నోచుకోలేదు. రాష్ట్ర ప్రభుత్వం ములుగు ప్రాంతంలో యూనివర్సిటీ కోసం 335.04 ఎకరాల భూమి కేటాయించింది. దీనిని కేంద్ర ప్రభుత్వం నియమించిన ఐదుగురు సభ్యుల కమిటీ కూడా పరిశీలించింది. 2019లో తాత్కాలిక



తరగతులు ప్రారంభించడానికి హెచ్‌సియుకి బాధ్యత అప్పగించినప్పటికీ కొంత అలసత్వం ఏర్పడింది. అలాగే ఈ గిరిజన యూనివర్సిటీలో 30 శాతం సీట్లు రాష్ట్ర కోటాగా కేటాయించాలని గత ప్రభుత్వంలో రాష్ట్ర గిరిజన శాఖా మంత్రి కోరారు. కానీ తెలంగాణ గిరిజన అభ్యర్థులు ఉన్నత విద్యకు దూరం కాకుండా 50శాతం సీట్లు గిరిజనులకే కేటాయించాలి. అలాగే ఉద్యోగాలు 50శాతం వారికే కల్పించాలి. నేడు ఆదివాసీలు విద్య, ఉపాధి రంగాల్లో చాలా వెనుక బడిపోయారు. ఉన్నత చదువులు చదవలేక ఈ నాగరికత సమాజంలో ఇతరులతో పోటీపడలేకపోతున్నారు. పశుపోషణ, అటవీ ఉత్పత్తుల సేకరణ, వ్యవసాయం చేసుకుంటూ ఏజెన్సీకి పరిమితం అయ్యారు. ఐదవ షెడ్యూల్‌కు చెందిన ఆదివాసీ భూభాగంలోని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ఆదివాసీలకు సరైన ఉన్నత విద్యావకాశాలు అందక చాలా మంది నేడు నిరాశ్రయులుగా మిగులుతున్నారు. విద్య, ఉపాధి అవకాశాలు ఆదివాసీల దరికి చేరక పట్టణ ప్రాంతాల్లోకి వెళ్లే అవసరాలు సన్నగిల్లు తున్నాయి. ఆదివాసీలకు ప్రత్యేకంగా ఉన్నత విద్యను అందించే ఆదివాసీ యూనివర్సిటీ త్వరగా ఏర్పాటు చేస్తే ఆదివాసీ సమాజం విద్య, ఉపాధి రంగాల్లో ముందడుగు వేస్తుంది. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు, అస్థిత్వం మనుగడ అంతమవుతున్న నేపథ్యంలో ఆదివాసీ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తేనే ఆదిమ జాతి సంరక్షణ సాధ్యం అవుతుందని రాజకీయ విశ్లేషకులు, మేధావులు సూచిస్తున్నారు. ఈ యూనివర్సిటీ ద్వారా ఆదివాసీ సమాజాన్ని మేల్కొల్పే అవకాశం ఉంది. కాబట్టినేడు ఆదివాసీల స్థితిగతులను సంపూర్ణంగా అధ్యయనం చేయాల్సిన అవసరం ఉంది. ఆదివాసీ యూనివర్సిటీ వల్ల భవిష్యత్ తరాలను ఉన్నత విద్యావంతులుగా చూపించాలంటే యూనివర్సిటీ ఏర్పాటు అనివార్యం. ఇప్పటికే ఆదివాసీలది 75యేళ్ల వెనుకబాటు. ప్రతి రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు ఎన్నికల సమయంలో ఏజెన్సీలోని ఆదివాసీల హక్కుల గురించి మాట్లాడుతున్నారే గానీ చేసేదేమీ లేదు. నేడు ఆదివాసీలు విద్యారంగంలో పోస్టు గ్రాడుయ్యేషన్, మెడిసిన్, ఇంజినీరింగ్, అగ్రికల్చర్, వంటి వృత్తి విద్య, ఉన్నత చదువులు పొందాలంటే వారికి ప్రైవేట్ కళాశాలలే దిక్కు. వేలు, లక్షలు పెట్టి చదవాలంటే ఆర్థిక స్తోమత ఆదివాసీలకు లేదు. మైదాన ప్రజలతో చాలా మంది ఆదివాసీలు పోటీ పడలేక చదువును మధ్యలోనే మానేస్తున్నారు. ఆదివాసీ గ్రామాల్లో సరైన పాఠశాలలు, కళాశాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. వీటన్నింటికి పరిష్కార మార్గంగా ఏజెన్సీలో విద్యారంగాన్ని అభివృద్ధి చేయాలంటే ప్రత్యేక గిరిజన

# ముగ్గురు సిఎంల ఎంపికకు కేంద్ర పరిశీలకులు!



**న్యూఢిల్లీ, డిసెంబరు 8:** బిజెపి గెలిచిన మూడు రాష్ట్రాల్లో ముఖ్యమంత్రి అభ్యర్థులను ఎంపికచేసేందుకు బిజెపి హైకమాండ్ తొమ్మిది మంది పరిశీలకులను నియమించింది. వారిలో ముగ్గురు కేంద్ర మంత్రులు కూడా ఉన్నారు. వీరంతా కలిసి మూడురాష్ట్రాల్లో పర్యటించి మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌ఘర్ రాష్ట్రాల ముఖ్యమంత్రులుగా నియమించింది. శుక్రవారం ఇందుకు సంబంధించి పార్టీ ప్రకటన విడుదల చేసింది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, జాతీయ కార్యదర్శి వినోద్ తావ్‌డే, రాజ్యసభ ఎంపి సరోజ్ పాండేలు రాజస్థాన్‌కు నియమితులయ్యారు. హర్యానా ముఖ్యమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్, పార్టీ నాయకత్వంలోని ఇద్దరు సభ్యులు నియమితులయ్యారు. ఒబిసి అధ్యక్షుడు కె.లక్ష్మణ్, కార్యదర్శి ఆశా లక్రాలను మధ్యప్రదేశ్‌కు పంపించారు. ఇక వ్యవసాయ గిరిజన వ్యవహారాల మంత్రి అర్జున్ ముండా, షిప్పింగ్ మంత్రి శరబానంద సోనోవాల్, జాతీయ ప్రధాన కార్యదర్శి దుష్యంత్‌కుమార్ గౌతమ్‌లు ఛత్తీస్‌ఘర్‌కు వెళతారు. పరిశీలకులు కొత్తగా ఎన్నికయిన ఎమ్మెల్యేలతో కలిసి చర్చలు జరుపుతారు. ముఖ్యమంత్రి అభ్యర్థిత్వంపై వారి అభిప్రాయాలను తీసుకుంటారు. ఆతర్వాత వాటన్నింటినీ పార్టీ జాతీయ నాయకులకు పంపిస్తారు. శుక్రవారం ప్రధాని నరేంద్రమోడీ నివాసంలో ప్రత్యేక సమావేశం జరిగిన తర్వాత పరిశీలకుల నియామకాలు జరిగాయి. కేంద్రహోంమంత్రి అమిత్‌షా, పార్టీ అధ్యక్షుడు జెపి నడ్డా, మొత్తం 12 మంది ఎమ్మెల్యేలుగా గెలిచిన ప్రస్తుత ఎంపిలు కూడా ఈ సందర్భంగా ప్రధాని నివాసంలో ఉన్నారు. ఎమ్మెల్యేలుగా గెలిచిన ఎంపిల్లో దియాకుమారి, బాబా బాలక్‌నాథ్ రాజస్థాన్‌నుంచి ఎన్నికయితే మధ్యప్రదేశ్‌లో ఇద్దరు మాజీ కేంద్ర మంత్రులు నరేంద్రసింగ్ తోమర్, ప్రహ్లాద్‌పటేల్‌లు కూడా ఉన్నారు. వారు కూడా వారి పార్లమెంటరీ కేబినెట్ బెర్త్‌లను ఖాళీచేసారు. ఈరెండు రాష్ట్రాల్లో కూడా బిజెపికి సుదీర్ఘకాలంగా ముఖ్యమంత్రులుగా పనిచేస్తున్నవారే ఉన్నారు. ఒకరు శివరాజ్‌సింగ్ చౌహాన్ కాగా మరొకరు వసుంధరరాజే సింధియాలు ఇపుడు గట్టిపోటీ ఇస్తున్నారు. ఈమూడు రాష్ట్రాల్లోను యువతేజాలను ఎంపికచేసే దిశగా బిజెపి హైకమాండ్ నడుస్తోంది. పరిశీలకుల పర్యటన అనంతరం ఆదివారం నాటికి ముఖ్యమంత్రి అభ్యర్థులపేర్లు కొలిక్కి వస్తాయని చెపుతున్నారు.

# ఆర్మీనియా, అజర్‌బైజాన్‌మధ్య శాంతి ఒప్పందం



**నాగార్నోకారబాక్(ఆర్మేనియా):డిసెంబరు 8:** ఐరోపా ఖండంలోని రెండు చిన్నదేశాలు, సుదీర్ఘ కాలంగా దాడులకు తెగబడుతున్న ఆర్మేనియా, అజర్‌బైజాన్ దేశాలు రెండూ కూడా పరస్పర శాంతి ఒప్పందానికి చొరవచూపిస్తున్నాయి. అంతేకాకుండా ఈరెండు దేశాలు ఖైదీలను మార్పిడిచేసుకునేందుకు కూడా అంగీకరించాయి. ఇందులోభాగంగా అజర్‌బైజాన్ 32 మంది యుద్ధఖైదీలను ఆర్మేనియాకు అందిస్తుంది. ప్రాదే శిక సమగ్రత, సార్వభౌమత్వాలకు భంగం కలుగకుండా ఈ శాంతి ఒప్పందానికి ఈరెండుదేశాలు ముందుకు వస్తున్నాయని అజర్‌బైజాన్ అధ్య క్షుడు, ఆర్మేనియా ప్రధానమంత్రులు వెల్లడిం చారు. అమెరికా విదేశాంగ ప్రతినిధి మాథ్యూ మిల్లర్‌మాట్లాడుతూ ఖైదీల మార్పిడి అంశం రెండుదేశాల్లో పరస్పర ఖైదీల మార్పిడి అంశం మంచి పరిణామమని, శాంతి ఒప్పందం జరు గుతుందన్న విశ్వాసాన్ని మరింత పెంపొంది స్తుందని అన్నారు. అజ.ర్‌బైజాన్ అధ్యక్షుడు అలియేవ్, ఆర్మేనియా ప్రధాని పాషి న్యాన్‌లు సంయుక్తంగా కృషి చేస్తే సత్వర శాంతి ఒప్పందం జరుగుతుందని రెండుదేశాల ప్రజలకు ఎంతో మేలు జరిగినట్లవుతుందని అమెరికా ప్రతినిధి మిల్లర్ అన్నారు. రెండుదేశాలమధ్య శాంతి ఒప్పందంలో జరిగే కృషికి అమెరికా మద్దతుగా నిలుస్తుందని మిల్లర్ అన్నారు. రెండుదేశాల మధ్య ద్వైపాక్షిక చర్చలు కొనసాగించడం మంచి అంశమని ఐరోపా ఖండంలోని బ్రస్సెల్స్‌లో చర్చలుజరగాలని ఈయూ అధ్యక్షుడు ఛార్లెస్ మిచేల్ అన్నారు. కాకసస్ పర్వతశ్రేణుల్లో ఉన్న నాగార్నో కారబాక్ పైనే సుదీర్ఘకాలంగా రెండుదేశాలమధ్య వివాదం నడుస్తోంది. గత సెప్టెంబరులో అజర్‌బైజాన్ ఈ ప్రాంతంపై పట్టుసాధించింది. 24 గంటల మెరుపుదాడులతో ఈ ప్రాంతం స్వాధీనంచేసుకుంది. నాగార్నో కారబాక్ అంతర్జాతీయంగా అజర్‌బైజాన్ ప్రాంతంగా గుర్తింపుపొందింది. అయితే కొన్ని దశా బ్దాలనుంచి ఆర్మేనియా వేర్పాటువాదుల అధీ నంలో ఉంది. ఆర్మేనియా అజర్‌బైజాన్ ఇప్పటికే రెండుసార్లు యుద్ధాలుచేసాయి.

IN THE COURT OF THE HON'BLE VII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT HYDERABAD
O.S. NO. 4136 OF 2021
Between :
ICICI BANK LTD.
Rep. by its Authorized Officer,
Hyderabad. ...Plaintiff
And
THALLA VENKATESH ...Defendant
To,
THALLA VENKATESH,
H. No. 8-3-228/996/1,
VIDEO GALLI, RAHMATH NAGAR, YOUSUFGUDA,
HYDERABAD- 500045. ...Defendant
Please take notice that the Plaintiff has filed the above suit for recovery and the same is coming for your appearance on **26.12.2023.** You are hereby directed to appear before the Hon'ble VII Junior Civil Judge, City Civil Court at Hyderabad either in person or through Advocate on **26.12.2023** at **10:30 A.M.,** failing which the matter will be decided in your absence.
BY ORDER OF THE COURT
M.V. KINI & Co.,
Advocates & Solicitors,
Office at H. No. 1-8-308/5/1,
No. 301 & 302,
3rd Floor, Patigadda,
Begumpet, Hyderabad- 500016

BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL-II
AT : TRIVENI COMPLEX, 1ST FLOOR, ABIDS, HYDERABAD
O.A. No.880 of 2022
Between:
M/s HDFC Bank Ltd., ...Applicant
And
Mr. BOLLEM SUNDARAIAH ...Defendants
SUMMONS BY WAY OF PAPER PUBLICATION
To,
1. **Bollem Sundaraiah, S/o. Yellaiah Bollem,** Age:40 Years,Occ:Business, 3-40,Harijanawad, Gujja, Nalgonda -508253.
2. **B Sandhya, D/o.Galaiah Sandala,** Age:67 Years, Occ:Business, 3-40, Harijanawad, Gujja, Nalgonda-508253.
3. **N Ramanujan, S/o.Mallesh .N,** Age:35 Years,Occ:Business, Plot No:40-25 Suryanagar Colony, Hyderabad -501505. ....Defendant/s
Please take the summons in the above **O.A. No. 880/2022** filed by the applicant for recovery of money of **Rs.27,46,961.55/-** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"VAARTHA"** daily newspaper and posted the matter to **09-01-2024.**
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
(i) to show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(V) you shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on **09-01-2024 at 10.30 a.m** at Debts Recovery Tribunal-II, 1st floor, Triveni Complex, Abids, Hyderabad-500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default the application will be heard and determined in your absence.
**Given under my hand and seal of this Tribunal on this the 01st day of December, 2023.**
**(By Order of The Court)**
**Signature of the Office Authorized to issue Summons**

# విదేశాల్లో 403 మంది భారత్ విద్యార్థులు మృతి

## కెనడాలోనే అత్యధికం

**ఒట్టావో, డిసెంబర్ 8:** హత్యలు, ఆత్మహత్యలు, ప్రమాదాలు, అనారోగ్యం ఇలా పలు కారణాలతో గత కొన్నేళ్లుగా విదేశాల్లో చదువుకునేందుకు వెళ్లిన అనేక మంది భారతీయ విద్యార్థులు అక్కడే ప్రాణాలు కోల్పోయారు. 2018 నుంచి ఇప్పటి వరకు 400 మందికిపైనే విద్యార్థులు విదేశాల్లో మృతి చెందినట్లు కేంద్ర ప్రభుత్వం తాజాగా వెల్లడించింది. ఇందులో అత్యధిక మరణాలు కెనడాలోనే చోటు చేసుకున్నట్లు తెలిపింది. ఈ మేరకు కేంద్ర విదేశాంగ శాఖ సహాయమంత్రి వి.మురళీధరన్ రాజ్యసభకు సమర్పించిన లిఃత పూర్వక సమాధానంలో వెల్లడించారు. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ డేటా ప్రకారం, గత ఐదేళ్లలో మొత్తంగా 34 దేశాల్లో 403 మంది భారతీయ విద్యార్థులు మరణించారు. అత్యధికంగా కెనడాలో 91 మంది మృతి చెందారు. ఆ తర్వాత యూకేలో 48, రష్యాలో 40, అమె రికాలో 36, ఆస్ట్రేలియాలో 35, ఉక్రెయిన్‌లో 21, జర్మనీలో 20, సైప్రస్‌లో 14, ఇటలీ, ఫిలి ప్పీన్స్‌లో 10 మంది చొప్పున విద్యా ర్థులు ప్రాణా లు కోల్పోయారు.

అయితే అత్యధికంగా కెనడాలోనే భారతీయ విద్యార్థులు మరణించడంపై విదేశాంగ శాఖ అధి కార ప్రతినిధి అరీం దమ్ బాగ్చిని ప్రశ్నించగా, ఆ దేశానికి వెళ్లే విద్యా ర్థుల సంఖ్య కూడా పెరి గిందని చెప్పడం విశేషం. ఇది ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే సమస్య అవునో కాదో ఇప్పుడే చెప్పలేం. ఇందులో కొన్ని వ్యక్తిగత కారణాలతో చోటుచేసుకున్న మరణాలున్నాయి. కుట్రలు, ఇతర కారణాలతో చోటు చేసుకున్న మరణాలపై ఇప్ప టికే మా కాన్సులేట్ అధికారులు ఆయా కుటుం బాలను సంప్రదించాయి. అలాంటి కేసులను మేం స్థానిక అధికారుల దృష్టికి కూడా తీసుకెళ్లాం'అని బాగ్చి వెల్లడించారు. ఇటీవల కెనడాలో కొందరు భారతీయ విద్యార్థులపై దాడులు జరిగిన విషయం విదితమే. మరోవైపు భారత్-కెనడా మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలు కూడా కొనసాగు తున్నాయి. కెనడాలో భారత వ్యతిరేక కార్యకలాపాలు, రాజకీయ అండతో జరుగుతున్న విద్వేషపూరిత నేరాలు పెరుగుతున్నాయని, అందువల్ల అక్కడి భారతీ యులంతా అప్రమ త్తంగా ఉండాలని ఆ మధ్య కేంద్రం అడ్వైజరీ కూడా జారీచేసింది.

# కెనడా కీలక నిర్ణయం.. స్టూడెంట్ వీసా డిపాజిట్ రెట్టింపు

**ఒట్టావా,డిసెంబర్ 8:**కెనడా స్టూడెంట్ పర్మిట్ డిపాజిట్‌ను ప్రస్తుతమున్న 10వేల డాలర్లకు పెంచుతున్నట్లు అక్కడి ప్రభుత్వం వెల్లడించింది. ఉన్నత విద్యకోసం కెనడా వెళ్లే అంతర్జాతీయ విద్యార్థులపై అక్కడి ప్రభుత్వం నిబంధనలను కఠినతరం చేస్తోంది. స్టడీ పర్మిట్ కోసం దరఖాస్తు చేసుకొనే విద్యార్థుల ఆర్థిక సంసిద్ధతను పెం చేందుకు మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఈక్ర మంలో స్టూడెంట్ డిపాజిట్‌ను భారీగా పెంచింది. దీనిని ప్రస్తుతం ఉన్న10,000 డాలర్లనుంచి 20,635 డాలర్లకు పెంచుతున్నట్లు ప్రకటిం చింది. జనవరి1 2024 నుంచి అమల్లోకి వస్తుందని తెలిపింది. కెనడాలో జీవన వ్యయం విషయంలో అంతర్జాతీయ విద్యార్థులు పలు సవాళ్లను ఎదుర్కొంటున్నారు. అందుకే జీవన వ్యయ పరిమితిని సవరిస్తున్నాం. తద్వారా ఇక్కడి పరిస్థితులను వారు అర్థం చేసుకోగలరు. విద్యా ర్థుల అవసరాలకు తగిన వసతి కల్పనకు ఉన్న మార్గాలను అన్వేషిస్తున్నాం. ఆర్థిక బలహీనత దోపిడీ నుంచి అంతర్జాతీయ విద్యార్థులను తాజా నిర్ణయాలు రక్షిస్తాయి అని కెనడా ఇమ్మిగ్రేషన్ మంత్రి మార్క్ మిల్లర్ పేర్కొన్నారు. తాజా నిర్ణయం కేవలం పెరుగుతోన్న జీవన వ్యయానికి సంబంధించే కాకుండా తగిన వసతిని పొందడం లోనూ అంతర్జాతీయ విద్యార్థులకు దోహదప డుతుందన్నారు. వీటితోపాటు అంతర్జాతీయ విద్యార్థులు క్యాంపస్ బయట పని పరిమితిపై ఇచ్చిన మినహాయింపును వచ్చే ఏడాది ఏప్రిల్ 30 వరకు పొడిగిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే కెనడాలో ఉన్న వారితోపాటు డిసెంబర్ 7 నాటికి దరఖాస్తు చేసుకున్న వారికి మాత్రమే ఇది వర్తిస్తుందన్నారు. కెనడాలో ఉన్నత చదువుల కోసం దరఖాస్తు చేసుకునే వారికి అవసరమైన జీవన వ్యయం డిపాజిట్‌ను అక్కడి ప్రభుత్వం కొన్నేళ్లుగా మార్చలేదు. స్టూడెంట్ క్యాడ్ కింద నివాస, వసతి కోసం ఒక్కో దరఖాస్తు దారుడు 10వేల డాలర్లు డిపాజిట్ చేయాలి. కాలక్రమేణా జీవన వ్యయం పెరగడంతో విద్యార్థులు ఇక్కడకు చేరుకున్న తర్వాత అవి సరిపోవడం లేదని కెనడా ప్రభుత్వం భావిస్తోంది. ఈనేపథ్యంలో వీటి కోసం 20,635 డాలర్లు ఉన్నట్లు దరఖాస్తు చేసుకునే విద్యార్థులకు ఈ మార్పు వర్తిస్తుందని కెనడా ఇమ్మిగ్రేషన్ విభా గం ఓ ప్రకటనలో తెలిపింది. ఇంటర్నేషనల్ స్టూ డెంట్ ప్రోగ్రాంలో సంస్కరణలు చేపట్టనున్నట్లు ఈ ఏడాది అక్టోబర్ 27న వెల్ల డించిన కెనడా ప్రభుత్వం.పలు నిర్ణయాలను వెల్లడిస్తోంది.

# 24 గంటల్లో తొమ్మిది మంది శిశువులు మృతి

## దర్యాప్తునకు ఆదేశించిన బెంగాల్ ప్రభుత్వం

**కోల్‌కత్తా, డిసెంబరు 8:** బెంగాల్‌లోని ముర్షిదాబాద్‌వైద్య కళాశాలలో గడచిన 24 గంటల్లోనే తొమ్మిది మంది శిశువులు మృతిచెందడం కలకలం సృష్టించింది. వారితోపాటు మరో రెండేళ్ల చిన్నారి కూడా ప్రాణాలు విడిచింది. ప్రభు త్వం తీవ్రంగా పరిగణించి దర్యాప్తు కమిటీని ఏర్పా టుచేసింది. ప్రాథమిక నివేదిక ప్రకారం ఈచిన్నారులంతా పోషకాహారలోపం, అతి తక్కువ బరువుతో ఉన్నారని, ఒకరు తీవ్రమైన హృద్రోగ సమస్యను ఎదుర్కొంటున్నా రని తెలిసింది. మృతిచెందిన శిశువుల్లో ముగ్గురు ముర్షిదాబాద్ వైద్యకళాశాలలో జన్మించారని, మిగిలిన శిశువుల్ని చుట్టుపక్కల ప్రాంతాల నుంచి ఇక్కడకు తీసుకు వచ్చారని ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. అప్పుడు వారికి ఆరోగ్యం



క్షీణించిందని, మెరుగైన చికిత్సనిమిత్తం ఇక్కడకు తరలించారని పేర్కొన్నాయి. అలాంటి కేసుల్లో చికిత్సకోసం కొంచెం సమయం కావాలని కానీ అప్పటికే సమయం మించిపోయిందని చెప్పారు. జాంగిపూర్ సబ్‌డి విజనల్ ఆసుపత్రిలో కొద్దిరోజులుగా పునరుద్ధరణ పనులు జరుగుతున్నాయని దాంతో చిన్నారులను ముర్షిదాబాద్‌కు రిఫర్‌చేసారని అధికారులు తెలిపారు.

# విచారణకు ముందు ఎక్కువ రోజులు జైలులో ఉంచొద్దు

## మద్యం కేసులో సుప్రీం కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 8:** విచారణకు ముందు నిందితులను ఎక్కువ రోజులు జైలులో ఉంచడం సరైన చర్య కాదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో నిందితుడిగా ఉన్న పెర్నాడ్ రికార్డ్ ఇండియా ప్రతినిధి బినోయ్ బాబు బెయిల్ పిటిషన్‌పై శుక్రవారం విచారణ జరిపిన సుప్రీం ధర్మాసనం, ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. ఈ సందర్భంగా దర్యాప్తు సంస్థల వ్యవహారశైలిపై జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఎస్వీఎన్ భట్టి ధర్మాసనం పలు వ్యాఖ్యలు చేసింది.' విచారణకు ముందు నిందితులుగా ఉన్న వ్యక్తులను ఎక్కువ కాలం జైలులో ఉంచడం సరైంది కాదు. నిందితులపై ఇడి, సిబిఐ చేసిన ఆరోపణల మధ్య వ్యత్యాసం ఉంది. ఈ విచారణ ఎలా సాగుతుందో తెలియడం లేదు' అని జస్టిస్ సంజీవ్ ఖన్నా వ్యాఖ్యానించారు. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్టయిన బినోయ్ బాబు గత 13 నెలలుగా జైలులో ఉన్నారు. ఇదే విషయాన్ని బెయిల్ పిటిషన్‌పై విచారణ సందర్భంగా ఆయన తరపు న్యాయవాది హారీషన సాల్వే సుప్రీం ధర్మాసనానికి తెలియచేశారు. ఈ సందర్భంగా బినోయ్ బాబు బెయిల్ పిటిషన్‌లో లేవనెత్తిన అంశాల ఆధారంగా ఆయనకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది.

# మాజీ సీఎంపై పునర్విచారణకు సుప్రీం నో!

**న్యూఢిల్లీ, డిసెంబరు 8:** హైవేటెండర్ కుంభకోణంపై పునర్విచారణకు అనుమతించాలని కోరుతూ తమిళనాడు రాష్ట్ర విజిలెన్స్ శాఖ దాఖలుచేసిన అప్పీలును సుప్రీంకోర్టు కొట్టివేసింది.



తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి ఎడప్పాడి పళనిసామిపై హైవే టెండర్ కుంభకోణం జరిగిందని గతంలో విచారణ కొనసాగింది. తాజాగా పునర్విచారణ దర్యాప్తునకు అనుమ తించాలని వేసిన అప్పీల్‌ను శునరకవారం ఇద్దరుసభ్యుల సుప్రీం బెంచ్ కొట్టివేసింది. జస్టిస్ బేలా ఎం త్రివేది, సతీష్‌చంద్రశర్మలతోకూడిన బెంచ్ డివిఎసి దాఖలుచేసిన పిటిషన్‌ను విచారణచేసింది. మద్రాసు హైకోర్టు 2018లోదాఖలయిన ఈ పిటిషన్‌ను కొట్టివేసింది. డిఎంకెసభ్యుడు ఆర్‌ఎస్‌భారతి దాఖలుచేసిన ఈ పిటిషన్‌లో పళనిసామిపై దర్యాప్తులు జరిపించాలని కోరారు. మద్రాస్ హైకోర్టు ఉత్తర్వులను సమర్థించిన సర్వోన్నత న్యాయస్థానం ఈ ఉత్తర్వుల్లోజోక్యంచేసుకోలేమని, ఈ ఉత్తర్వులు ఖచ్చితత్వం, స్పష్టంగా ఉన్నాయని స్పష్టం చేసింది. రాష్ట్ర హైవే ప్రాజెక్టుల్లో అనేక అవకతవకలు అవినీతిజరిగిందని, ఈ టెండర్ల కేటాయింపులో లుకలుకలు బయటపడ్డాయని పిటిషనర్ ఆరోపించారు. దీనివల్ల ప్రభుత్వానికి నాలుగువేల కోట్ల భారం పడిందని అన్నారు. సీనియర్ న్యాయవాది దుష్యంత్ దవే డివిఎసి తరపున వాదనలు వినిపించారు. ప్రభుత్వం మార్పువల్ల మరోసారి విచారణచేయాల్సి ఉందని, చట్టాలు మరోసారి దర్యాప్తునకు న్యాయసూత్రాలు అంగీకరించవా అని వాదించారు. తీవ్రస్థాయిలో కుంభకోణం జరిగిందనినాలుగువేల కోట్లు ప్రభుత్వానికి నష్టం వచ్చిందని అందువల్లనే విచారణ కోరుతున్నట్లు దవే వాదించారు. హైకోర్టు మరోసారి తాజా విచారణకు అంగీకరించడంలేదని, అందువల్లనే సుప్రీంను ఆశ్రయించామని స్పష్టం చేసారు. అయితే సుప్రీంకోర్టు బెంచ్‌మాత్రం దవే చేసిన వాదనలను పరిగణనలోనికి తీసుకోలేదు. ఈ తీర్పులో జోక్యం చేసుకోలేమని డివిఎసి అభ్య ర్థనను తోసిపుచ్చింది.

# కన్నడ సీనియర్ నటి లీలావతి ఇకలేరు

**బెంగళూరు,వార్తప్రతినిధి, డిసెంబరు 9:** కన్నడ సీని యర్ నటి అలనాటి అందాల నటి లీలావతి ఇకలేరు. బెం గళూరు శివారులోని సోలదేవనహళ్లి ప్రైవేట్ ఆసు పత్రిలో శుక్రవారం సాయంత్రం తుదిశ్వాస విడిచారు.



వయోసహజ రుగ్మతలకు గురైన ఆమె తన తనయుడు వినోద్‌రాజ్‌తో కలసి సోలదేవనహళ్లి సమీ పంలోని మైలనహళ్లి ఫారం హౌస్‌లో నివసిస్తున్నారు. ఆమెకు 87 సంవత్సరాలు.కన్నడ సూపర్ స్టార్ రాజ్‌కుమార్‌తో కలసి 39 సినిమాల్లో హీరోయిన్‌గా నటించారు. కన్నడ, తమిళం, మళయాళం భాషల్లో 600 సినిమాల్లో నటించారు. 1960,70 దశకాల్లో కన్నడ భాషలో తీసిన అలనాటి హిట్ సినిమాల్లో కథానాయికగా నటించారు. దక్షిణకన్నడ జిల్ల బెళ్తంగడి తాలూకాలో 1938లో జన్మించిన లీలావతి చిన్నతనంలోనే తల్లి తండ్రులను కోల్పోయి బంధువుల చెంతలో పెరిగారు. కన్నడ జానపద సినిమాలు వీరకేసరి, రత్న మంజరి,భక్తకుంబార మొదలైన హిట్ సినిమాల్లో నటించి కన్నడిగుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారు.కన్నడ రాజ్యోత్సవ అవార్డుతో పాటు పలు అవార్డులను ఈమెకు లభించాయి. లీలావతి మృతిపట్ల మాజీ సిఎం బియస్ యడియూరప్ప, ముఖ్యమంత్రి సిద్ధరామయ్య పలువురు చిత్రరంగ నిర్మాతలు దర్శకులు సంతాపం వెలిబుచ్చారు. లీలావతి అంత్యక్రియను ప్రభుత్వ లాంఛనాలతో జరపాలని సిఎం సిద్ధరామయ్య ఆదేశించారు.

# దేశంలో 1.6 లక్షల ప్రాణాలు హారించిన రోడ్డుప్రమాదాలు



**న్యూఢిల్లీ, డిసెంబరు 8:** దేశవ్యాప్తంగా గత ఏడాది మొత్తం 1.6 లక్షల రోడ్డుప్రమాదాలమరణాలు సం భవించినట్లు కేంద్రం ప్రకటించింది. ఉత్తర ప్రదేశ్ లోనే ఎక్కువ మంది రోడ్డుప్రమాదాల్లో చనిపోయినట్లు స్పష్టంచేసింది. కేంద్ర రవాణా హైవే మంత్రి నితిన్‌గడ్కరీ మాట్లాడుతూ గత ఏడాది ప్రమాదాలకారణంగా 1,68,491 మంది చనిపోయినట్లు వెల్లడించింది. 2021లో 1,53, 972 కాగా కొవిడ్ సమయంలో అంటే 2020లో 1,38,383 రోడ్డుప్రమాద మరణాలు జరిగినట్లు తేలింది. అలాగే 2022లో 4,61,312 రోడ్డుప్రమాదాలు జరిగాయి. అంతకుముందు ఏడాది 4,12,432 ప్రమాదాలు జకరిగితే 2020లో 3,72,181 రోడ్డుప్రమాదాలు జరిగాయని కేంద్ర మంత్రి ప్రకటించారు.

ఉత్తరప్రదేశ్‌లో ఎక్కువ రోడునడప్రమాదాల్లో మృతిచెందిన వారు ఎక్కువ ఉన్నాయి. 22,595 ప్రాణాలు హారించిన రోడ్డు ప్రమాదాలు జరిగాయి. ఆ తర్వాత తమిళనాడులో 17,884, మహారాష్ట్రలో 15,224, మధ్యప్రదేశ్‌లో 13,427, కర్ణాటకలో 11,7092 ప్రాణాలు హారించిన రోడ్డుప్రమాదాలుజరిగాయి. ఎక్కువశాతం ప్రయాణాల్లో మొబైల్ ఫోన్లు వాడటం, మద్యంసేవించి నడపడం, రాంగ్ రూట్‌లో నడపడం, లేన్లవారీగా నడపకపోవడం, రెడ్‌లైట్ జంపింగ్, భద్రతా సూచీలు వాడకపోవడం, హెల్మెట్లు, సీట్‌బెల్ట్‌లు, వాహణ కండిషన్, వాతావరణ పరిస్థితి, రోడ్డుపరిస్థితి వంటి వాటి వల్లనే జరుగుతున్నట్లు తేలింది. మోటారు వాహ న చట్టం కింద అనేక భద్రతా ప్రమాణాలను విడుదలచేసామని కేంద్ర మంత్రి ప్రకటించారు. జరి మానాలు పెంచామని, మితిమీరిన వేగంతో నడిపితే లైసెన్సును రద్దుచేయడం, ప్రమాదకర డ్రైవింగ్, తాగి నడపడం, భద్రతలేని వాహనాలు, హెల్మెట్లు వాడకపోవడం వంటివాటిని శిక్షార్హమైన వాటిగా అమలుచేయాల్సి ఉందన్నారు. లోపా లున్న వాహనాలను రీకాల్‌చేయడం, నాలు గేళ్లకు పైబడిన వారికి రక్షణకవచాలు విధిగా ధరించేటట్లు చూసేవిధంగా ఎలక్ట్రానిక్ పర్యవేక్షణ వ్యవస్థను అమలుచేస్తున్నట్లు గడ్కరీ తెలిపారు.

# నేను రాజ్యాంగ సేవకుడిని :సిజెఐ జస్టిస్ చంద్రచూడ్



**న్యూఢిల్లీ, డిసెంబర్ 8:** ఓ న్యాయమూర్తిగా చట్టం, రాజ్యాంగానికి తానో సేవకుడినని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ పేర్కొన్నారు. నిర్దేశించి స్థాయిని అనుసరించాల్సి ఉంటుందని చెప్పారు. కొలీజియం వ్యవస్థలో సంస్కరణలు అవసరమనే అంశాన్ని ధర్మాసనం దృష్టికి సంస్కరణలు అవసరమనే అంశాన్ని ధర్మాసనం ఓ న్యాయవాది తీసుకువచ్చిన నేపథ్యంలో సీజేఐ ఇలామాట్లాడారు. కోర్టులో రోజువారీ కార్యకలాపాలు ప్రారంభంకాగానే సీజేఐ జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం సమావేశమైంది.ఇదే సమయంలో మాథ్యూస్ జే నెడుంపారా అనే న్యాయవాది కోర్టు ముందు ఓ అంశాన్ని ప్రస్తావించారు. కొలిజియం వ్యవస్థలో సంస్కరణల అవసరంతోపాటు సీనియర్ న్యాయవాది హోదా రద్దు వంటి అంశాలను ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. వీటిపైన ధర్మాసనం స్పందిస్తూ మీ మనసుకు నచ్చిన అంశాన్ని చెప్పే స్వేచ్ఛ మీకు ఉంది. భారత ప్రధాన న్యాయమూర్తిగా, ముఖ్యంగా ఓ న్యాయమూర్తిగా మొదట నేను చట్టం, రాజ్యాంగానికి సేవకుడిని నిర్దేశించిన స్థాయిని అనుసరించాల్సి ఉంటుంది. నాకు ఇది నచ్చింది. నేను ఇది చేస్తా అని చెప్పలేను అని జస్టిస్ డీవై చంద్రచూడ్ స్పష్టం చేశారు. ఇదిలా ఉంటే, న్యాయవాదుల్లో కొందరికి సీనియర్ న్యాయవాది హోదా ఇవ్వడానికి సవాల్ చేస్తూ నెడుంపారా దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని గతేడాది అక్టోబర్‌లోనే సుప్రీం కోర్టు కొట్టివేసింది. అడ్వొకేట్స్ చట్టం-1961లోని నిబంధనల ప్రకారం సీనియర్ న్యాయవాది హోదాను ఇచ్చే యంత్రాంగం ఏకపక్షంగా కృత్రిమంగా లేదని, ప్రతిభ ఆధారిత ప్రక్రియ అని స్పష్టంచేసింది.

# ప్రజాస్వామ్యాన్ని చంపేసిన బిజెపి

## మహువా గెలిచి వస్తుంది: సిఎం మమతా బెనర్జీ ఆగ్రహం

**న్యూఢిల్లీ, డిసెంబర్ 8:** పార్లమెంట్‌లో డబ్బుకు ప్రశ్నల వ్యవహారంలో టిఎం సి ఎంపి మహువా మొయి త్రాపై వేటు పడిన విషయం తెలిసిందే. ఆమెను లోక్‌సభ నుంచి బహిష్కరిస్తున్నట్లు పార్లమెంట్‌లో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు.

ఈ క్రమంలో సభలో ఉన్న ప్రతిపక్ష ఎంపిలందరు ఆమెకు మద్దతుగా సభ నుంచి వాకౌట్ చేశారు. ఇక ఈ వ్యవహారంపై టిఎంసి అధినేత్రి, బెంగాల్ సిఎం మమతా బెనర్జీ స్పందిం చారు. బిజెపివి ప్రతీకార రాజకీయాలని మండిపడ్డారు. బిజెపి దేశంలో ప్రజాస్వామ్యాన్ని చంపేసిం దని దుయ్యబట్టారు. బిజెపి తమ పార్టీ ఎంపిపై వ్యవహరించిన తీరు చాలా అన్యాయమని అన్నారు. మహువా మొయిత్రా మళ్లీ గెలిచి వస్తుందని తెలిపారు.

ఎన్నికల్లో తనకు ప్రజలు న్యాయం చేస్తారని చెప్పారు. బిజెపి వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి చవి చూస్తుందని మండిపడ్డారు.

తెలంగాణ ప్రభుత్వం
శంకరపల్లి మునిసిపాలిటీ కార్యాలయం, రంగారెడ్డి జిల్లా
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
Lr.No.E/332/2023-24 తేదీ:08.12.2023
శంకరపల్లి మునిసిపాలిటీలో వివిధ అభివృద్ధి పనులు (14) నిమిత్తం, మొత్తం రూ.69.10 లక్షలతో టెండర్లు సమోదిత కాంట్రాక్టర్ల నుండి కోరబడుతున్నవి.ఆ మునిసిపాలిటీ కమిషనర్ 15.12.2023 మ.03.00గం. వరకు టెండర్ స్వీకరించి, వాటిని అదే తేదీన 03.01.గం. వద్ద టెండరుదారులు లేదా వారి ప్రతినిధుల సమక్షంలో ఆ కమిషనర్ తెరుస్తారు. పిలిచిన టెండర్ షెడ్యూల్ ఈ క్రింది విధంగా: 1. టెండర్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ తేదీ: 09.12.2023 ఉ.10.30గం.వద్ద. 2. ఇ-ప్రొక్యూర్‌మెంట్‌పై టెండర్ల దాఖలు: 15.12.2023 మ.03.00గం.వద్ద. 3. టెండర్లు తెరచుట: 15.12.2023 మ.03.01 గం.వద్ద. తదుపరి వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్లాట్‌ఫారం https://tender.telangana.gov.in దర్శించండి. లేదా శంకరపల్లి మునిసిపాలిటీ కార్యాలయం సంప్రదించండి. సంప్రదించవలసిన నం: 8333856780.
సం/-. కమిషనర్, శంకరపల్లి మునిసిపాలిటీ
DIPR.No.8505-PP/CL/Advt/1/2023-24 తేదీ: 08.12.2023

IREL (ఇండియా) లిమిటెడ్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ-అణుశక్తి విభాగం)
ప్రభాదేవి, ముంబై-400028
CIN: U15100MH1950GOI008187
Unleashing Values
ప్రకటన నం.CO/HRM/23/2023
మినీరత్న-I, CPSE, IREL (ఇండియా) లిమిటెడ్, ఫైనాన్స్ మరియు టెక్నికల్ (మెటలర్జీ/మెటీరియల్ సైన్స్) విభాగాలలో దిగువ పేర్కొన్న స్థానాలకు అనుభవం ఉన్న ప్రొఫెషనల్స్ నుండి ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. దరఖాస్తుల దాఖలుకు చివరి తేదీ: 03.01.2024.

| ఉద్యోగం పేరు | గ్రేడ్ | పే స్కేల్ (రూ.లలో) | ఉద్యోగాల సంఖ్య |
|---|---|---|---|
| చీఫ్ మేనేజర్ (ఫైనాన్స్) | E-5 | 80000-220000 | 1 |
| సీనియర్ మేనేజర్ (ఫైనాన్స్) | E-4 | 70000-200000 | |
| డిప్యూటీ మేనేజర్ (ఫైనాన్స్) | E-2 | 50000-160000 | 1 |
| అసిస్టెంట్ మేనేజర్ (ఫైనాన్స్) | E-1 | 40000-140000 | |
| డిప్యూటీ మేనేజర్ (టెక్నికల్) | E-2 | 50000-160000 | 3 |
| అసిస్టెంట్ మేనేజర్ (టెక్నికల్) | E-1 | 40000-140000 | |
| టెక్నికల్ సూపర్‌వైజర్ | S-2 | 26500-72000 | 4 |
| జూనియర్ టెక్నికల్ సూపర్‌వైజర్ | S-1 | 25000-68000 | |

అర్హులు మరియు ఆసక్తి గల అభ్యర్థులు వివరాలకు మరియు దరఖాస్తుపెట్టడానికి IREL యొక్క కెరీర్ సెక్షన్, వెబ్‌సైట్ www.irel.co.in దర్శించవలసినదిగా అభ్యర్థిస్తున్నాము.
CBC 48129/12/0043/2324

ఈశాన్య రైల్వే
ఇ-వేలం ఆహ్వానిస్తూ ప్రకటన
సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, లక్నోవారు ఇ-వేలం పద్ధతి ద్వారా IREPS పై M/EXP రైళ్లపై అన్ని కోచ్‌లకు లోపల మరియు బయటకు ప్రకటనలు ఇచ్చే ఏజెన్సీల నుండి 03 సంవత్సరాలకు బహిరంగ టెండర్ ఆహ్వానిస్తున్నారు. వివరాలు ఈ క్రింది విధంగా:-

| క్ర సం. | ఇ-వేలం ప్రకటన | ట్రైన్ నం. | ఎక్కడి నుండి | అక్కడకు | వేలం యొక్క ముగింపు తేదీ మరియు సమయం |
|---|---|---|---|---|---|
| 1 | ADVT-EFF-129409-22-2 (Advertising-Train Exterior (Full Face)) | 12533/ 12534 | లక్నో | ఛత్రపతి శివాజీ టెర్మినల్ | తేదీ. 22.12.2023 ము॥ 13:30 గం॥ |
| 2 | ADVT-EFF-131324-22-1 (Advertising-Train Exterior (Full Face)) | 15023/24 | గోరఖ్‌పూర్ | యశ్వంత్‌పూర్ | తేదీ.22.12.2023 ము॥ 13:40 గం॥ |
| 3 | ADVT-EFF-131328-22-1 (Advertising-Train Exterior (Full Face)) | 15022/21, 15029/30 | గోరఖ్‌పూర్ | షాలిమార్ | తేదీ. 22.12.2023 ము॥13:50 గం॥ |
| 4 | ADVT-EFF-131231-23-1 (Advertising-Train Exterior (Full Face)) | 12587/88, 15097/98 | గోరఖ్‌పూర్/ భగ్లాపూర్ | జమ్ముతావి | తేదీ.22.12.2023 ము॥14:00 గం॥ |
| 5 | ADVT-EFF-131329-22-1 (Advertising-Train Exterior (Full Face)) | 15028/27 | గోరఖ్‌పూర్ | హటియా | తేదీ.22.12.2023 ము॥ 14:10 గం॥ |
| 6 | ADVT-EFF-131240-23-1 (Advertising-Train Exterior (Full Face)) | 15005/06, 15001/02 | గోరఖ్‌పూర్ | డెహ్రాడూన్ | తేదీ. 22.12.2023 ము॥14:20 గం॥ |
| 7 | ADVT-EFF-131267-22-1 (Advertising-Train Exterior (Full Face)) | 15057/58, 15025/26 | గోరఖ్‌పూర్/ Mau | ఆనంద్ విహార్ | తేదీ. 22.12.2023 ము॥14:30 గం॥ |
| 8 | ADVT-EFF-131316-22-1 (Advertising-Train Exterior (Full Face)) | 15009/10 15048/47 15050/49 15052/51 | గోరఖ్‌పూర్ | కోల్‌కటా/ మైలాని | తేదీ. 22.12.2023 ము॥14:40 గం॥ |
| 9 | ADVT-EFF-131911-22-1 (Advertising-Train Exterior (Full Face)) | 15054/53 15083/84 | లక్నో | చప్రా / ఫరూఖాబాద్ | తేదీ.22.12.2023 ము॥ 14:50 గం॥ |
| 10 | ADVT-EFF-131329-22-1 (Advertising-Train Exterior (Full Face)) | 12511/12 12589/90 12591/92 | గోరఖ్‌పూర్ | త్రివేండ్రం / సికింద్రాబాద్ / యశ్వంత్‌పూర్ | తేదీ.22.12.2023 ము॥ 15:00 గం॥ |
| 11 | ADVT-EFF-131329-22-1 (Advertising-Train Exterior (Full Face)) | 12535/36 12593/94 | లక్నో | రాయ్‌పూర్/ భోపాల్ | తేదీ.22.12.2023 ము॥ 15:10 గం॥ |
| 12 | ADVT-EFF-131329-22-1 (Advertising-Train Exterior (Full Face)) | 22537/22538 15017/18 | గోరఖ్‌పూర్ | లోకమాన్య తిలక్ టెర్మినల్ | తేదీ.22.12.2023 ము॥15:20 గం॥ |
| 13 | ADVT-EFF-131329-22-1 (Advertising-Train Exterior (Full Face)) | 12555/56 15004/03 | గోరఖ్‌పూర్ | భటిండా /కాన్పూర్ అన్వర్‌గంజ్ | తేదీ. 22.12.2023 ము॥ 15:30 గం॥ |

• కాంట్రాక్టు కాలం: 03 సంవత్సరాలు • వెబ్‌సైట్ చిరునామా: : www.ireps.gov.in (ఇ-వేలం నమూనా).
CPRO/Com-202 DRM/C/LJN
ఫైకప్పుపైన మరియు ఫుట్ బోర్డ్‌లపై ఎప్పుడూ ప్రయాణం చేయవద్దు

## సిఎం విద్యుత్ సమీక్షపై నాకు సమాచారం లేదు

### టిఎస్ ట్రాన్స్‌కో, జెన్కో సిఎండి ప్రభాకర్‌రావు

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** తెలంగాణలో విద్యుత్‌కు సంబంధించి ముఖ్యమంత్రి అనుముల రేవంత్‌రెడ్డి సమీక్ష సమావేశంపై తనకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని టిఎస్ ట్రాన్స్‌కో, జెన్కో సిఎండి పదవికి రాజీనామా చేసిన డి ప్రభాకర్‌రావు స్పష్టం చేశారు.

ఈ మేరు శుక్రవారం ఈ విషయాన్ని మీడియాకు తెలుపుతూ విద్యుత్‌పై సమీక్షా సమావేశానికి ముఖ్యమంత్రి పిలిస్తే వెళ్లకుండా ఎందుకు ఉంటానని అన్నారు. నన్ను పిలిస్తే కచ్చితంగా సమావేశానికి హాజరవుతానని వెల్లడిం చారు. అయితే ముఖ్యమంత్రి కార్యాలయం నుండి కాని, విద్యుత్ శాఖ నుంచి కానీ తనకు ఎలాంటి ఆహ్వానం రాలేదని తేల్చిచెప్పారు. తనను ఎవరూ కూడా సంప్రదించ లేదని ప్రభాకర్‌రావు పేర్కొన్నారు.

## వనపర్తి రైతుకు మిలియనీర్ ఫార్మర్ అవార్డు ప్రదానం

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** తెలంగాణ రైతుకు మిలియనీర్ ఫార్మర్ అవార్డు లభించింది. పర్యావరణానికి ప్రమాదం లేకుండా ప్రకృతి వ్యవసాయం చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలిచిన రాష్ట్రంలోని వనపర్తికి చెందిన రైతు రవిసాగర్‌కు మిలియనీర్ ఫార్మర్ అవార్డు- 2023ను ప్రదానం చేశారు. భారతీయ వ్యవసాయ పరిశోధనా సంస్థ (ఐసీఏర్), కృషి జాగరణ్ సంస్థల తరపున దేశ రాజధాని ఢిల్లీలో ప్రారంభమైన వ్యవసాయ పరి శోధనా సదస్సులో గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవారత్, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి సదాశివ ఆయనకు ఈ అవార్డును అందచేశారు. ఈ అవార్డు పరిశీలనకు తన పేరును కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు పంపారని ఈ సందర్భంగా రైతు రవికుమార్ వెల్లడించారు. ప్రకృతి వ్యవసాయం, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీలో భాగంగా ఈ అవార్డును అందుకున్నట్లు తెలిపారు.

# భారీగా పడిపోయిన విద్యుత్ డిమాండ్

171 మిలియన్ యూనిట్లకు తగ్గిన వినియోగం

కరెంట్ వాడకంపై మిచౌంగ్ తుపాను ప్రభావం

వచ్చేవారం 250 మిలియన్ యూనిట్లకు పెరిగే అవకాశం

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** తెలంగాణలో విద్యుత్‌కు డిమాండ్ దారుణంగా పడిపోయింది. మౌచాంగ్ తుపాను ప్రభావంతో రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు తగ్గడంతో ఆ మేరకు కరెంటు వినియోగం కూడా తగ్గింది. గత వారం 230 మిలియన్ యూనిట్లకు పైగా విద్యుత్ వాడకం రికార్డయింది. అది ఈ బుధవారం నాటికి 171.353 మిలియన్ యూనిట్లు (8970 మెగా వాట్లు)కు విద్యుత్ డిమాండ్ తగ్గిపోయింది. మౌచాంగ్ తుపాను కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గత మూడు రోజులుగా రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ గణనీయంగా తగ్గింది. ఈ నెల 2వ తేదీన 205.441 మిలియన్ యూనిట్ల (9993 మెగావాట్లు) వరకూ విద్యుత్‌కు డిమాండ్ ఉండగా, తుపాను కారణంగా అది 6వ తేదీ నాటికి 171.353 మిలియన్ యూనిట్లు (8970 మెగావాట్లు)కు భారీగా తగ్గుదల నమోదైంది. 3వ తేదీన 192.573 మిలియన్ యూనిట్లు (9839 మెగావాట్లు), 4వ తేదీన 192.698 మిలియన్ యూనిట్లు (10264 మెగావాట్లు, 5వ తేదీన 172.251 మిలియన్ యూనిట్లు (9079 మెగావాట్లు) మేర తెలంగాణ వ్యాప్తంగా విద్యుత్ వినియోగం జరిగింది. రాష్ట్రంలో నెలకొన్న వర్షాలతో పాటు, తగ్గుముఖం పట్టిన ఉష్ణోగ్రతలకు తోడు, చలి పెరుగుతుండటం వంటి వాతావరణ పరిస్థితుల కారణంగా గృహ, వ్యవసాయ రంగాల్లో విద్యుత్ డిమాండ్ చాలా తక్కువగా ఉంది. గడచిన 24 గంటల్లో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలను పరిగణలోకి తీసుకుంటే ఆదిలాబాద్‌లో గరిష్టంగా 22.3 డిగ్రీలు ఉండగా, కనిష్టంగా 19.2 డిగ్రీలుగా నమోదైంది. అలాగే భద్రాచలంలో గరిష్టంగా 23.6 డిగ్రీల నుండి 21.5 డిగ్రీలు, హాకింపేట్‌లో 25 డిగ్రీల నుండి 19.3 డిగ్రీలు, దుండిగల్‌లో 25.3 డిగ్రీల నుండి 20.1 డిగ్రీలు, హన్మకొండలో 21.5 డిగ్రీల నుండి 18.5 డిగ్రీలు, హైదరాబాద్‌లో 26.5 డిగ్రీల నుండి 20.4 డిగ్రీలు, ఖమ్మంలో 23.4 డ్లిగ్రీల నుండి 20 డిగ్రీలు, మహబూబ్‌నగర్లఓ 30 డిగ్రీల నుండి 20.3 డిగ్రీలు, మెదక్‌లో గరిష్టంగా 24.2 డిగ్రీలు ఉండగా, కనిష్టంగా 17.3 డిగ్రీలకు ఉష్ణోగ్రతలు చేరాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుతం రాష్ట్రంలో విద్యుత్ కొరత ఎక్కడా లేదని, పూర్తి స్థాయిలో సరఫరా చేస్తున్నట్లు విద్యుత్ వర్గాలు వెల్లడిస్తున్నాయి. తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలైన డిస్కంలు తమ సొంత వనరులు, సెంట్రల్ జనరేటింగ్ స్టేషన్ల నుండి అన్ని రంగాలకు విద్యుత్‌ను సరఫరా చేస్తున్నాయి. అయిత ఈ నెల రెండో వారంలో యాసంగి సీజనుకు సంబంధించిన నాట్లు పుంజుకుంటే వ్యవసాయ రంగంలో భారీగా విద్యుత్ వినియోగం మళ్లీ పెరిగే అవకాశం ఉంటుందిన అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో సగటు విద్యుత్ డిమాండ్ 192 మిలియన్ యూనిట్లుగా ఉంది. యాసంగి నాట్లు వేగవంతం అయితే ఇది 250 మిలియన్ యూనిట్లకు పైగా చేరుకునే అవకాశం ఉన్నట్లు లెక్కగడుతున్నాయి. వాస్తవానికి జనవరి, ఫిబ్రవరి నెలలో ఇది 300 మిలియన్ యూనిట్లను చేరుకునే వీలుందని విద్యుత్ అధికారవర్గాలు ముందస్తు అంచనాలు వేస్తున్నాయి. మొత్తం మీద ఈ నెల 11వ తేదీ నాటికి గరిష్ట డిమాండ్ 10264 మెగావాట్లకు చేరుకునే వీలుందని అంటున్నాయి.

# టెండర్ ఆఫర్ సస్పెండ్ చేసిన హైకోర్టు

### ఆయిల్‌ఫెడ్‌కు న్యాయసంకటం.. సమాఖ్య నిర్ణయాలపై రైతులు ఆగ్రహం

**అశ్వారావుపేట-ప్రభాతవార్త :** తెలంగాణ ఆయిల్‌ఫెడ్‌లో సంక్షోభం తారాస్థాయికి చేరుకుంటున్నది. పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణం కోసం సమాఖ్య పిలిచిన టెండర్‌లో "ఎల్-1" గా నిలిచిన జాఫ్రో కంపెనీకి టెండర్ ఉత్తర్వులు ఇవ్వకుండా., 22.11.2023 తేదీన అధిక ధరకు కోడ్‌చేసిన వారికి అనుకూలంగా ఇచ్చిన "ఎక్స్పెప్టెన్సీ అప్రూవల్" ని రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం "తాత్కాలికంగా సస్పెండ్" చేయడంతో ఫెడరేషన్ న్యాయసంకటంలో చిక్కుకున్నది. ఎల్-1 గా నిలిచిన వారు రూ.100కోట్ల చిల్లరకు పనులు చేస్తామంటే., ఎల్-2 లో ఉన్నవారు రూ.114 కోట్లన్నారు. తీరా టెండర్ ఓపెన్ చేశాక ఎల్-1 గా రూ.114కోట్లకు ముందుకు వచ్చినవారు "తూచ్..మేం కూడా రూ.100కోట్లే" అంటూ ప్లేటు తిప్పడంతో సమస్య మొదలయింది. ఎల్-1 కంపెనీ దీనిపై ఇంతకుముందే హైకోర్టుని ఆశ్రయించగా దశలవారీ "స్టేటస్‌కో" విధించిన సంగతి తెలిసిందే. ఐతే ఓపక్క ఈ తంతు సాగుతుండగానే 22.11.2023 తేదీన "ఎల్-2" వారు తామూ తక్కువకి చేస్తామని ఇచ్చిన ఆఫర్ లెటర్ ఆధారంగా ఆయిల్‌ఫెడ్‌వారు ఏక్సెప్టెన్సీ అప్రూవల్ ఇచ్చేశారు. దీనిపై ఎల్-1 కంపెనీ తిరిగి న్యాయస్థానాన్ని ఆశ్రయించింది.

## నా రాజకీయ ప్రస్థానంలో కొడంగల్‌కు, మల్కాజ్‌గిరికి సమప్రాధాన్యత

### మల్కాజ్‌గిరి ప్రజలకు సిఎం రేవంత్ బహిరంగ లేఖ

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** నా రాజకీయ ప్రస్థానంలో కొండగల్‌కు ఎంతటి ప్రాధాన్యత ఉందో, మల్కాజ్‌గిరికి అంతే ప్రాధాన్యత ఉంది. నన్ను దేశానికి పరిచయం చేసిన ఘనత మల్కాజ్‌గిరి ప్రజలదే. ఏ విశ్వాసంతో, ఏ అభిమానంతో నన్ను గెలిపించారో ఐదేళ్ళు మీరు ఆశించిన ప్రశ్నించే గొంతుగా ప్రజల పక్షాన రాజీలేని పోరాటం చేశాను. విస్తృత బాధ్యతల నేపథ్యంలో వ్యక్తిగతంగా కొన్నిసార్లు అనుకున్నంత సమయం ఇవ్వలేకపోయి ఉండొచ్చు.

అలాంటి సందర్భంలో నాకు పరిస్థితిని మీరు సహృదయంతో అర్థం చేసుకున్నారు. తల్లి తన బిడ్డను దేశ రక్షణ కోసం పంపినట్టు నన్ను మీరు తెలంగాణ రక్షణ కోసం గెలిపించి పంపారు. ఇన్నాళ్ళు ఆ బాధ్యతను త్రికరణశుద్ధిగా నిర్వర్తించానని భావిస్తున్నాను. మల్కాజ్‌గిరి ప్రజలకు పేరు పేరునా ప్రత్యేక ధన్యావాదాలు .ఐదేళ్ళే కాదు ఇక మీతో నా అనుబంధం నా గుండెల్లో మీ స్థానం శాశ్వతం. మల్కాజ్ గిరికి ఎప్పటికి రుణపడి ఉంటాను. నాడు మీరు పోసిన ఊపిరి నా చివరి శాస్వస వరకు తెలంగాణ ఉజ్వల భవిత కోసం తపిస్తూ ఉంటుంది అంటూ పార్లమెంట్ సభ్యత్వానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ తన లోక్‌సభ సభ్యత్వంకు రాజీనామా చేశాక మల్కాజ్‌గిరి ప్రజలకు లేఖ రాశారు.

# అడ్డాకూలి మహిళలే టార్గెట్!

వెలుగుచూసిన సైకోకిల్లర్ అరాచకాలు..

వీడిన అదృశ్యమైన మహిళ హత్య కేసు మిస్టరీ

వివరాలు వెల్లడించిన డిఎస్పీ శేఖర్‌గౌడ్



కేసు వివరాలు వెల్లడిస్తున్న డిఎస్పీ శేఖర్‌గౌడ్

**తాండూరు, డిసెంబరు 8, ప్రభాతవార్త :** అడ్డాకూలి మహిళలే టార్గెట్‌గా సైకో కిల్లర్ అరాచకాలు సృష్టించాడు. ఆధారాలు లేకుండా హత్యలు చేసేవాడు. ఎట్టకేలకు నిందితుడి అరాచకాలను తాండూరు పోలీసులు బయటపెట్టారు. గురువారం వెలుగులోకి వచ్చిన అదృశ్యమైన మహిళ హత్యకేసు మిస్టరీని పోలీసులు ఛేదించారు. హంతకున్ని అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించారు. శుక్రవారం తాండూరు డిఎస్పీ శేఖర్‌గౌడ్ కేసు వివరాలను మీడియాకు వెల్లడించారు. తాండూరు ధన్గర్‌గల్లిలో నివాసముంటున్న సర్వాబీ(42) పట్టణంలో అడ్డాకూలిగా పనిచేసేది.

నవంబరు 29న తాండూరులోని శాంత్‌మహాల్ చౌరస్తాలో అడ్డమీదికి పని నిమిత్తం వెళ్లిన ఆమె తిరిగి రాలేదు. దీంతో ఆమె భర్త మహమూద్ ఈ నెల 1న తాండూరు పోలీసులకు ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని పోలీసులు విచారణ చేపట్టారు. పోలీసులు సీసీపుటేజీని పరిశీలించగా కూలీల అడ్డామీద ఉన్న సర్వాబీ అదేరోజు ధారూర్ మండలం అల్లీపూర్‌కు చెందిన కిష్టప్ప వెంట వెళ్లినట్లు గుర్తించారు. దాంతో నిందితుడు కిష్టప్పను అదుపులోకి తీసుకొని విచారించడంతో హత్య ఘటన వెలుగులోకి వచ్చింది.

నిందితుడు కిష్టప్ప సర్వాబీని ఓ గ్రామంలో పని ఉందని చెప్పి జహీరాబాద్ వైపు వెళ్లే బస్సులో వెంట తీసుకువెళ్లాడు. అనంతరం నిందితుడు ఆమెను తట్టేపల్లి అడవిలోకి తీసువెళ్లి ఆమె చీర కొంగుతోనే హత్యచేసి ఆమె వద్ద ఉన్న చైనాలు, మొబైల్ ఫోన్, రూ.1000నగదు తీసుకొని స్వగ్రామానికి వెళ్లిపోయినట్లు నిందితుడు నేరం అంగీకరించినట్లు డిఎస్పీ వెల్లడించారు. మహిళలను హత్యచేస్తూ సైకోగా వ్యవహరిస్తున్నట్లు అనుమానం వ్యక్తం చేశారు. గతంలో వికారాబాద్ పోలీస్టేషన్ పరిధిలో మూడు, యాలాల, ధారూర్, తాండూరు పోలీస్టేషన్‌లో ఆరు హత్య కేసులు నమోదు కాగా, వీటిలో ఐదు కేసుల్లో ఆధారాలు లభ్యం కాకపోవడంతో కేసులను కొట్టివేసినట్లు వెల్లడించారు.

ఓ హత్య కేసులో 2021 నుండి 2023 వరకు జైల్లో ఉండి ఇటీవలే బయటకు వచ్చాడని తెలిపారు. ఇప్పటివరకు నిందితు డు చేసిన హత్యలకు ఎలాంటి ఆధారాలు లేనప్పటికి ఈసారి చేసిన హత్య కేసులో పక్కా ఆధారాలు సేకరించామని కేసు నమోదు చేశామని డిఎస్పీ శేఖర్‌గౌడ్ తెలిపారు.

# భవిష్యత్తులోనూ కాంగ్రెస్, సిపిఐ కలిసే ముందుకు

## ప్రజాసమస్యల కోసం ప్రజాదర్బార్ ప్రారంభించాం: మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయంలో సీపీఐ సంపూర్ణ సహకారం, మద్దతు ఉన్నదని, భవిష్యత్ కూడా తాము కిసి ముందుకెళ్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. విద్యార్థి ఉద్యమాల నుంచి తనకు కమ్యూనిస్టు పార్టీ విద్యార్థి సంఘాలతో అనుబంధం ఉన్నదని గుర్తు చేసుకున్నారు. ప్రజా సమస్యలను వింటామని, వాటిని పరిష్కరిస్తామని తెలిపారు. మంత్రిగా బాధ్యతలు తీసుకున్న నేపథ్యంలో పొన్నం ప్రభాకర్ మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కె సత్యనారాయణతోపాటు సీపీఐ నాయకులను కలిసేందుకు శుక్రవారం హైదరాబాద్‌లోని మగ్ధూమ్ భవన్‌కు వచ్చారు. సీపీఐ జాతీయ కార్యదర్శి అజీజ్ పాష, కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి, సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతోపాటు ఇతర నాయకులను కలిసి మాట్లాడారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజా సమస్యలను చెప్పుకునేందుకు ప్రతిపక్ష నేతలు కలిసేందుకు కూడా అవకాశం లేదని పొన్నం ప్రభాకర్ గుర్తు చేశారు.

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రజా సమస్యలను వినేందుకు ప్రజా దర్బార్‌ను ఏర్పాటు చేశామన్నారు. ప్రజలకు ఉన్న అడ్డుగోడలను తొలగించామని తెలిపారు. నాటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడబెట్టిన వనరులను ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం ఇద్దరు, ముగ్గురు వ్యక్తులకు అప్పగించేస్తోందని పొన్నం విమర్శించారు. 1999 సంవత్సరంలో తాను ఎన్ఎస్‌యూఐ నాయకునిగా ఉన్న సమయంలో ఏఐఎస్ఎఫ్‌తో కలిపి పనిచేశామని.. అనేక సమస్యలపై కలిసి ఉద్యమించామని గుర్తు చేసుకున్నారు. ఎమ్మెల్యే సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ విజయంతో రాష్ట్రంలో ప్రజాస్వామిక పునాది పడిందన్నారు.

కమ్యూనిస్టులు, కాంగ్రెస్ కలిసి ముందుకెళ్తామన్నారు. కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ప్రజల ఆవలు, ఆశయాలను వమ్ము చేయకుండా కాపాడుకోవాలని సూచించారు. శాసనసభలో అన్ని కమ్యూనిస్టు పార్టీల తరపున, పీడిత, బాధిత అన్ని వర్గాల ప్రజల పక్షాన తాను నిర్మాణాత్మక సమకారాన్ని అందిస్తామని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి మరింత గట్టిగా అడుగుతామని, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాలని తెలిపారు. హుస్నాబాద్ కమ్యూనిస్టు పార్టీ బలంగా ఉన్నదని, తమ పార్టీ మద్ధతుతో పొన్నం ప్రభాకర్ విజయం సాధించారన్నారు. పొన్నం ప్రభాకర్‌లో పోరాటస్ఫూర్తి ఉన్నదన్నారు.

# దివ్యాంగులకు ఫ్రీ బస్ సౌకర్యం కల్పించాలి

### ఆ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వాసుదేవరెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం మహిళలకు అమలు చేస్తున్న ఫ్రీ బస్ సౌకర్యాన్ని దివ్యాంగులకు కూడా వర్తింప చేయాలని రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ కె వాసుదేవరెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటనలో ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఫ్రీ బస్ సౌకర్యాన్ని అమలు చేయడాన్ని తాము అహ్వానిస్తున్నామన్నారు. అయితే ఇదే సమయంలో వెనుకబడిన వికలాంగులను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు కేసీఆర్ ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేనివిధంగా 4,016 రూపాయల పెన్షన్‌తోపాటు, పలు కార్యక్రమాలు అమలు చేసిందపి చెప్పారు. రాష్ట్రంలో 6 లక్షల మంది దివ్యాంగుల పెన్షన్ లబ్ధిదారులు ఉన్నారని, వీరికి ఇప్పటికే 50 శాతం రాయితీతో బస్ పాస్ సౌకర్యం ఉందని తెలిపారు. వీరికి ఉచితంగా బస్ సౌకర్యం కల్పించినట్లయితే మరింత ఎదుగుదలకు అవకాశం ఉంటుదని తెలిపారు. ఎన్నికల మేనిఫేస్టోలో మహిళలతో పాటు, దివ్యాంగులకు ఫ్రీ బస్ సౌకర్యాన్ని కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు.

# కాళేశ్వరం ప్రాజెక్టుకు సిడబ్ల్యుసి అనుమతి లేదు

### కెసిఆర్ కమీషన్ కక్కుర్తితో ఆరు లక్షల కోట్లు చేశారు: కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్టుకు సిడబ్ల్యుసి అనుమతి లేదని ఈ ప్రాజెక్టు నిర్మాణం వల్ల కోటి ఇరువై లక్షల రూపాయల వరకు ఆర్థిక భారం పడిందని మేడిగడ్డ ప్రాజెక్టు అక్రమాలపై విచారణ జరపాలని ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ తుమ్మడిహట్టి వద్ద బ్యారేజి నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుతో ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేయడంతో నిజమైన తెలంగాణ వచ్చిందని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వ పాలన సమైక్యాంధ పాలన కంటే అధ్వాన్నంగా ఉండేదని ఆరోపించారు. నీళ్ళు నిధులు నియామకాల పేరిట ఉద్యమించి సంపాదించిన రాష్ట్రంలో గత దశాబ్దకాలంలో అనే లక్ష్యాలను సాధించలేక చతికిలపడేలా చేశారని దుయ్యబట్టారు. ఇంతకాలం కొనసాగిన నియం తృత్వ పాలనకు ప్రజలు కోరుకున్న మార్పే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటన్నారు. నాడు తెలంగాణ ఏర్పాటు సమయంలో అరవై వేల కోట్లు అప్పులు ఉంటే నేడు కెసిఆర్ కమీషన్ల కక్కుర్తికి రూ.6లక్షల కోట్లకు దాటిందని దుయ్యబట్టారు. ప్రాజెక్టుల రీడిజైనింగ్ పేరిట రూ.38వేల కోట్లకు జరగాల్సిన చేవెళ్ల ప్రాణహిత ప్రాజెక్టుకు కోటి ఇరువై లక్షల రూపాయల వరకు ఆర్థిక భారం పడేలా కాళేశ్వరం నిర్మించారు. మనం కోరుకున్న తెలంగాణ ఇదా అనే రీతిలో బాధ కలిగించేలా కేసిఆర్ కుటుంబం పాలించిందనిఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మేడిగడ్డ కుంగిపోవడానికి సాంకేతిక లోపం నిర్మాణలోపం కేంద్ర డ్యామ్ సేఫ్టీ అథారిటి నిపుణుల బృందం కూడా చెప్పారు. సాంకేతిక అను మతులు కూడా సరిగా తీసుకోలేదు. కాళేశ్వరంపై జ్యుడిషల్ విచారణ చేయాలని ఆయన కోరారు. సిట్టింగ్ జడ్జీతో విచారణ జరపాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## నేడు గాంధీభవన్‌లో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్‌రెడ్డి శనివారం గాంధీభవన్‌లో జరిగే సోనియాగాంధీ జన్మదిన వేడు కలకు హాజరుకానున్నారు. ఉదయం 9 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోపాటు డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టీ విక్రమార్క సీనియర్ నాయకకులు హాజరవుతారు. తెలంగాణ ప్రదాత సోనియాగాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు.



సమావేశంలో మాట్లాడుతున్న బాలరాజ్‌గౌడ్, వెంకన్నగౌడ్, విజయ్‌కుమార్‌గౌడ్ తదితరులు

# నూతన ప్రభుత్వం గీత కార్మికుల సమస్యలపై దృష్టి సారించాలి

### రాష్ట్ర గౌడ కల్లు గీత సంఘాల సమన్వయ కమిటీ

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం గౌడకులస్తులు, గీతకార్మికుల సమస్యలపై దృష్టి సారించాలని తెలంగాణ గౌడ కల్లు గీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగౌని బాలరాజుగౌడ్, అన్నారు. ఈ మేరకు శుక్రవారం కన్వీనర్ అయిలి వెంకన్నగౌడ్, వర్కింగ్ చైర్మన్ ఎలికట్టె విజయ్‌కుమార్‌గౌడ్ తదితరులతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, నూతన ప్రభుత్వానికి అభినంద నలు తెలిపారు.

గత పది సంవత్సరాల్లో కల్లు గీత వృత్తికి రక్షణ కరువైందని అనేక మార్లు ముఖ్యమంత్రిని స్వయంగా కలిసి గౌడ్‌ల సమస్యలపై వినతిపత్రం సమర్పించడానికి ప్రయ త్నించినా అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వకుండా దాటవేశారన్నారు. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గౌడ కల్లు గీత సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్నగౌడల సమస్య లను నూతన ప్రభుత్వం పరిష్కరించేందుకు కృషి చేయూలన్నారు. రోజురోజుకు తరుగుతున్న వృత్తిని ఆధునీకరించాలని వారు కోరారు. కల్లుగీత వృత్తిదారులకు ఐదువేల పెన్షన్, కల్లుగీత కార్పొరేషన్‌కు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి గౌడ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని, ప్రమాదంలో మరణించిన, తీవ్ర గాయాలపాలైన గీత వృత్తిదారులకు పది లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, ప్రమాదాల నివారణకు సేఫ్టీపరికరాలు అందజేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# నేటి నుంచి సమావేశాలు.. అసెంబ్లీ వద్ద భారీ భద్రత

### శాసనసభ పరిసరాల్లో ట్రాఫిక్ ఆంక్షలు

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో కొత్త సర్కారు ఏర్పాటయ్యాక తొలిసారిగా శనివారం నుంచి మూడు రోజుల పాటు జ రగనున్న అసెంబ్లీ సమావేశాలకు పోలీసు శాఖ భారీ భద్రత ఏర్పాటు చేసింది.

ఈ సమావేశాల్లో మొదట సిఎంగా బాధ్యతలు చేబట్టిన రేవంత్ రెడ్డి, ఆయన కేబినెట్‌లోని మంత్రులతో పాటు కేవలం అసెంబ్లీకి ఎంపికైన సభ్యుల ప్రమాణ స్వీకారంతో పాటు స్పీకర్ ఎన్నిక, గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే కార్యక్రమం వుంటుంది. మొదటి రోజున సభ్యుల ప్రమాణ స్వీకారం, స్పీకర్ ఎన్నిక, ఆ తరువాత రెండు రోజులు అధికార, ప్రతిపక్ష పార్టీల ప్రసంగాలు వుంటాయి. కాగా అసెంబ్లీ సమావేశాల కోసం పోలీసు శాఖ భారీ భద్రత చేట్టింది. అసెంబ్లీ బయట బారికేడ్లను ఏర్పాటు చేయసాగారు. అసెంబ్లీ లోపలికి ఎవరెవరు ఏ ఏ గేట్ల నుంచి వెళ్లాలనే దానిపై ఇ ప్పటికే పోలీసు అధికారులు బోర్డులు ఏర్పాటు చేశారు. అసెంబ్లీ సమావేశాలకు భద్రతా ఏర్పాట్లను సిటీ కొత్వాల్ సందీప్ శాండిల్యా సహా ఇతర ఉన్నతాధికారులు దగ్గరుండి పర్యవేక్షించసాగారు. సమావేశాల సమయంలో ఎవరు ధర్నాలు చేయడం లేదా, శాసనసభ వద్దకు దూసుకురాకుండా చూసేందుకు సాయుధ బలగాలను రంగంలో దించారు. ఇదే సమయంలో అసెంబ్లీ సమావేశాల సందర్భంగా పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్ ఆంక్షలు కూడా విధించారు.

## రేవంత్‌రెడ్డి, భట్టి, మంత్రులకు డికె అరుణ శుభాకాంక్షలు

### ఎన్నికల హామీలు నిలబెట్టుకుంటారని ఆకాంక్ష

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన సిఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు, మంత్రులకు బిజెపి నాయకురాలు డికె అరుణ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీల అమలుదిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు.

కార్గిల్ యుద్ధం జ్ఞాపకార్థం లడఖ్ నుంచి కన్యాకుమారి వరకు

# హైదరాబాద్ బృందం సైకిల్‌యాత్ర

**హైదరాబాద్ (చార్మినార్), డిసెంబరు 8, ప్రభాతవార్త:** సైక్లింగ్ వినియోగాన్ని ప్రోత్సహిం చాలనే ఉద్దేశ్యంతో నగరానికి చెందిన 13 మంది రైడర్స్ సైక్లింగ్ బృందం లడక్ నుంచి కన్యా కుమారి వరకు ఎంతో సాహసోపేతమైన సైకిల్ యాత్రను ప్రారంభించింది. లడక్ కార్గ్ గల్ యుద్ధం జరిగి ఇరవై ఐదు సంవత్సరాలు పూర్తియిన సందర్భంగా యుద్ధం జ్ఞాపకార్ధంగా హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాలకు చెందిన 13 మంది రైడర్ స్ నవంబరు నెల 21వ తేదీన లడక్ నుంచి సైకిల్ యాత్రను ప్రారంభించారు. శు క్రవారం ఉదయానికి ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూల్‌కు యాత్ర చేరుకుంది. లడఖ్ నుంచి కన్యాకుమారి వరకు 3800 కిలోమీటర్లు వరకు ప్రయాణం చేయవలసి ఉండగా ఇప్పటివరకు 2700 కిలో మీటర్లు సైక్లిస్టులు పూర్తి చేశారు. డిసెం బరు నెల 14వ తేదీ నాటికి ఈ సాహసోపేతమైన యాత్ర కన్యా కుమారికి చేరుకుంటుందని పాతబస్తీ ఘాన్సీ బజార్‌కు చెందిన సైక్లిస్ట్ భావేష్ తాహెల్ తెలిపారు. ఈ యాత్రలో హైదరాబాద్ సైక్లిస్ట్ బృందం కెప్టెన్ రవీందర్ రెడ్డి, డాక్టర్ కె.నాగరాజు, బావేష్ తాహెల్, రాహుల్ కసానా, ప్రవీణ్ గోయల్, మోహిత్ అగర్వాల్, ప్రదీప్, సురేష్‌బాబు, రవి, సంతోష్, సోమశేఖర్, రేఖా సోలంకి, వెన్నెల సైక్లిస్ట్ యాత్రలో ఉన్నారు.



యాత్రలో పాల్గొన్న సైక్లిస్టులు

# రాష్ట్రంలో 6.3 లక్షల ఎకరాల్లో యాసంగి

## పలు జిల్లాల్లో ప్రారంభం కాని సాగు

## ముందుకు సాగని వరి నాట్లు

## సర్కార్‌కు నివేదిక సమర్పించిన వ్యవసాయ శాఖ

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త :** తెలంగాణలో ప్రస్తుత యాసంగి సీజను ప్రారంభమై దాదాపు నెల రోజులు అయినా వివిధ పంటల సాగు ఇంకా ఆశాజనకంగా సాగడం లేదు. ఇప్పటి వరకూ 10.99 శాతం మాత్రమే యాసంగి సాగైంది. రాష్ట్రంలోని 7 జిల్లాల్లో అసలు యాసంగి సాగే ప్రారంభం కాలేదు. ఈ మేరకు రాష్ట్ర సర్కార్‌కు తాజాగా వ్యవసాయ శాఖ నివేదిక సమర్పించింది.

రాష్ట్ర వ్యాప్తంగా యాసంగి సాధారణ విస్తీర్ణం 54,93,444 ఎకరాలు కాగా, ఇప్పటి వరకూ 6,03,848 ఎకరాల్లో వివిధ పంటలు సాగయ్యాయి. గత ఏడాది ఇదే సమయానికి 6,03,038 ఎకరాల్లో సాగు జరిగింది. ప్రస్తుత యాసంగి సీజనులో సాగైన పంటల్లో వరి, కంది, మినుము తదితర అహారధాన్యాలకు సంబంధించి 3,97,115 ఎకరాల్లోను, ఆయిల్ పంటల సాగు 1,65,850 ఎకరాల్లో సాగయ్యాయి.

అలాగే అత్యధికంగా నాగర్‌కర్నూల్ జిల్లాలో యాసంగి అత్యధికంగా సాగైంది. కాగా ఈ యాసంగి సీజనులో వివిధ సాగు నీటి ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, చెరువులు, కుంటలలో నీటి లభ్యత, విద్యుత్ సరఫరాను పరిగణలోకి తీసుకుని రాష్ట్ర వ్యాప్తంగా 80 లక్షల ఎకరాల్లో వివిధ పంటలను సాగు చేయాలని లక్ష్యంతో వ్యవసాయ శాఖ ప్రణాళికలు వేసింది.

గత యాసంగి సీజనులో రాష్ట్ర వ్యాప్తంగా 74 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు పండించారు. దీని కంటే రానున్న యాసంగి సీజనులో అదనంగా మరో 6 లక్షల ఎకరాల్లో మొత్తంగా 80 లక్షల ఎకరాల్లో పంటలను సాగు చేయాలని నిర్ణయించింది. అయితే ఈ యాసంగిలో పంటల సాగు ఇంకా జోరందుకోలేదు. వరి నాట్లు అయితే ఇంకా ప్రారంభం కాలేదనే చెప్పవచ్చు.

రాష్ట్ర వ్యాప్తంగా ఇంత వరకూ 0.48 శాతం మేర 19,613 ఎకరాల్లో మాత్రమే వరి నాట్లు పడ్డాయి. అయితే శెనగలు, మొక్కజొన్న, వేరుశెనగ మాత్రం అన్ని పంటల కంటే అధికంగా సాగయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా 1,42,004 ఎకరాల్లో మొక్కజొన్న, 1,94,943 ఎకరాల్లో శెనగలు, 1,55,850 ఎకరాల్లో వేరుశెనగ పంటలు సాగయ్యాయి.

కాగా రాష్ట్రంలోనే అన్ని జిల్లాల్లో కెల్లా నాగర్‌కర్నూల్‌లో యాసంగి సాగు అత్యధికంగా నమోదు కాగా, 7 జిల్లాల్లో ఇంకా ప్రారంభమే కాకపోవడం విశేషం.

నాగర్‌కర్నూల్ జిల్లాలో ఇప్పటి వరకూ 40.40 శాతం మేర 1,00,675 ఎకరాల్లో వివిధ పంటలను రైతులు సాగు చేశారు. అలాగే ఆదిలాబాద్ జిల్లాలో 67,866 ఎకరాలు, నిర్మల్‌లో 82,170 ఎకరాలు, నిజామాబాద్‌లో 81,233 ఎకరాలు, కామారెడ్డిలో 82,510 ఎకరాలు, వనపర్తి జిల్లాలో 24,797 ఎకరాల్లో వివిధ పంటలను సాగు చేశారు. అయితే రాష్ట్రంలోని భువనగిరి, సూర్యాపేట్, భూపాలపల్లి, జనగామ, సిరిసిల్లా, మెదక్, పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లో యాసంగి సాగు ఇంకా ప్రారంభమే కాలేదు.




## అయోధ్య నుంచి

# భద్రాద్రి రామయ్య సన్నిధికి చేరిన తలంబ్రాలు

**భద్రాచలం, ప్రభాతవార్త:** విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో అయోధ్య నుంచి వచ్చిన తలంబ్రాలతో శుక్రవారం భద్రాచలంలో శోభాయాత్ర నిర్వహించారు. వీరికి భద్రాచలం బీజేపీ నాయకులు స్వాగతం పలికారు. భద్రాద్రి రామయ్య సన్నిధిలో తలంబ్రాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి హిందువుకు అయోధ్య తలంబ్రాలు చేరాలనే యజ్ఞంలో భాగంగా విశ్వహిందూ పరిషత్ వారు తలంబ్రాలను త్వరలో పంపిణీ చేయనున్నారు. ఈ శోభాయాత్రలో జిల్లా సంఘటనా కార్యదర్శి గడదేశి వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి గంగాధరి సీత, అర్చకపు రోహిత్, ప్రాంత సహ ప్రముఖ్ ఓరుగంటి సురేష్, కాకరాల శ్రీనివాస్ శర్మ, పవన్ కుమార్, కోలాటం పుల్లారెడ్డి, భద్రాచలం నగర కార్యదర్శి సిద్దార్థ, తిరుపతిరావు, భజరంగ్ దళ్ నుండి జల్లి వెంకట్, నాగేశ్వరరావు, రామాన్జి, పిచ్చయ్య నాయుడు, శరత్, అరవ ప్రసాద్, ఆశ్రిత్‌లు ఉండగా వారికి స్వాగతం పలికిన వారిలో బీజేపీ పార్టీ నుండి బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మ, భద్రాచలం నియోజకవర్గ కన్వీనర్ త్రినాధ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రం రాజు బెహరా, జిల్లా కార్యదర్శి నిడదవోలు నాగబాబు, మండల అధ్యక్షులు ములిశెట్టి రామ్మోహన్ రావు, మండల ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన వెంకన్న, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు దేవరపల్లి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు ఆవుల సుబ్బారావు, మండల ప్రధాన కార్యదర్శి ట్రిపుల్ ఎక్స్ చక్రవర్తి, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు పేరం ఉపేందర్, కుంజా సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి ఉదయం పార్టీ ఎమ్మెల్యేలతో కిషన్‌రెడ్డి భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 8:** బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి... రాష్ట్ర బిజెపి ఎమ్మెల్యేలతో శనివారం ఉదయం భేటీ కానున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి నుంచి ఎనిమిది మంది ఎమ్మెల్యేలుగా గెలుపొందారు. శనివారం ఉదయం ఏడున్నర గంటలకు బిజెపి కార్యాలయంలో వీరితో కిషన్‌రెడ్డి సమావేశమవుతున్నారు. అనంతరం ఎమ్మెల్యేలు అందరూ భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకోనున్నారు. కాగా, బిజెపి ఎమ్మెల్యేలు శనివారం నాటి అసెంబ్లీ సమావేశాలకు గైర్హాజరయ్యే అవకాశాలు ఉన్నాయి. ప్రొటెం స్పీకర్‌గా అక్బరుద్దీన్ ఓవైసి వ్యవహరించనున్న నేపథ్యంలో బిజెపి ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారానికి దూరంగా ఉండనున్నారు. ఇప్పటికే గోషామహల్ నుంచి గెలిచిన రాజాసింగ్ ఈ మేరకు ప్రకటన చేశారు.

# గిరిజన 'వర్సిటీ బిల్లుకు లోక్‌సభ ఆమోదం

## రాష్ట్ర ప్రభుత్వ జాప్యంతోనే ఏర్పాటులో ఆలస్యం

## ఇందులో గిరిజనేతరులూ చదువుకోచ్చు: స్పష్టం చేసిన కేంద్రం

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం-2014లో ఇచ్చిన మామీ మేరకు కేంద్ర ప్రభుత్వం తెలంగాణలో ఏర్పాటు చేయతలపెట్టిన గిరిజన యూనివర్సిటీకి లోక్‌సభ ఆమోదం తెలిపింది. సమక్క, సారక్క గిరిజన విశ్వవిద్యాలయ బిల్లుకు లోక్‌సభలో శుక్రవారం సభ్యులు ఆమోదం తెలిపారు. ఈ మేరకు కేంద్ర విశ్వవిద్యాలయాల జాబితాలో తెలంగాణ గిరిజన విశ్వవిద్యాలయం పేరును సమ్మక్క, సారక్కగా చేరుస్తూ కేంద్రం ప్రవేశపెట్టిన కేంద్రీయ విశ్వవిద్యాలయాల సవరణ చట్టం బిల్లుపై రెండు రోజుల పాటు చర్చలు జరిగాయి. అనంతరం కేంద్ర విశ్వవిద్యాలయాల జాబితాలో సమ్మక్క, సారక్క గిరిజన యూనివర్సిటీ పేరును చేరుస్తూ తెచ్చిన సవరణ చట్ట బిల్లుపై లోక్‌సభలో మూజువానీ ఓటుతో పచ్చ జెండా ఊపారు. ఈ సందర్భంగా ఈ గిరిజన విశ్వవిద్యాలయంలో గిరిజనేతర విద్యార్థులు సైతం చదువుకోవచ్చని కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ స్పష్టం చేశారు. గిరిజనుల అభ్యున్నతికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఇందులో భాగంగానే తెలంగాణలో సమ్మక్క, సారక్క యూనివర్సిటీని నెలకొల్పుతున్నామని చెప్పారు.

సమ్మక్క, సారక్క పేరిట తెలంగాణలోని మేడారంలో జరిగే అతి పెద్ద గిరజన జాతరకు తెలంగాణ నుండే కాకుండా, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, ఝార్ఖండ్, ఛత్తీస్‌గఢన తదితర రాష్ట్రాలకు చెందిన గిరిజనులు హాజరవుతారని తెలిపారు. అందుకే ఆ ఉత్సవం జరిగే ములుగు జిల్లాలో గిరిజన యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు.

తెలంగాణ సర్కార్ స్థలం కేటాయించకపోవడంలో జాప్యం చేయడం వల్లనే యూనివర్సిటీ ఏర్పాటు ఆలస్యమైందని తేల్చి చెప్పారు. కేంద్ర ప్రభుత్వం వెంటపడటంతో చివరకు తెలంగాణ ప్రభుత్వం ఎట్టకేలకు స్థలం కేటాయించిందని పేర్కొన్నారు. దీన్ని దాదాపు 900 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేస్తున్నామన్నారు.

గతంలో మధ్యప్రదేశ్‌లో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటైందని, తర్వాత ప్రధానమంత్రి మోదీ నేతృత్వంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఒక్కోటి చొప్పున ఏర్పాటు చేసే అవకాశం లభించిందని వివరించారు. గిరిజన విశ్వవిద్యాలయాలు కేవలం సంబంధిత వర్గాల విద్యార్థులకే పరిమితం కాదని, అందులో ఇతర విద్యార్థులూ చదువుకోవచ్చున్నారు. రాజ్యాంగ పరంగా గిరిజన విద్యార్థులకు ఈ యూనివర్సిటీల్లో రిజర్వేషన్లు అమలవుతాయని స్పష్టం చేశారు.

# టిఎస్‌ఆర్టీసిపై సిఎం రేవంత్ ఉన్నత స్థాయి సమీక్ష

## ప్రస్తుత పరిస్థితి, ఆదాయ వ్యయాలపై ఆరా

## మహిళలకు ఆర్టీసి ఉచిత ప్రయాణంపై వ్యయాన్ని వివరించిన అధికారులు

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ)పై సీఎం రేవంత్‌రెడ్డి ఆ శాఖ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. తెలంగాణ సచివాలయంలో జరిగిన ఈ సమావేశానికి ఆర్టీసీ ఎండి, విసి సజ్జనార్‌తో పాటు సంస్థకు చెందిన ఇడి మునిశేఖర్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో భాగంగా అధికారంలోకి వస్తే తెలంగాణలో అమలు చేయనున్నట్లు ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో మహిళలకు ఉచిత ప్రయాణం కూడా ఒకటి. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో ఈ పథకాన్ని అమలు చేయడానికి ఈడీ మునిశేఖర్ నేతృత్వంలోని అధికారుల బృందం ఈ పథకం ఇప్పటికే అమలులో ఉన్న కర్ణాటకకు వెళ్లి అధ్యయనం చేసింది. ఈ పథకం అమలు తీరు, సంస్థ ఆదాయంపై ప్రభావం, ప్రభుత్వం నుంచి అందే ఆర్థిక సహాయం తదితర వివరాలను అక్కడి అధికారులతో చర్చించి ప్రాథమిక వివరాలను సంస్థ ఎండి సజ్జన్నార్‌కు సమర్పించారు.

ఈ నేపథ్యంలో ప్రస్తుత ఆర్టీసీ పరిస్థితి, ఆదాయ వ్యయాలతో పాటు సంస్థకు ఉన్న ఆదాయ వనరులపై సీఎం ఈ సందర్భంగా ఆరా తీసినట్లు సమాచారం. ఈ సందర్భంగా తెలంగాణ ఆర్టీసీ ప్రతీ రోజు రాష్ట్రవ్యాప్తంగా 12 నుంచి 13 లక్షల కి.మీ.ల మేర బస్సులను నడుపుతోందనీ, సగటున సంస్థకు రోజుకు రూ.14 కోట్ల రాబడి సమకూరుతోందని ఉన్నతాధికారులు వెల్లడించినట్లు సమాచారం.

మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిన పక్షంలో సంస్థకు రావాల్సిన ఆదాయం సుమారుగా రూ.కోట్ల వరకు తగ్గుతుందనీ, ఇక సిటీ సర్వీస్‌ల ద్వారా రోజుకి మరో రూ.50 లక్షల మేర రాబడి తగ్గుతుందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఆర్టీసీ బస్సు ప్రయాణికుల్లో దాదాపు 40 శాతం మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్నారనీ, వీరికి ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తే సంస్థకు రావాల్సిన ఆదాయం సుమారు రూ.4 కోట్ల మేర తగ్గుతుందని సీఎం రేవంత్ రెడ్డికి వివరించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం అమలు ద్వారా ఆర్టీసీకి సంవత్సరానికి రూ.2200 కోట్లు ఖర్చవుతుందని సీనియర్ అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమం కేవలం పల్లె వెలుగుకే పరిమితమైనే ఏడాదికి రూ.750 కోట్లు మాత్రమే వ్యయం అవుతుందని ఆర్టీసీ అధికారులు సీఎం రేవంత్ రెడ్డికి వివరించినట్లు తెలిసింది.

# సింగరేణిలో స్పేర్‌పార్ట్స్ దందాలు?

## రూ.లక్షల విలువైన విడిభాగాల అక్రమ రవాణా!

## ఓపెన్ కాస్ట్ గనులే కేంద్రంగా జరుగుతున్న వైనం

## నిద్రపోతున్న నిఘా విభాగం




**గోదావరిఖని, ప్రభాతవార్త :** సింగరేణి కాలరీస్ సంస్థలో విడిభాగాలు (స్పేర్ పార్ట్స్) అక్రమ రవాణా దర్జాగా జరుగుతుందన్న ఆరోపణలు ఉన్నాయి. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కొనసాగుతున్న భారీ వాహనాల మరమ్మతుల పేరుతో ఓపెన్ కాస్ట్ గనులలో ఈ అక్రమాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. చాలా కాలంగా కొనసాగుతున్న ఈ అక్రమ దందాలు రాచబాటలోనే కొనసాగుతున్నట్లు పలువురు మెకానికల్ సిబ్బంది బహిరంగంగా చెప్పుకుంటున్నారు. సింగరేణి సంస్థలోని ఓపెన్ కాస్ట్ గనులలో భారీ వాహనాలు సంవత్సరాల గ్యారెంటీ ఒప్పందంతో కోట్లాది రూపాయలు వెచ్చించి యాజమాన్యం కొనుగోలు చేస్తోంది. సదరు వాహనాలు కంపెనీ ఇంజనీరింగ్ అధికారుల ఆధ్వర్యంలో ఈ వాహనాల మరమ్మతులు జరుగుతాయి. అయితే ఈ వాహనాల రిపేర్ పనులకు తప్పకుండా కొన్ని విడిభాగాలు అవసరం ఉంటుంది. ఈ విడిభాగాలు మార్చే సమయంలో అత్యంత విలువైన ఆయా వాహనాల నుంచి ఒరిజినల్ విడిభాగాలను మార్పులు చేసి ఆ స్థానంలో చవకగా అతి తక్కువ ధరకు ఢిల్లీ లాంటి ప్రాంతాల నుంచి తెప్పించి ఒరిజినల్ విడిభాగాలను మార్చి ఆ వాహనాలకు తక్కువ సామర్థ్యం కలిగిన విడిభాగాలను తీసుకొని బయటకు పంపిస్తున్నట్లు తెలుస్తుంది. ఈ అక్రమ దందాలలో కంపెనీ అధికారులను మచ్చిక చేసుకొని అక్రమ వ్యాపారులు భారీగా కోట్లాది రూపాయలు కంపెనీ ఆదాయానికి గండికొడుతున్నట్లు ఇక్కడి కార్మికులు చెప్పుకుంటున్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే సింగరేణి సంస్థ నుంచి లక్షల రూపాయల విలువైన విడి భాగాలను మార్చి వాటి స్థానంలో అతి తక్కువ ధరలకు లభించే నాసిరకం విడిభాగాలను అక్కడ ఏర్పాటు చేస్తారు. ఈ రెండవ రకమైన విడిభాగాలు కూడా ఒరిజినల్ విడిభాగాలను పోలి ఉండటం గమనార్హం. అయితే ఈ అక్రమ దందాలు నడుస్తున్న విషయం ఆయా గని ఉన్నత స్థాయి అధికారులకు తెలిసి జరుగుతున్నాయని ఇక్కడి కార్మికుల అభిప్రాయం. అధికారులకు కూడా పెద్ద ఎత్తున ముడుపుల చెల్లింపులతో ఈ అక్రమ రవాణా కొనసగుతున్నదని ఆరోపణలు బలంగా వస్తున్నాయి.

రామగుండం ప్రాంతంలో సింగరేణి సంస్థకు ప్రస్తుత మూడు ఓపెన్‌కాస్ట్ గనులు కొనసాగుతున్నాయి. ఈ గనులకు విడిభాగాలను ఎన్టీపీసీ ఏరియాకు చెందిన ఒక పెద్ద వ్యాపారి చాలా కాలం నుంచి కొనసాగుతున్నట్లు వదంతులు ఉన్నాయి. సదరు వ్యాపారి ప్రస్తుతం అతి పెద్ద సేటుగా వర్ధిల్లుతున్నట్లు తెలుస్తుంది. ఆ తెలివైన వ్యాపారి గతంలో ఉన్న వ్యాపారాలు కూడా అనేక రంగాలకు విస్తరించినట్లు కనిపిస్తుంది. పెద్ద పెద్ద లాడ్జిలు నిర్మాణం చేయడంతోపాటు తాజాగా రియల్ ఎస్టేట్ వ్యాపారంలో రంగ ప్రవేశం చేసినట్లు తెలుస్తోంది. మరి కొంత మంది వ్యాపారులతో ఇతర వ్యాపారాలు కొనసాగుతున్నట్లు తెలుస్తుంది. ఈ బడా వ్యాపారికి కొంత మంది ప్రముఖ రాజకీయ పార్టీల నాయకులతో సత్సంబంధాలు ఉన్నట్లు సమాచారం. అంతటితో ఆగకుండా ఇతర రాజకీయ పార్టీలనాయకులతో సంబంధాలు ఏర్పాటు చేసుకునే పనిలో ఉన్నారని, అతనికి అలాంటి జంప్ జిలానీలతో కూడా సత్సంబంధాలు కలిగి ఉన్నట్లు తెలుస్తుంది. నూతన రాజకీయాలలో ఏరకంగా ప్రవేశిస్తాడని పలువురు అత్యంత ఆసక్తిగా పరిశీలిస్తున్నారు.

# నేడు ఉదయం 9 గంటలకు బిఆర్‌ఎస్‌ఎల్పీ భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 8:** శనివారం నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం 9 గంటలకు బిఆర్‌ఎస్‌ఎల్పీ భేటీ జరగనుంది. తెలంగాణ భవన్‌లో జరగనున్న ఈ భేటీకి బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలందరూ హాజరు కానున్నారు. తాజాగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్‌ఎస్ పార్టీ 39 స్థానాలను గెలుపొందిన సంగతి తెలిసిందే.

# సివిల్ జడ్జి పోస్టుల ఫలితాలు విడుదల

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త :** నెలరోజుల క్రితం నిర్వహించిన సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్ ) పోస్టుల ఫలితాలను హైకోర్టు విడుదల చేసింది. ఖాళీగా ఉన్న 8 పోస్టుల ఫలితాలు విడుదల చేస్తూ హైకోర్టు రిజిస్ట్రార్ (జ్యూడీషియల్ - ఎఫ్ ఎసి ) శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా ఈ పోస్టులు భర్తీ చేస్తున్నారు.

# మణిపూర్ బాధిత విద్యార్థులకు ఆపన్నహస్తం

## ఇబ్బందులు ఎదురైతే సంప్రదించండి: న్యాయసేవల సంస్థ

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఉన్న మణిపూర్ రాష్ట్రానికి చెందిన విద్యార్థులను ఆదుకునేందుకు తెలంగాణ రాష్ట్ర న్యాయసేవల సంస్థ (తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటి ) ముందుకు వచ్చింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సంస్థ ఈ నిర్ణయం తీసుకుంది. మణిపూర్ హింసలో ఇళ్లు ,ఆస్తులు కోల్పోయిన వారి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు రాష్ట్రంలో భద్రతాపరంగా, విద్య, నివాసం ఇతర ఇబ్బందులు ఎదురైతే హైకోర్టు ఆవరణలో ఉన్న సభ్య కార్యదర్శి ,తెలంగాణ లీగల్ సర్వీసెస్ అథారిటి కార్యాలయం, న్యాయసదన్‌ను సంప్రదించాలని మెంబర్ సెక్రెటరీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంకా అదనపు సమాచారం కోసం 040 2344 7625 లేదా మొబైల్ నంబర్ 9440621436 ను సంప్రదించాలని, సంస్థ ఈ మెయిల్ ద్వారా కూడా సమాచారం తెలుసుకోవచ్చని కోరారు.

# వణికిస్తున్న చలిపులి

≫బోధన్, ఆదిలాబాద్ తదితర జిల్లాల్లో దట్టమైన పొగ మంచు కమ్మేస్తోంది. రాష్ట్రంలో తుపాను ప్రభావంతోనే వాతావరణంలో మార్పులు వస్తున్నాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. ప్రధానంగా మధ్యాహ్న సమయంలో వాతావరణం పూర్తి భిన్నంగా ఉంటోంది. సాధారణం కన్నా తక్కువ స్థాయికి ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. దీంతో పగటి పూటే చలి తీవ్రత వణుకు పుట్టిస్తోంది. రహదార్లపై దట్టమైన మంచు అలుముకోవడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. ఆదిలాబాద్ జిల్లాలో విపరీతమైన మంచు కురుస్తుండటంతో పరిసర ప్రాంతాలన్నీ ఊటీ వాతావరణాన్ని తలపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే మధ్యాహ్న సమయంలో హన్మకొండ జిల్లాలో 7.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవడం విశేషం. అలాగే రాష్ట్రంలోని మెదక్ జిల్లాలో 7.5 డిగ్రీలు, రామగుండంలో 5.6 డిగ్రీలు, నిజామాబాద్ జిల్లాలో మధ్యాహ్నం పూట ఉష్ణోగ్రతలు 7 డిగ్రీలకు పడిపోయాయి. మరోవైపు రాష్ట్రంలో రాత్రి పూట సైతం సాధారణం కన్నా అధిక ఉష్ణోగ్రతలు రికార్డవుతున్నాయి. ఆదిలాబాద్‌లో ఈ నెల మొదటి వారంలో రాత్రి పూట దాదాపు 12.1 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు కావాల్సి ఉండగా, బుధవారం రాత్రి నుండి ఇప్పటి వరకూ 7.1 డిగ్రీల ఉష్ణోగ్రత అదనంగా నమోదవడంతో 19.2 డిగ్రీలకు చేరుకుంది. పటాన్‌చెర్వులో 12.3 డిగ్రీలు నమోదు కావాల్సి ఉండగా, 19.2 డిగ్రీలు నమోదైంది. ఇక హైదరాబాద్, రాజేంద్రనగర్, దుండిగల్, రామగుండం, హయత్‌నగర్, భద్రాచలంలోనూ 5.9 డిగ్రీల నుండి 4.8 డిగ్రీల మధ్య అదనంగా ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి.

# ప్రోటెం స్పీకర్‌గా అక్బరుద్దీన్ ఒవైసి

≫ చేయనున్నారు. రాజ్‌భవన్‌లో అక్బరుద్దీన్ చేత గవర్నర్ ప్రమాణం చేయించనున్నారు. కొత్తగా ఎన్నికైన సభ్యులతో మొదటగా ప్రమాణ స్వీకారం చేయించి స్పీకర్‌ను ఎన్నుకునేంత వరకు ప్రొటెం స్పీకర్ బాధ్యతలు నిర్వహించాల్సి ఉంటుంది. అక్బరుద్దీన్ ఓవైసి అరుసార్లు శాసనసభకు ఎన్నికయ్యారు. సాధారణంగా ఎక్కువసార్లు శాసనసభకు ఎన్నికైన ఎమ్మెల్యేను ప్రొటెం స్పీకర్‌గా నియమిస్తారు. అయితే ప్రస్తుతం అత్యధికంగా 8సార్లు ఎన్నికైన శాసనసభ్యుడిగా మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఉన్నారు. ప్రస్తుతం ఆయన ఇంట్లో కాలు జారి పడటంతో హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అలాగే బిఆర్‌ఎస్‌కు చెందిన ఇతర సభ్యుల్లో పోచారం శ్రీనివాస్‌రెడ్డి,తలసాని శ్రీనివాస్ యాదవ్,దానం నాగేందర్ ఆరుసార్లు ఎన్నికైన శాసనసభ్యులు.అలాగే ఎంఐఎం నుంచి అక్బరుద్దీన్ ఓవైసి కూడా ఆరుసార్లుగా ఎన్నికయ్యారు. కాంగ్రెస్‌లో ఆరుసార్లు ఎన్నికైన ఎమ్మెల్యేలు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులు ఇద్దరూ మంత్రులుగా నియమితులయ్యారు. కాంగ్రెస్ నేతలు ఇద్దరూ మంత్రులు ప్రమాణ స్వీకారం చేయడంతో. రేవంత్‌రెడ్డి సర్కార్ అక్బరుద్దీన్ ఓవైసి వైపు మొగ్గు చూపింది. అయితే ప్రొటెం స్పీకర్ ఎవరు? అన్న ప్రశ్నలకు నేటితో తెరపడినట్లు అయ్యింది. రాష్ట్ర ప్రభుత్వ వినతిని అక్బరుద్దీన్ స్వీకరించినట్లు తెలుస్తోంది. కాగా, అక్బరుద్దీన్ ప్రొటెం స్పీకర్‌గా శనివారం అసెంబ్లీ కార్యకలాపాలు నిర్వహించనున్నట్లు సమాచారం.

# రామమందిర నిర్మాణం జరుగుతుందని అనుకొని ఉండరు: కేంద్రమంత్రి అమిత్‌షా

**ఢిల్లీ, డిసెంబరు 8:** అయోధ్యలో రామమందిర నిర్మాణం జరుగుందని దేశంలో ఎవరూ అనుకొని ఉండరని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అన్నారు. సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించడం అభివృద్ధి అనేవి విరుద్ధమైన అంశాలు కాదని తెలిపారు. ఢిల్లీలో జరిగిన అఃల భారతీయ విద్యార్థి పరిషత్ 69వ జాతీయ సమావేశంలో అమిత్‌షా పాల్గొన్నారు. ' విద్య కేవలం కెరీర్‌ను రూపొందించుకోవడానికి మాత్రమే కాదు. దేశ నిర్మాణానికి కూడా అవసరం. దేశ యువతకోసం బంగారు భవిష్యత్తు ఎదురు చూస్తోంది. గత పదేళ్లలో దేశంలో అనేక మార్పులు చోటు చేసుకున్నాయి. అవినీతి,బంధుప్రీతి, కులతత్వాన్ని అభివృద్ధి చేసింది. యువశక్తే దేశానికి వెన్నెముక. దేశాభివృద్ధిని ముందుకు నడిపేది వారే. పలు సమస్యల పరిష్కారం కోసం ప్రపంచం మొత్తం భారత్ వైపు చూస్తోంది.సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకోవడం అభివృద్ధి రెండు విభిన్న అంశాలు కాదు. రామమందిర నిర్మాణం జరుగుతుందని దేశంలో ఎవరూ అనుకోని ఉండర్లు అని అమిత్ షా తెలిపారు.మరోవైపు అయోధ్యలో నిర్మిస్తున్న రామమందిరం తాజా ఫొటోలను శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ ఆహ్వానించింది. ప్రముఖ రాజకీయ నాయకులు,సెలబ్రిటీలతోపాటు సుమారు 6వేల మంది సాధువులు, పూజారులు ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు.

# నాలుగు రాష్ట్రాల్లో భూప్రకంపనలు

**షిల్లాంగ్, డిసెంబరు 8:** తమిళనాడులో భూప్రకంపనలు వచ్చిన తర్వాత మేఘాలయ, కర్ణాటక, గుజరాత్‌లలోకూడా ప్రకంపనలు వచ్చినట్లు సీస్మాలజీ విభాగం అధికారులు ప్రకటించారు. మేఘాలయ రాజధాని షిల్లాంగ్ పరిసర ప్రాంతాల్లో శుక్రవారం ఈ ప్రకంపనలు వచ్చాయి. రిక్టర్ స్కేలుపై 3.8 ప్రభావిత ప్రకంపనలు వచ్చాయని, అయితే ప్రాణ, ఆస్తినష్టం ఏమీలేదని వెల్లడి అయింది. మాఫ్లాంగ్ ప్రాంతంలో 14 కిలోమీటర్ల లోతున ఈ ప్రకంపనలు వచ్చాయని షిల్లాంగ్‌కు వాయవ్య దిశలో వచ్చినట్లు తేలింది. ఈశాన్య రాష్ట్రాలు తరచూ భూప్రకంపనలకు లోనవుతున్నాయి. ఇందులోభాగంగానే షిల్లాంగ్‌లో శుక్రవారం సంభవించినట్లు తేలింది. అదేవిధంగా గుజరాత్‌లోనిరాజ్‌కోట్ జిల్లాలో కూడా భూమి కంపించింది. రిక్టర్‌స్కేలుపై 3.9 ప్రబావిత శక్తితో ఈ ప్రకంపనలు వచ్చాయని చెపుతున్నారు. రాజ్‌కోట్ లో 20 కిలోమీటర్ల లోతన భూమి కంపించిందని తేలింది. అదేవిధంగా కర్ణాటక, తమిళనాడుల్లోకూడా భూమి కంపించింది. కర్ణాటకలోని విజయపుర జిల్లాలో రిక్టర్‌స్కేలుపై 3.1 ప్రభావిత శక్తితో ప్రకంపనలు రాగా చెన్నైనగర సమీపంలోని చెంగల్పట్టు జిల్లాలోకూడా భూమి కంపించింది. శుక్రవారం చెంగల్పట్టు జిల్లాలో పది కిలోమీటర్ల లోతున భూమి కంపించిందని, రిక్టం స్కేలుపై 3.2 అయస్కాంతశక్తితో ఈ ప్రకంపనలు వచ్చినట్లు జాతీయ సీస్మాలజీ శాఖ వెల్లడించింది.

# షెడ్యూల్ మార్పు..



సూపర్ స్టార్ మహేష్‌బాబు హీరోగా శ్రీలీల,మీనాక్షి చౌదరి హీరోయిన్లుగా నటించిన చిత్రం గుంటూరు కారం ..ఈచిత్రానికి త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వం వహిస్తురు.. మాస్ యాక్షన్ ఫ్యామిలీ చిత్రంగా రూపొందుతోంది.. ఇప్పటికే రిలీజ్‌అయిన ఫస్ట్‌లుక్,టీజర్, ఫస్ట్‌సాంగ్ అందరినీ ఆకట్టుకుంది.. మూవీపై అందరిలో భారీ అంచనాలు ఏర్పడ్డాయి.. మూవీ నుంచి సెకండ్ సింగిల్‌ను సోమవారం విడుదల చేయనున్నారు.. కాఆ గుంటూరు కారం చిత్రానికి సంబందించి మహేష్, శ్రీలీల పై ఒక సాంగ్‌ను కేరళలో చిత్రారించాలని భావించిన యూనిట్ , కొనిన కారణాలతో అక్కడి షెడ్యూల్‌ను హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్‌సిటీకి మార్చినట్టు తెలిపారు. హారికాఅండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై సూర్యదేవర రాధాకృష్ణ నిర్మిస్తున్నారు. థమన్ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రం జనవరి 12న విడుదల కానుంది.

# సందడి చేసిన 'గుంటూరు కారం' భామ



ప్రముఖ హీరోయిన్ మీనాక్షిచౌదరి తాజాగా హైదరాబాద్‌లో సందడి చేశారు. చిల్లపల్లి వీవర్స్ చేనేతలను ఆమె ప్రారంభించారు.. బంజారాహిల్స్ లో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, చీరలంటే తనకు చాలా ఇష్టం అని అన్నారు. తెలుగువారికి మరింత ఎక్కువ ఇష్టమన్నారు. కారణం శారీస్ లేడీస్ చక్కదనాన్ని పెంచుతాయన్నారు. వాళ్లకు నిండుదనాన్ని నింపుతాయన్నారు. అంతేకాకుండా అమ్మతనాన్ని అద్దుతాయన్నారు. మహిళల జీవితంలోని మధుర ఘట్టాలన్నీ చీరలతో 'ముడి'పడి ఉన్నాయన్నారు. కార్యక్రమంలో చిల్లపల్లి నాగేశ్వరరావు అండ్ సన్స్, నగర ప్రముఖులు పాల్గొన్నారు.

# రక్త పిశాచాలు ఉన్నాయా?

మల్లేశం, వకీల్‌సాబ్ సినిమాలతో ప్రేక్షకులను మెస్మరైజ్ చేసిన మన తెలుగు హీరోయిన్ అనన్య నాగళ్ల ప్రధాన పాత్రలో నటించిన తంత్ర.. ఈచిత్రానికి సంబంధించిన టీజర్‌ను శుక్రవారం ప్రియదర్శి చేతులమీదుగా విడుదల చేశారు.. ఊరిలో పుట్టిన దుష్టశక్తి రక్తదాహంతో విరుచుకు పడుతుంది.. అంటూ చెబుతున్న డైలాగులు మీద కట్ అయిన టీజర్ రకరకాల తాంత్రిక పూజలను చూపిస్తూ, మైండ్ బ్లోయింగ్‌గా ఉంది.. టీజర్‌ను బట్టే ఈసినిమాలో మన పురాతన తాంత్రిక రహస్యాలను వెలికితీస్తున్నట్టు తెలుస్తోంది.. అనన్య దుష్టశక్తి బారిన పడిన అమ్మాయిగా కొత్తగా కన్పిస్తోంది.. అనన్య ఇంతవరకు చేయని పాత్రలో నటిస్తోంది. క్షుద్రపూజలు చేసే తాంత్రికుడిగా టెంపర్ వంశీ లుక్ బాగాసెట్ అయ్యింది.. సలోని పాత్ర మిస్టీరియస్‌గా ఉండనుంది. ప్రస్తుతం



హారర్ ట్రెండ్ నడుస్తోంది.. క్షుద్రపూజలు ఇతివృత్తంగా వస్తున్న సినిమాలు బ్లాక్‌బస్టర్ హిట్స్ కొడుతున్న టైమ్‌లో వస్తున్న ఈమూవీ కూడ ప్రామిసింగ్‌గా కనపడుతోంది.. శ్రీహరి తమ్ముడు కొడుకు ధనుష్ రఘుముద్రి ఈమూవీతో హీరోగా పరిచయం అవుతున్నారు.. సలోని ఈ సినిమాతో గట్టిగా రీఎంట్రీ ఇస్తోందని అర్ధమవుతోంది.. రీసెంట్‌గా మంగళవారం సినిమాతో ఆకట్టుకున్న మీసాల లక్ష్మణ్ ఈసినిమాలో ఒక మంచి రోల్ చేశారని తెలుస్తోంది. ఫస్ట్‌కాపీ మూవీస్, బి ద వే ఫిల్మ్స్ బ్యానర్లు కలిసి నిర్మిస్తున్న ఈసినిమా ఫస్ట్‌లుక్ ఇప్పటికే మంచి స్పందన అందుకుంది.. వాల్ట్‌డిస్నీలో పనిచేసిన శ్రీనివాస్ గోపిశెట్టి ఈమూవీతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు .టీజర్‌చూసి ఇంప్రెస్ అయిన ప్రియదర్శి దీన్ని లాంచ్ చేయటానికి ముందుకొచ్చారని మేకర్స్ తెలిపారు.

# త్వరలో వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా..

ప్రముఖ టాలెంటెడ్ దర్శకుడు తేజ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'అహింస'.. ఈచిత్రం థియేటర్లలో రిలీజైంది.. ఈచిత్రం శాటిలైట్ హక్కులను ప్రముఖ టివి ఛానల్ జెమిని టీవి సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే.. త్వరలో ఈ చిత్రం వరల్ట్ టెలివిజన్ ప్రీమియర్‌గా బుల్లితెర



ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. టివి ప్రీమియర్‌కు సంబంధించిన మరిన్ని వివరాలను వెల్లడించనున్నారు.. అభిరామ్ దగ్గుబాటి, గీతికా తివారి, రజత్ బేడి, కీలకపాత్రల్లో నటించారు. ఈచిత్రాన్ని ఆర్పీపట్నాయక్ సంగీతం అందించారు.. ఆనంది ఆర్ట్స్ క్రియేషన్స్ పతాకంపై పి.కిరణ్ నిర్మించారు.

vaartha.com



లేటెస్ట్ ఫొటో షూట్ ఆలియాభట్

# క్రిష్ చేతుల మీదుగా 'ఈ కథలో నేను' ట్రైలర్

అవతార్ ఫిలిమ్స్ బ్యానర్‌పై ఎం.అచ్చిబాబు సమర్పణలో నిర్మాత కేశతీర్ధ నిర్మించిన చిత్రం 'ఈకథలో నేను' ..బుర్రా సాయిమాధవ్ రచన చేసిన సినిమా ఇది.. ఈకథలో నేను చిత్రానికి ఎమ్మెస్ ఫణిరాజ్ దర్శకత్వం వహిస్తున్నారు.. లవ్ అండ్ లస్ట్‌తో ఇపుడున్న ట్రెండ్‌కు అనుగుణంఆ





ఈచిత్రాన్ని రూపొందిస్తున్నారు. యూత్ ట్రెండ్‌కు సరిపోయే విదంగా ఉండే స్క్రిప్టును ఇచ్చినందుకు సాయిమాధవ్‌కు దర్శకుడు కృతజ్ఞతలు తెలిపారు.. ఈసినిమా ట్రైలర్‌ను ప్రముఖ దర్శకుడు క్రిష్ చేతులమీదుగా విడుదల చేశారు. ఈమూవీలోని పాటలు నచ్చి మంచి ధరకు ఆదిత్య ఆడియో సొంతం చేసుకుంది . క్రిష్ మాట్లాడుతూ, సాయి మాధవ్ బుర్రా రచనలో వస్తున్నటువంటి ఈచిత్రం కచ్చితంగా ఈ ట్రెండ్‌కు తగ్గట్టు ,ఇప్పటి యువతకు సరిపోయేలా ఆయన రచన శైలితో కలిసి మరింత కొత్తగా ఉంటుందన్నారు. ముఖ్యంగా ఈసినిమా ట్రైలర్‌లో ఉన్న డైలాగులు చాలా బాగున్నాయని అన్నారు. కచ్చితంగా ఈసినిమా డైరెక్టర్‌కు ,టీంకు మంచి పేరు తెస్తుందన్నారు. సినిమా మంచి సక్సెస్ కావాలని కోరుకుంటున్నానని తెలిపారు. కార్యక్రమంలో హీరో హోమానంద్, అచ్చిబాబు, దర్శకుడు ఎమ్మెస్ ఫణిరాజ్ మాట్లాడారు.

# 'సత్యభామ'లో అమరేందర్ పాత్ర



స్టార్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ లీడ్ రోల్‌లో నటిస్తున్న సినిమా సత్యభామ.. ఈచిత్రంలో కాజల్ పవర్ ఫుల్ పోలీసు ఆఫీసర్ పాత్రలో నటిస్తోంది.. సత్యభామ చిత్రాన్ని అపురమ్ ఆర్ట్స్ పతాకంపై బాబీ తిక్క , శ్రీనివాసరావు తక్కలపల్లి నిర్మిస్తున్నారు. మేజర్ మూవీతో దర్శకుడు శశి కిరణ్ తిక్క సమర్పకుడిగా వ్యవహరిస్తూ స్క్రీన్‌ప్లే అందించారు.. సుమన్ చిక్కాల దర్శకత్వం వహిస్తు న్నారని, ఆయన లుక్ ను రిలీజ్ చేశారు. ఈసినిమాలో నవీన్ చంద్ర మాటాడుతూ, పెర్ఫామెంగ్ టెర్రిఫిక్‌గా ఉంటుందనారు. క్రైమ్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కుతోంది. ప్రస్తుతం చిత్రీకరణ జరుగుతోందని మేకర్స్ తెలిపారు.

# నోబడ్జెట్ మూవీగా '1134'

ప్రస్తుతం తాజాగా కొత్త కాన్సెప్ట్‌తో వస్తున్న చిత్రాలకు ఆదరణ లభిస్తోంది.. ఇలాంటి ఓ డిఫరెంట్ ప్రయోగమే 1134 మూవీ.. డిఫరెంట్‌టైటిల్‌తో థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ ప్రధానంగా ఈ సినిమాను రూపొందిస్తున్నారు. నూతన దర్శకుడు శరత్‌చంద్ర తడిమేటి,శాన్వీ మీడియాబ్యానర్‌పై ఈమూవీకి భరత్ పాలకుర్తి సహనిర్మాతగా వ్యహరిస్తున్నారు.. రాబరీ నేపథ్యంలో బలమైన కథ,కథనంతో ఈసినిమా సాగనుందని ఫస్ట్‌లుక్ పోస్టర్, ట్రైలర్‌ను చూస్తూనే అర్ధమవుతోంది.. 2 నిమిషాల 28 సెకన్ల నిడివితో వచ్చిన ట్రైలర్ అందరినీ ఆకట్టుకుంటోంది.. సొంతంగా తనే కథ




రాసుకుని హైటెక్నికల్ వాల్యూస్‌తో అన్నివర్గాల ప్రేక్షకులను అట్రాక్ట్ అయ్యేలా ఈసినిమాను తెరకెక్కిస్తున్నారు. తాజాగా ఈ మూవీ డేట్‌ను మేకర్స్ ప్రకటించారు.. ఈచిత్రాన్ని డిసెంబర్ 15న విడుదల చేయబోతున్నట్టు తెలిపారు. రాంధుని క్రియేషన్స్, శాన్వీ మీడియా బ్యానర్లపై తెరకెక్కుతున్న ఈ 1134 చిత్రంలో కృష్ణ మడుపు, గంగాధర్‌రెడ్డి , ఫణిశర్మ ,ఫణి భార్గవ్, నర్సింగ్ వాడేకర్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి మురళీ కార్తికేయ సంగీతం అందిస్తున్నారు.

# 'కలశ' మూవీ ట్రైలర్ ఆవిష్కరణ

చంద్రజ ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్‌లో బిగ్‌బాస్ ఫేం భానుశ్రీ, సోనాక్షి వర్మ, అనురాగ్ కీలకపాత్రల్లో నటించిన చిత్రం కలశ.. కొండా రాంబాబు దర్శకత్వంలో రూపొందిన ఈచిత్రాన్ని డాక్టర్ శ్రీమతి రాజేశ్వరి చంద్రజ వాడపల్లి నిర్మించారు. ఇటీవల ఈసినిమా టీజర్ రిలీజ్‌అయి సినిమాపై మరింత అంచనాలను పెంచేసింది.. శుక్రవారం ఈ సినిమా ట్రైలర్‌ను స్టార్‌డైరెక్టర్ గోపీచంద్ మలినేని ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు.. కలశ మూవీ ట్రైలర్ చాలాబాగుందన్నారు. ఈసినిమా థ్రిల్లరా? లేక హారరా? అనేది తెలియకుండా కట్ చేశారన్నారు. కలశ అనే ఇంట్రెస్టింగ్ టైటిల్ పెట్టి డైరెక్టు చేసిన దర్శకుడు రాంబాబుకు,నిర్మాతకు అందరికీ ఆల్‌దిబెస్ట్ అని అన్నారు.డిసెంబర్ 15న రిలీజ్ అవుతుందని అందరూ తప్పకుండా



చూడాలన్నారు. హీరోయిన్ భానుశ్రీ మాట్లాడుతూ, కలశ ట్రైలర్‌ను డైరెక్టర్ మలినేని గోపీచంద్ గారు లాంచ్ చేశారన్నారు. అందుకు ధన్యవాదాలు అని అన్నారు. డిసెంబర్ 15న మా చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోందన్నారు. దర్శకుడు కొండా రాంబాబు మాట్లాడుతూ, మా కలశను అందరూ తప్పకుండా చూడాలన్నారు. డిసెంబర్ 15న రిలీజ్ అవుతుందన్నారు. నిర్మాత మాట్లాడుతూ, స్టార్ డైరెక్టర్ గోపిచంద్ మలినేనిగారు ట్రైలర్‌ను విడుదల చేయటం ఆనందంగా ఉందన్నారు. మా చిత్రాన్నిచూసి యూనిట్‌ను ఆశీర్వదించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. ఈచిత్రంలో భానుశ్రీ, సోనాక్షి వర్మ, అనురాగ్ రోహిణి కామిశెట్టి, జీవా, సమీర్, రవివర్మ తదితరులు ఇతర పాత్రల్లో నటిస్తున్నారు

# చివరి శ్వాస వరకు సినిమాలు నిర్మిస్తూనే ఉంటా: నిర్మాత సి.కల్యాణ్

గతరెండేళ్లుగా నా పూర్తి ఏకాగ్రత చెన్నైలోని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న్న కల్యాణ్ అమ్యూజ్‌మెంట్ పార్క్‌పై ఉందని ప్రముఖ నిర్మాత సి.కళ్యాణ్ పేర్కొన్నారు.. త్వరలోనే అది ప్రారంభమవుతోందని తెలిపారు.. డిసెంబర్ 9న ఆయన పుట్టినరోజు సందర్భంగా మీడియాతో మాట్లాడారు.
ఈ బడ్జెట్ విశేషాలే నిద్రపోకుండా ఉండే 60 సినిమాలను విజయవంతంగా చేశామన్నారు. బాల కృష్ణ తో కలిసి సినిమా చేయాలనే మా కోరికను నిర్మాతను అడిగి తెలుసుకున్నారన్నారు కల్యాణ్ అమూన్యజ్‌మెంట్ పార్క్ అద్భుతంగా ఉంటుందన్నారు. చాలా వినోదాన్ని పంచు తుందన్నారు. ఇండియాలో తొలిసారి అందులో స్ప్రే థియేటర్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. కళ్యాణ్ అమ్యూజ్ మెంట్ పార్క్ అద్భుతంగా ఉందన్నారు చాలా వినోదాన్ని పంచుతుందన్నారు. ఇండియాలో తొలిసారి, అందులో తెలగులో కల్యాణ్‌రామ్ అమ్యూస్పెంట్ ప్రారంభం జరుగుతుందన్నారు. పార్క్ ప్రారంభం తర్వాత మంచి ఆదాయాలు సంపాదిస్తుందనే ఆలోచన ఉందన్నారు. .కొన్నాళ్లు షూటింగ్‌లు ఆపి పెద్దసినిమాల్లో డబ్బు ఎక్కడ వృధా అవుతుందని గమనించాలన్నారు. నేను ఎపుడు సినిమా ధోరణిలోనే ఉంటాను. వెబ్‌సిరీస్ కూడ సీరియల్ లానే అన్నారు. దానికి రైటర్ వెర్షన్ తీస్తున్నారని అన్నారు. తెలంగాణ నూతన సిఎం రేవంత్‌రెడ్డిని తప్పకుండా కలుస్తామన్నారు



చిరంజీవి గారితోపాటు జగన్‌ను కలిసినపుడు కూడా చాలా సానుకలంగా స్పందించారన్నారు. సినిమా వాళ్లను వదులు కోనేనని పేర్కొన్నారు. సినిమా వాళ్లను ఒదులు కోనని, అందరినీ తప్పకుండా వెళ్తి కలుస్తామని అన్నారు. వైజాగ్‌లో ఇంటర్నేషనల్‌ఫిల్మ్ ఫెస్టివల్ నిర్వహిద్దామని ప్రపోజల్ పెట్టానని, హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ జరగటం లేదన్నారు. దాన్ని మళ్లీ ఓపెన్ చేస్తే విశేష గుర్తింపు వస్తుందన్నారు. దాన్ని మళ్లీ జరపమని సిఎం రేవంత్‌రెడ్డిగారిని కోరతామన్నారు. కొత్త ప్రాజెక్టుల విషయానికొస్తే, బాలకృష్ణగారితో సినిమా 2024లో స్టార్ట్ అవుతుందని భావిస్తున్నామన్నారు. అలాగే మరో రెండు చిన్నచిత్రాలు చేయటానికి సన్నాహాలు చేస్తున్నామని కళ్యాణ్ తెలిపారు..

# 11 నుంచి లాసెట్ రెండోవిడత కౌన్సెలింగ్

## 14 నుంచి 16 వరకు వెబ్ఆప్షన్లకు అవకాశం

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని లా కోర్సుల్లో అడ్మిషన్ల కోసం నిర్వహించిన లాసెట్-2023, పీజీ లాసెట్-2023కి సంబంధించిన రెండో విడత కౌన్సెలింగ్ ఈ నెల 11 నుంచి 13 వరకు దరఖాస్తులకు అవకాశం కల్పించారు. ఈ నెల 13 వరకు దరఖాస్తులు అప్‌లోడ్ చేసుకోవ డానికి అవకాశం కల్పించారు.

3 సంవత్సరాల లా కోర్సుతో పాటు, 5 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ లా కోర్సులో చేరడం కోసం లాసెట్-2023ని.. పీజీ లా కోర్సుల్లో చేరడానికి పీజీ లాసెట్-2023 పరీక్షను నిర్వహించిన సంగతి తెలిసిందే. దరఖాస్తు చేసుకున్న వారిలో 14న అర్హత కలిగిన వారి లిస్టును ప్రకటిస్తారు. 14 నుంచి 16 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. 16న వెబ్ ఆప్షన్లకు ఎడిట్ సౌకర్యం కల్పించారు. 19న సీట్ల కేటాయింపు చేస్తారు. సీటు పొందినవారు ఈ నెల 20 నుంచి నుంచి 23 వరకు ఆయా కాలేజీల్లో చేరాల్సి ఉంటుంది.

# 18 వరకు ప్రైవేటు విద్యార్థుల ఇంటర్ ఫీజు గడువు

## రూ. 200 ఆలస్య రుసుంతో అవకాశం

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** ఇంటర్మీడియట్ విద్యార్థులు వార్షిక పరీక్ష ఫీజు చెల్లింపుకు గడువు తేదిలను ఇంటర్ బోర్డు ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ఇందుకు సంబంధించిన గడువు ఇప్పటికే ముగిసిన నేపథ్యంలో కాలేజీలకు వెళ్లకుండా ఉండే ప్రైవేటు విద్యార్థులు 2024 మార్చిలో వార్షిక పరీక్షల ఫీజు చెల్లించడానికి ఈ నెల 18 వరకు అవకాశం కల్పించారు. ఆలస్య రుసుం రూ. 200తో ఫీజు చెల్లించడానికి అవకాశం కల్పించారు. ఈ అవకాశం కేవలం ఆర్ట్స్, హ్యూమానిటీస్ విద్యార్థులకు మాత్రమే అవకాశం కల్పించారు. పరీక్ష ఫీజు మొదటి సంవత్స రం జనరల్ విద్యార్థులకు రూ. 510గానూ.. ఒకేషనల్ విద్యార్థులకు రూ. 730గా నిర్ణయించారు. ఇక ద్వితీయ సంవత్సరం ఆర్ట్స్ విద్యార్థులకు రూ. 510.. సైన్స్ విద్యార్థులతోపాటు.. ఒకేషనల్ విద్యార్థులకు రూ. 730గా నిర్ణయించారు.



ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న జాజుల, గణేష్‌చారి, చిన్నశ్రీశైలంయాదవ్ తదితరులు

# ప్రగతిభవన్‌కు 'జ్యోతిబాపూలే ప్రజాభవన్' పేరు స్వాగతిస్తున్నాం

### ట్యాంక్‌బండ్‌పై విగ్రహం ఏర్పాటుచేసి స్మృతివనం నిర్మించాలి

### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** ప్రగతిభవన్‌కు మహాత్మాజ్యోతిభా పూలే ప్రజా భవన్‌గా నామకరణం చేయడాన్ని స్వాగతిస్తున్నామని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ఈమేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బిసికులసంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్‌చారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గొల్లకురుమ ఫెడరేషన్ అధ్యక్షులు చిన్నశ్రీశైలం యాదవ్‌తో కలిసి మాట్లాడారు. ఈసందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ గత పదిసంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలోని బిసి కేటగిరీకి చెందిన దాదాపు 136 కులాలు అనేక ఒడిదుడుకులను ఎదుర్కొన్నారన్నారు. ఈనేపథ్యంలో రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ దొరల పాలనకు చరమగీతం పాడుతూ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసువచ్చారని అన్నారు. బిసి కులస్తుల ఆరాధ్యదైవం మహాత్మా జ్యోతిబాపూలే విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేసి 10ఎకరాల్లో పూలే స్మృతివనం నిర్మించాలని మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు పలుసార్లు వవిన్నవించినా పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రగతిభవన్‌కు జ్యోతిభా పూలే పేరును నామకరణం చేయడం శుభసూచకం అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పులు కాంగ్రెస్ పార్టీ చేయకుండా రాష్ట్రంలో 60శాతంపైగా ఉన్న బిసి జనాభాకు కనీసం ఐదుమంత్రి పదవులు కేటాయిస్తూ రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో బిసికులస్తులకు 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే విద్యార్థుల కోసం గత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఇచ్చిన విధంగా పూర్తిగా ఫీజుల రియంబర్స్‌మెంట్ కల్పించాలని కోరారు. అలాగే నగరంలో ఐదెకరాల్లో పూలే స్మృతివనాన్ని ఏర్పాటు చేయడంతోపాటు బిసిలకు ఉపముఖ్యమంత్రి పదవి కేటాయించి, ఎమ్మెల్సీ, నామినేటెడ్ పదవుల్లో అధిక ప్రాధాన కల్పించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు విక్రంగౌడ్, లింగంగౌడ్, భాస్కర్ మేరు తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత ప్రజాదరణ కలిగిన నేతగా ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, డిసెంబరు 8:** ప్రపంచవ్యాప్తంగా అత్యంతప్రజాదరణ పొందిన నాయకుడిగా మరోసారి భారతప్రధాని నరేంద్రమోడీ నిలిచారు. ప్రవాసభారతీయుల్లోకూడా మోడీకి ప్రత్యేకమైన ఫాలోయింగ్ ఉంది. సోషల్‌మీడియాలో ఆయన ఫాలోయింగ్ ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు. 93.6 మిలియన్ల మంది ఇన్‌స్టాగ్రామ్‌లో 82.2 మిలియన్ల మంది ఫేస్బుక్‌లో 48 మిలియన్లమంది ఆయనను అనుసరిస్తుంటారు. ఇప్పటికే మోడీ పలు పర్యాయాలుప్రపంచంలో అత్యధిక ప్రజాదరణ పొందిననేతగా పలు సర్వేల్లో అత్యధిక రేటింగ్ అందుకున్నారు. తాజాగా అమెరికాకు చెందిన ప్రముఖ కన్సల్టెన్సీ సంస్థ మార్నింగ్‌కన్సల్ట్ చేసిన సర్వేలోకూడా మోడీకే అగ్రస్థానం లభించింది. మోడీకిఅనుకూలంగా 76శాతంమంది ఓటువేసారు. మోడీ తర్వాత రెండోస్థానంలో మెక్సికో అధ్యక్షుడు ఆండ్రెస్ మాన్యుయెల్‌లోపెజ్ నిలిచారు. ఆయనకు 66శాతంరేటింగ్ లభించింది. మోడీకి లోపెజ్‌కు మధ్య పదిశాతం అంతరం ఉండడం మోడీ ప్రజాకర్షణకు నిదర్శనం. 58శాతం రేటింగ్‌తో స్విట్జర్లాండ్ అధ్యక్షుడు అలైన్ బెర్సెట్‌మూడోస్థానంలో ఉంటే బ్రెజిల్ అధ్యక్షుడు లులా డిసిల్వా 49శాతం రేటింగ్‌తో నాలుగోస్థానంలోఉన్నారు. 47శాతం రేటింగ్‌తో ఆస్ట్రేలియా ప్రధానమంత్రి ఆంథోనీ అల్బనీస్ ఐదోస్థానంలోనిలిచారు. ఇటలీ ప్రధాని జార్జియా మెలానీ 41శాతంతో ఆరోస్థానంలో ఉన్నారు. మొత్తం 22 మంది నరపపంచదేశాల నేతలపై ఈమేరకు అభిప్రాయసేకరణజరిపారు. గతసెప్టెంబరు ఆరునుంచి 12వరకూ మార్నింగ్ కన్సల్ట్ ఈసర్వే నిర్వహించింది. అత్యంత తక్కువ వ్యతిరేకత ఎదుర్కొంటున్న నాయకుడు కూడా మోదీయే. మోడీని వ్యతిరేకిస్తున్నవారు 18శాతం మందే. అదే కెనడాప్రధాని జస్టిస్ నకరటూడోను అత్యధికంగా 58శాతం మంది వ్యతిరేకిస్తున్నారు.

# తెలంగాణ ఐటి శాఖ నిర్లక్ష్యం

## సిఎంఒ వెబ్‌సైట్‌లో లేని సిఎం రేవంత్‌రెడ్డి సమాచారం

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** కొత్త ముఖ్యమంత్రి ఎవరు అంటే చదువు రాని వారు సైతం రేవంత్ రెడ్డి అని ఠకీమని చెబుతారు. కానీ, రాష్ట్ర ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటి) శాఖకు మాత్రం ఇంకా తెలియదని అనుకోవాలా? లేదా? కావాలని చేశారో తెలియదు కానీ, సిఎంగా ఎనుముల రేవంత్ రెడ్డి పదవీ స్వీకార ప్రమాణం చేసి 24 గంటలు దాటినప్పటికీ ఆయనకు సంబంధించిన సమాచారాన్ని ముఖ్యమంత్రి కార్యాలయం (సిఎంఒ) పోర్టల్‌లో ప్రజలకు అందుబాటులోకి తీసుకురాకపోవడంపై విమర్శలు వస్తున్నాయి. తెలంగాణ ఐటి శాఖ అంటే దేశంలోనే నంబర్ 1 అని చెబుతారు. కానీ, సొంత రాష్ట్ర సిఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రుల ప్రొఫైల్ కూడా శుక్రవారం రాత్రి 12 గంటలకు కూడా అందుబాటులోకి తీసుకురాలేదు. అంతేకాదు రేవంత్ రెడ్డి ముఖ్య కార్యదర్శిగా నియమితులైన సీనియర్ ఐఎఎస్ అధికారి వి శేషాద్రి పేరు కూడా పెట్టలేదు. ఈ పోర్టల్‌లో బిఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో సిఎంఒలో ఉన్న అధికారులు సిఎం ముఖ్య కార్యదర్శి ఎస్ నర్సింగరావు, కార్యదర్శులు స్మిత సబర్వాల్, రాహుల బొజ్జా, ప్రత్యేక కార్యదర్శులు కె భూపాల్ రెడ్డి, పి రాజశేఖరరెడ్డి, ప్రియాంకవర్గీస్ పేర్లే ఇంకా కనిపిస్తున్నాయి. ఈ విషయమై సంబంధిత అధికారులతో 040 2345 6397 నంబర్‌కు ఫోన్ చేసి మాట్లాడేందుకు ప్రయత్నించగా ఫోన్ నుంచి స్పందన రాలేదు. ఐటి శాఖ నిర్లక్ష్యాన్ని కాంగ్రెస్ పార్టీ నేతలు సీరియస్‌గా తీసుకున్నారు. ఈ విషయమై సిఎంకు ఫిర్యాదు చేసేందుకు కాంగ్రెస్ పార్టీ నేతలు సిద్ధమవుతున్నారు. శనివారం శాసనసభలో సిఎంను కలిసి ఫిర్యాదు చేసేందుకు నిర్ణయించినట్లు పార్టీ నేత ఒకరు చెప్పారు. ఐటి శాఖ నిర్లక్ష్యంపై ప్రభుత్వం ఏ విధంగా ఉంటుందో చూడాలి.

# పొలం వద్దే చంపేశారు..

## ఆలూరులో వ్యక్తి దారుణ హత్య

## అక్రమ సంబంధమే కారణమా?

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 8, ప్రభాతవార్త:** వ్యవసాయ పొలం వద్దకు వెళ్లిన ఓ రైతు శవమైన ఘటన మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలంలోని ఆలూరు వద్ద చోటుచేసుకున్నది. వివరాల్లోకి వెళ్తే..ఆలూరు గ్రామానికి చెందిన మల్లికార్జున్(35) గురువారం రాత్రి గ్రామంలోని తన వ్యవసాయ పొలానికి వెళ్లారు. ఎంతకూ మల్లికార్జున్ ఇంటికి రాకపోవడంతో అనుమానం వచ్చిన భార్య మంజుల శుక్రవారం ఉదయాన్నే పొలం వద్దకు వెళ్లింది. పొలం పక్కనే ధాన్యపే రాశుల వద్ద పెద్ద పెద్ద గాయాలతో విగత జీవిగా పడిఉండడాన్ని గమనించి బోరున విలపించింది. ఈ విషయాన్ని గ్రామస్తులకు తెలుపడంతో పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే జడ్చర్ల సీఐ రమేశ్‌బాబు తన సిబ్బందితో ఆలూరు గ్రామానికి చేరుకొని దర్యాప్తు ప్రారంభించారు. మల్లి కార్జున్ మృతదేహాన్ని పరిశీలించారు. గుర్తు తెలియని వ్యక్తులు మారణాయుధాలతో దాడి చేసినట్లు అనుమానం వ్యక్తం చేశారు. దీంతో వెంటనే క్లూస్ టీంను పిలిపించి ఆధారాల కోసం అన్వేషించారు. అందరితో కలిసి ఉండే మల్లికార్జున్‌ను చంపాల్సిన అవసరం ఎవరికి ఉందనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. అయితే అక్రమ సంబంధం విషయమై ఏమైనా ఉందా అనే కోణంలో గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా మల్లికార్జున్ హత్య ఉదంతం గ్రామంలో కలకలం రేపింది. ఒక్కసారిగా ఆలురు ప్రజలతోపాటు చుట్టు పక్కల గ్రామస్తులు భయభ్రాంతులకు గురయ్యారు. విచారణ చేపట్టి నిందితులకు శిక్షపడేలా చూస్తామని సీఐ తెలిపారు.

# టి.నాబ్‌కు చిక్కిన రసాయన డ్రగ్స్ తయారీ ముఠా

## ● రూ.3 కోట్ల మాదకద్రవ్యాల పట్టివేత

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** తెలంగాణలో రసాయన డ్రగ్స్ తయారీ ఆగడం లేదు. నగర శివార్లతో పాటు మరికొన్ని పారిశ్రామిక వాడల్లో మూతపడ్డ ఫ్యా క్టరీలలో వీటిని తయారు చేస్తున్న స్మగ్లర్లు దండిగా సంపాదించసాగారు. వారం రోజుల క్రితం శివార్లలోని గాజులరామారంలో ఇటువంటి డ్రగ్స్‌ను తయారు చేస్తున్న ఓ ముఠాను తెలంగాణ యాంటి నార్కోటిక్ బ్యూరో (టి.నాబ్) పట్టుకోగా తాజాగా సంగారెడ్డి జిల్లా జిన్నారం పారిశ్రామికవాడలో ఇటువంటిదే మరో ముఠాను అరెస్టు చే సింది. ఈ సందర్భంగా మూడు కోట్ల రూపాయల విలువ చేసే ఏనోర్డాజెపయి అనే రసాయన డ్రగ్‌ను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సంగారెడ్డి జిల్లా ఎ స్‌పి చెన్నూరి రూపేష్‌తో పాటు టి.నాబ్ అధికారులు శుక్రవారం నాడు జిన్నారంలో మీడియాకు వెల్లడించారు. సంగారెడ్డి జిల్లా పటాన్ చెరుకు చెందిన మహమ్మద్ యూనస్ అలియాస్ జక్క రాజు (40) మూడేళ్లుగా జిన్నారం పరిధిలో గల కొడకంచి గ్రామంలో మూతపడ్డ ఫ్యాక్టరీని స్థావరంగా చేసుకుని ఏనోర్డాజెపయి అనే రసాయన డ్రగ్‌ను తయారు చేయసాగాడు. ద్రవరూపం తో పాటు ఘన రూపంలోనూ దీనిని తయారు చేయడంలో యూనస్ దిట్ట. 2017లో ఇతను ఇదే జిన్నారంలో గల ఓ మూతపడ్డ ఫ్యాక్టరీలో అల్ప్రాజోలం అనే రసాయన డ్రగ్‌ను తయారుచేస్తూ డిఆర్ఐ అధికారులకు దొరికిపోగా ఈ కేసులో అతను అరెస్టయి చాలాకాలం పాటు జైల్లో వు ండి మూడేళ్ల క్రితం బెయిలుపై విడుదలయ్యాడు. అనంతరం కూడా ఇతను తనతీరు మార్చుకోకుండా పటాన్‌చెరుకు చెందిన గౌండ్ల శ్రీనివాస్ గౌడ్ (36), కృష్ణంగారి నిర్మల్ గౌడ్ (30), పసుపులేటి మాణిక్యాల రావు (39)లతో కలిసి కొత్త తరహా రసాయన డ్రగ్స్ తయారు చేయసాగాడు. దీనిపేరు ఏనోర్డాజెపయి. కల్తీ కల్లు తయారీలో వాడే అల్ప్రాజోలం తరహాలో ఇది పనిచేస్తుంది. దీనిని ద్రవరూపంగానూ, ఘనరూపంలోనూ వుంటుంది. దీనిని దేశ వ్యాప్తంగా అనేక నగరాలలో తమకు నమ్మకంగా వుండే వారికి యూనస్ ముఠా అమ్ముతూ రెండు చేతులా సంపాదిస్తోంది. కాగా ఈ ముఠా గురించి సమాచారం అందుకున్న టి.నాబ్ అధికారులు జిన్నారం పోలీసుల సహకారంతో శుక్రవారం ఉదయం ఏనోర్డాజెపయి డ్రగ్ తయారు చేస్తున్న మూతపడ్డ ఫ్యాక్టరీపై దాడిచేశారు. ఈ సందర్భంగా రసాయన డ్రగ్ తయారుచేసే స్థావరంలో మెథనాల్, కాస్టిక్ సోడా నురగ, బెంజిల్ సైనేడ్, ఆర సింథటిక్స్ ప్రేవేట్ లిమిటెడ్ పేరిట వున్న డ్రమ్ము, ఆసో ప్రొఫైల్ ఆల్కాహాల్, ఇథిల్ అసెనెట్, హెక్సా మెథలిన్ టెట్రామిట్, సోడియం కార్బోనేట్, ఐరన్ పౌడర్, అమ్మోనియం కార్బోనేట్, సోడియం హైడ్రాక్సైడ్, ఒక్సిలిన్, క్లోరో, నైట్రో బెంజెన్ పాస్పరస్ పెండా సల్ఫైడ్, పార్నిట్రో క్లోరో బెంజెన్ రసాయనాలు పెద్ద మొత్తంలో పట్టుబడ్డాయి. వీటితోనే ఈ ముఠా ఏనోర్డాజెపయి అనే రసాయన డ్రగ్‌ను తయారు చేయసాగింది, దీనిని వాడే వారు ఒక రకమైన మత్తులో గంటల తరబడి వుంటారు. అయితే ఇది మెదడుపై తీవ్ర ప్రభావం చూపి, చివరగా ప్రాణాలు కూడా హరిస్తుంది. ఈ ముఠా నుంచి రెండు ద్విచక్ర వాహనాలు, ఐదు సెల్‌ఫోన్లు కూడా జప్తు చేశారు. ఈ సమావేశంలో టి.నాబ్ డిఎస్‌పి శ్రీధర్‌తో పాటు ఇన్‌స్పెక్టర్ రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రసాయన డ్రగ్స్ తయారీ ముఠా అరెస్టు వివరాలను వెల్లడిస్తున్న ఎస్‌పి రూపేష్. చిత్రంలో పట్టుబడిన రసాయన డ్రగ్స్

# నూతన సిఎం రేవంత్‌రెడ్డికి టిఎన్‌జిఒ అభినందనలు



## సచివాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపిన సంఘం నేతలు

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఏ రేవంత్‌రెడ్డికి టీఎన్‌జీవో సంఘం అభివనందనలు తెలిపింది. శుక్రవారం సచివాలయంలో టీఎన్‌జీవో కేంద్ర సంఘం నాయకులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సీఎంని కలిసిన వారిలో సంఘం ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్, అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, ఎం సత్యనారాయణ గౌడ్, ముజీబుస్సైని, పర్వతాలు, శంకర్ తదితరులు ఉన్నారు.

రాష్ట్రంలో ఉన్న 10 లక్షల ప్రభుత్వఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల, కాంట్రాక్ట్, ఔట్‌సోరింగ్ ఉద్యోగుల కుటుంబాల తరపున సంఘం ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్ శుభాకాంక్షలు తెలియజేస్తున్నా మన్నారు. ప్రజల ఆకాంక్షల మేరకు తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడాన్ని యావత్ తెలంగాణ ఎన్‌జీవోల సంఘం పక్షాన హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేస్తున్నట్టు చెప్పారు.

ఉద్యోగుల ఆకాంక్షలకు అనుగుణంగా అనేక హామీలను తమ మేనిఫెస్టోలోలో చేర్చినందున ఉద్యోగుల సహకారంతో నూతన ప్రభుత్వం ఏర్పడింది కనుక.. ఇక రాష్ట్ర అభివృద్ధి కోసం ఉద్యోగులుగా ప్రభుత్వ పథకాలను ప్రజలకు వద్దకు తీసుకెళ్లి సేవ చేస్తామని జగదీశ్వర్ తెలిపారు.

# సీనియర్ మావోయిస్టు నేత ముక్కు సుబ్బారెడ్డి కన్నుమూత



ముక్కు సుబ్బారెడ్డి అలియాస్ రంగన్న (ఫైల్)

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త :** పాలకులను, పోలీసులను ప్రజాఉద్యమాలతో గడగడలాడించిన ప్రముఖ మావోయిస్టు నేత ముక్కు సుబ్బారెడ్డి అలియాస్ రంగన్న(78) శుక్రవారం కన్నుమూశారు. రంగారెడ్డి జిల్లా గండి పేట మండలం మణికొండలో ఉన్న తన నివాసంలో వృద్దాప్యం, అనారోగ్యాల కారణంగా తుది శ్వాస వదిలారు. సుబ్బారెడ్డి 1960 నుంచి 1985 వరకు తెలంగాణ, ఆంధ్ర, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలలో మావోయిస్టు పార్టీని విస్తరించడంలో కీలక భూమిక పోషించారు. అప్పటి పాలకుల ప్రజా వ్యతిరేఖ విధానాలపై ఉద్యమాలు చేయడం, ప్రజా ఉద్యమాలు నడు పడంలో, పోలీసులకు వ్యతిరేఖంగా తమ మావో దళాలకు శిక్షణ ఇవ్వడంలో సుబ్బారెడ్డి క్రియా శీలకంగా వ్యవహరించారు. సుబ్బారెడ్డి ప్రముఖ మావోయిస్టు నేతలైన కొండపల్లి సీతారామయ్య, కేజీ సత్యమూర్తిలతో సైతం కలిసి పనిచేశారు. 1962.లో వరంగల్‌లోని రీజినల్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎంటెక్ చదువుతుండగా కొండపల్లి సీతారామయ్య కొడుకు చంద్రశేఖర్ పరిచయంతో మావోయిస్టు ఉద్యమాలకు ఆకర్షితులయ్యారు. అనతి కాలంలోనే పార్టీలో చేరి, అంచెలంచెలుగా ఎదిగి కీలక బాధ్యతలు సమర్థవంతంగా నిర్వర్తించారు. అప్పటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నెల్లూరు జిల్లా కలిగిరి మండలం గణేశునిపల్లిలో సుబ్బారెడ్డి జన్మించారు. సుబ్బారెడ్డి 1962 - 1987 వరకు కొండపల్లితో కలిసే ఉద్యమాలను నిర్మించారు. 1994.లో మావోయిస్టు పార్టీలో జరిగిన అంతర్గత గొడవల కారణంగా ఉద్యమాలను వదిలేసి జనజీవన స్రవంతిలో కలిసి పోయారు. పోలీసుల ముందు లొంగిపోయినా ఉద్యమాలకు నష్టం జరిగే ఏ పని చేయలేదు. మావోయిస్టులకు సంబంధించిన ఏ సమాచారంను పోలీసులకు చెప్పకుండా జాగ్రత్త పడ్డారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు పార్టీతో ఎలాంటి సంబంధాన్ని నెరపలేదు.

90వ దశకంలో ఖమ్మంలో క్రియా శీలక ఉద్యమాలు నెరపడంలో సుబ్బారెడ్డి దిట్టగా మారారు. అనేకమార్లు మెరుపు దాడులు చేసి పోలీసుల కన్నుగప్పి తప్పించుకున్నారు. కానీ ఒసారి గ్రేనేడ్‌లను తనుంటున్న ఇంట్లోనే రహస్యంగా తయారు చేస్తుండగా అవి పేలిపోయి తీవ్రంగా గాయపడ్డాడు. గాయాల తీవ్రత ఎక్కువగా ఉండడంతో వాటి నుంచి ఉపశమనం పొందేందుకు తన మకాంను బెంగుళూరుకు మార్చారు. గత రెండు దశాబ్దాలుగా హైదరాబాద్‌లోని మణి కొండలోనే నివాసం ఏర్పాటు చేసుకొని ఉంటు న్నాడు. ఇతడి కుమారుడు అమెరికాలో చదువు కునేందుకు వెళ్లాడు. తరుచూ కొడుకుతో ఫోన్‌లలో మాట్లాడుతూ టచ్‌లో ఉన్నాడు. మణి కొండలో మాత్రం ఒంటరిగానే ఉంటున్నాడు. సుబ్బారెడ్డి మరణం పట్ల పలువురు ప్రజా సంఘాల నాయకులు దిగ్భ్రాంతిని వెలిబుచ్చారు.

# ఇది అసలైన ప్రజాస్వామ్యం

## సామాన్యుడు సైతం సిఎంకు సమస్య చెప్పకోవచ్చు

## ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 8, ప్రభాతవార్త:** ఇది అసలైన ప్రజాస్వామ్యమని నేటి ప్రజదర్బార్ చరిత్రలో నిలిచిపోతుందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ప్రజాదర్బార్‌లో తొలిరోజు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఒక సామన్యుడు సైతం నేరుగా ముఖ్యమంత్రికి తన సమస్యను చెప్పుకొనే అవకాశం దక్కిందన్నారు. రానున్న రోజుల్లో ప్రజాదర్బార్‌ను సిస్టమేటిక్‌గా నిర్వహించేలా అధికారులు కసరత్తు చేస్తున్నట్లు తెలిపారు. మొన్నటి వరకు కేవలం కొంతమంది వ్యాపారులకు మాత్రమే లోపలికి ఎంట్రీ ఉండేదన్నారు. ప్రజాదర్బార్ చరిత్రలో ఒక మైలురాయిలా మిగిలిపోతుందన్నారు. ప్రజలు ఇదే కోరుకున్నారని, దొరలపాలన పోయి ప్రజల పాలన వచ్చిందన్నారు. రాష్ట్ర సచివాలయంలోకి సామాన్యుడు సైతం రావొచ్చని కంచెలను తొలగించామ న్నారు. ఉద్యమకారులకు సముచిత స్థానం కల్పిస్తామని, సామాన్యుడి సమస్యలు సైతం ప్రజాదర్బార్‌లో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 15యేండ్లు ఉంటుందని బీజేపీ, బీఆర్ఎస్ నేతలు ఇష్టారీతిగా మాట్లాడడం సరికాదన్నారు. ఆరు నెలల్లో ప్రభుత్వం కూలుతుందని, ఆరు గ్యారంటీలు అమలు చేయలేరంటూ మాట్లాడడం ప్రజాస్వామ్యానికే సిగ్గుచేటని ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి మండిపడ్డారు.

# సిసిఎస్‌కు చిక్కిన దోపిడీ దొంగలు

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** ద్విచక్ర వాహనాలపై ప్రయాణిస్తూ ఒంటరిగా వెళ్లే వారి కళ్లలో కారంచల్లి వారి వద్ద వున్న నగలు, నగదును దోచుకుంటున్న ఇద్దరు దోపిడి దొంగలను సిసిఎస్ పోలీసులు అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సిసిఎస్ డిసిపి శిల్పవల్లి శుక్రవారం మీడియాకు వెల్లడించారు.

పాతబస్తీలో ని ఫలక్‌నుమాకు చెందిన మహమ్మద్ అబ్దుల్ మజర్ (23), హుస్సేని ఆలంకు చెందిన 16 ఏళ్ల మైనర్ బాలుడు కొంతకాలంగా పాతబస్తీలో రాత్రి వేళ ద్విచక్ర వాహన ంపై వెళుతూ ఒంటరిగా వెళ్లే వారి కళ్లలో కారం చల్లి వారు కిందపడి సహాయం కోసం చూస్తుండగానే వారి వద్ద గల నగలు, నగదును దోచుకుని ఉడాయిస్తారు.

చార్మి నార్ వద్ద ఈ నెల 7న ఈ తరహాలో దోచుకు నేందుకు వీరిద్దరు యత్నించారు. అంతకు ముందు రెండుచోట్ల దోపిడీలకు పాల్పడ్డారు. నిఘా వుంచిన సిసిఎస్ పోలీసులు పక్కాగా వ్యవహరించి శుక్రవారం ఉదయం పట్టుకున్నారు. వీరి నేరాల గురించి ఆరా తీస్తున్నారు.



# 43 బంతుల్లో 193 పరుగులు

## ప్రపంచరికార్డు బ్రేక్‌చేసిన క్రికెటర్ హాంజా సలీమ్

**మలాగా(స్పెయిన్):** టి10 క్రికెట్ చరిత్రలో వ్యక్తిగత అత్యధిక స్కోరు ప్రపంచ రికార్డు నమోదయింది. ఎడమచేతి వాటం బ్యాటర్ హాంజా సలీమ్ రికార్డు సాధించాడు. 43 బంతుల్లో ఏకంగా 193 పరుగులుచేసి ఒకే ఇన్నింగ్స్‌లో అత్యధిక రన్స్ చేసిన క్రికెటర్‌గా రికార్డులకెక్కాడు. యూరోపియన్ టి10 లీగ్‌లో కాటలున్యా జాగ్వార్ తరపున ఆడుతున్న సలీమ్ సోహల్ హాస్పటల్టెట్ జట్టుపై ఈ ఘనత సాధించాడు. హాంజా సలీమ్ సిక్సర్లు, బౌండరీలతో బౌలర్లపై విరుచుకుపడ్డాడు. ఆతడు 22 సిక్సర్లు, 14 బౌండరీలు బాదాడు. ఆతడు ఆడిన 43 బంతుల్లో 36 బంతుల్ని బౌండరీకి తరలించాడు. అంతకుముందు టి10 క్రికెట్‌లో వ్యక్తిగత స్కోరు 163గా ఉంది. ఈరికార్డును సలీమ్ బ్రేక్‌చేసాడు. ముందు బ్యాటింగ్‌చేసిన కాటలున్యా జాగ్వార్ పది ఓవర్లలో వికెట్‌నష్టపోకుండా 257 పరుగులుచేసింది. హాంజా సలీమ్‌కి తోడుగా వచ్చిన మరో ఓపెనర్ యాసిర్ ఆలీ 19 బంతుల్లో 58 పరుగులుచేసాడు. భారత ఛేదనకు దిగిన సోలహాల్ హాస్పటల్టెట్ పది ఓవర్లలో ఎనిమిది వికెట్ల నష్టానికి 104 పరుగులే చేసింది. బ్యాటుతో విధ్వంసంచేసిన హాంజా సలీమ్ మూడు వికెట్లు తీయడం విశేషం. సోహల్ జట్టులో షాజద్ 22చేసిన పరుగులే అత్యధిక స్కోరు. ఆతడు 13 బంతుల్లో రెండురన్స్‌చేసాడు. హాస్పటల్టెట్ జట్టుపై గెలిచిన ఉత్సాహంతో కాటలున్యా జాగ్వార్ మరో విజయం సాధించింది. బెంగాలీ సీసీ జట్టుతోజరిగిన మ్యాచ్‌లో గెలిచింది.

# మోతేరా పిచ్‌కు ఐసిసి యావరేజ్ రేటింగ్



**న్యూఢిల్లీ:** భారత్‌లోజరిగిన వన్డే ప్రపంచకప్ నరకికెట్ అభిమానులకు ఎంతో ఉత్కంఠ కలిగించింది. టీమిండియా వరుసగా పది మ్యాచ్‌లు గెలిచి ఫైనల్‌కు చేరినా ఆసీస్ విజేతగా నిలిచి కప్పును గెలిచింది. ఇరుజట్లమధ్య జరిగిన ఫైనల్‌కోసం వినియోగించిపిచ్‌తోపాటు కీలక మ్యాచ్‌లకు సంబంధించినపిచ్‌ల రేటింగ్‌ను ఐసిసి తాజాగా విడుదలచేసింది. భారత్ ఆసీస్ ఫైనల్ మ్యాచ్ జరిగిన మోతేరా పిచ్‌కు ఐసిసి యావరేజ్ రేటింగ్ ఇచ్చింది. పిచ్ చాలా మందకొడిగా ఉన్నట్లు వెల్లడించింది. అయితే ఔట్‌ఫీల్డ్‌మాత్రం చాలా బాగుందని ఐసిసి మానయచ్ రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్ వెల్లడించాడు.

తొలుత బ్యాటింగ్‌చేసిన టీమిండియా 50 ఓవర్లలో 240 పరుగులు మాత్రమే చేసింది. ఆ తర్వాత లక్ష్యఛేదనలో ఆసీస్ నాలుగు వికెట్లను నష్టపోయి 43 ఓవర్లకే లక్ష్యం ఛేదించింది. వాంఖడే పిచ్‌ను కూడా మార్చారంటూ కథనాలు రావడంతో ఐసిసి అధికారులు స్పష్టత ఇచ్చారు. కొత్తపిచ్‌కు బదులు వాడిన పిచ్‌పై మ్యాయచ్‌ను నిర్వహించారంటూ ఆరోపణలు వచ్చాయి. ఈ నరకమంలో ఆపిచ్‌కు ఐసిసి బెస్ట్ పిచ్ అని రేటింగ్ ఇచ్చింది. రెండో సెమీస్ జరిగిన కోల్‌కత్తాలోని ఈడెన్ గార్డెన్‌కు యావరేజ్ రేటింగ్ దక్కింది.

ఆస్ట్రేలియా దక్షిణాఫ్రికా మధ్య రెండో సెమీస్ జరిగిన సంగతి తెలిసిందే. స్వల్ప స్కోర్లు నమోదయిన ఆ మ్యాచ్‌లో ఆసీస్ విజయం సాధించింది. ఐసిసి రిఫరీ జవగళ్ శ్రీనాథ్ ఈడెన్ గార్డెన్స్‌మైదానం ఔట్‌ఫీల్డ్‌కు వెరీగుడ్ అనిరేటింగ్ ఇచ్చాడు. టీమిండియా దేశవ్యాప్తంగా తొమ్మిదిమైదానాల్లో తొమ్మిది లీగ్ మానయచ్‌లు ఆడింది. కోల్‌కత్తా, లక్నో, అహ్మదాబాద్, చెన్నై మైదానాల్లో జరిగిన మ్యాచ్‌లకు వాడిన పిచ్‌లన్నింటికీ కూడా ఐసిసి యావరేజ్‌రేటింగ్ ఇచ్చింది.



## ప్రొటీస్ సిరీస్ తొలిమ్యాచ్‌కు

# వరుణ గండం!

**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికాలోని దర్బన్ కింగ్స్‌మీడ్‌లో జరిగే భారత్ తొలి టి20 మ్యాచ్‌కు వర్షం ముప్పు ఉండటంతో మ్యాచ్ డౌటే అని ఆందోళన కలుగుతోంది. వన్డే వరల్డ్‌కప్ చేజార్చుకున్న భారత క్రికెట్ జట్టు తర్వాత ఆసీస్‌తో టి20 సిరీస్‌ను సొంతంచేసుకుని కొంత రికవరీ అయింది. ఇపుడు ప్రొటీస్ టూరుకు సిద్ధం అయింది. దర్బన్‌లోని కింగ్స్‌మీడ్ గ్రౌండ్‌లో దక్షిణాఫ్రికాతో తొలి టి20 ఆడుతుంది. అయితే ఆదివారం జరిగే ఈమ్యాచ్‌కు వర్షం ముప్పు ఉంది. ఈటీ20 సిరీస్‌కోసం భారత క్రికెటర్లు ఇప్పటికే దర్బన్‌కు చేరుకున్నారు.

అయితేవిమానం దిగినప్లేయర్లను వర్షం పలకరించింది. అందరూ తలపై లగేజి బ్యాగ్స్ పెట్టుకుని బస్సు వద్దకు పరుగులు తీసారు. మరో రెండురోజులు కూడా దర్బన్‌లో వాతావరణం ఇలాగే ఉంటుందని అంచనా. ఫస్ట్ మ్యాచ్ జరిగే ఆదివారంకూడా వర్షం వస్తుందని వాతావరణశాఖ హెచ్చరించింది. అందు వల్ల ఈమ్యాచ్ ఆపేసే అవకాశాలుకూడాఉన్నాయి. దర్బన్ వాతావరణంలో తేమ ఎక్కువ ఉంటుంది. ఉష్ణోగ్రత 21 డిగ్రీలవరకూ ఉండవచ్చు. ఈ పరిస్థితి ప్లేయర్స్‌కు అంత వీలుకాదని తెలుస్తోంది. తొలిమ్యాచ్ రాత్రి 9.30గంటలకు జరగాల్సి ఉంది. రెండో టి20 ఈనెల 12వ తేదీ రాత్రి 9.30కి గ్కెబెర్హాలోని సెయింట్ జార్జ్ పార్క్‌లో జరుగుతుంది. మూడో టి20 ఈనెల 14నఅదే టైమ్‌కు జోహాన్స్ బర్గ్‌లోని న్యూవాండర్స్ స్టేడియంలో జరుగుతుంది.

# పంజాబ్ కింగ్స్‌కు మళ్లీ సంజయ్‌బంగార్!

**అమృత్‌సర్:** ఐపిఎల్ 2024 సీజన్‌కుముందు పంజాబ్ కింగ్స్ కీలక నిర్ణయం తీసుకుంది. తమ జట్టు క్రికెట్ డెవలప్‌మెంట్ హెడ్‌గా టీమిండియా మాజీ ఆటగాడు సంజయ్ బంగర్‌ను నియమించింది. పంజాబ్ ఫ్రాంచైజీతో బంగర్ జతకట్టడం మొదటిసారేమీ కాదు. 2014 సీజన్‌లో పంజాబ్‌కు అసిస్టెంట్‌కోచ్‌గా, 2015, 2016 సీజన్లలో హెడ్‌కోచ్‌గాను పనిచేసాడు.

వచ్చే ఏడాదిసీజన్‌లోప్రధాన కోచ్‌ట్రెవర్ బేలిస్‌తో కలిసి బంగర్ పనిచేస్తాడు. పంజాబ్ డెవలప్‌మెంట్ హెడ్‌గా బాధ్యతలు చేపట్టడంపట్ల బంగర్ సంతోషం ప్రకటించాడు. మరోసారి పంజాబ్‌ఫ్రాంచైజీతో కలిసి పనిచేయడం మంచి పరిణామంగా పేర్కొన్నాడు. మేం ఈ ఏడాది తక్కువమంది ప్లేయర్లను విడుదలచేసామని, మా జట్టులోప్రస్తుతం అద్భుతమైన ఆటగాళ్లు ఉన్నారని, అన్ని విభాగాల్లో మా జట్టు పటిష్టంగా ఉందని, రాబోయే సీజన్‌లో విజయం సాధించేందుకు అన్ని విధాలా ప్రయత్నిస్తామని బంగర్ వెల్లడించాడు. ఐపిఎల్ 2024 సీజన్‌కు సంబంధించినమ ఇనీ వేలం డిసెంబరు19న దుబాయ్ వేదికగా జరుగుతుంది.

# ఆసియాకప్‌లో టీమిండియా బోణీ

## ఏడు వికెట్ల తేడాతో అఫ్ఘాన్ జట్టు ఓటమి



**న్యూఢిల్లీ:** అండర్19 ఆసియా కప్‌లో టీమిండియా బోణీ కొట్టింది. దుబాయ్ వేదికగా ఆఫ్ఘనిస్తాన్‌తోజరిగిన తొలి మ్యాచ్‌లో ఏడు వికెట్ల తేడాతో భారత యువ జట్టు ఘనవిజయం సాధించింది. భారత విజయంలో కెప్టెన్ కులకర్ణి ఆల్‌రౌండ్ ప్రదర్శనతో కీలకపాత్ర పోషించాడు. తొలుత బ్యాటింగ్‌చేసిన ఆఫ్ఘనిస్థాన్ 50 ఓవర్లలో 173 పరుగులకే ఆలౌట్ అయింది. భారత బౌలర్లలో రాజ్ లింబానీ, కులకర్ణి తలామూడు వికెట్లు తీసి ఆఫ్ఘన్ పతనాన్ని శాసించగా నమన్ తివారీ రెండు వికెట్లు తీసాడు. ఆఫ్ఘన్ బ్యాటర్లలో ఓపెనర్ జమ్షీద్ జద్రాన్ 43 పరుగులతో టాప్ స్కోరరుగా నిలిచాడు. అనంతరం 174 పరుగుల స్వల్పలక్ష్యంతో బరిలోకిదిగిన టీమిండియా 37.3 ఓవర్లలో మూడు వికెట్లు నష్టపోయి లక్ష్యం ఛేదించింది. భారత ఇన్నింగ్స్‌లో కెప్టెన్ కులకర్ణి(70) పరుగులతో అజేయంగా నిలిచి మ్యాచ్‌ను ఫినిష్‌చేసాడు. ఆతడితో పాటు ముషీర్‌ఖాన్ 489 పరుగులతో రాణించాడు. ఇక టీమిండియా తమ తదుపరి మానయచ్‌లో డిసెంబరు పదిన దాయాది పాకిస్థాన్‌తో తలపడనుంది.

# ఐదోసారి వడ్డీరేట్లు యధాతథం..

**ముంబై, డిసెంబరు 8:** కీలక వడ్డీరేట్లను యధాతథంగా ఉంచుతున్నట్లు రిజర్వ్ బ్యాంకు గవర్నర్ శక్తికాంతదాస్ శుక్రవారం వెల్లడించారు. దీంతో రెపోరేటు 6.5శాతం వద్ద స్థిరంగా కొనసాగనుంది. కీలక రేట్లలో ఎలాంటి మారునప చేయకపోవడం వరుసగా ఇది ఐదోసారి. బుధవారం ప్రారంభమైన ఆర్‌బిఐ ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన కమిటీ సమావేశ నిర్ణయాలను శక్తికాంత దాస్ శుక్రవారం ప్రకటించారు. భారత ఆర్థిక వ్యవస్థ బలంగా పుంజుకుం టోంది. దేశ ఆర్థిక వ్యవస్థ పునాదులు పటిష్టంగా ఉన్నాయని శక్తికాంత దాస్ తెలిపారు. 2023-24 ఆర్థిక సంవత్సరం రిటైల్ ద్రవ్యోల్బణం 5.4 శాతంగా ఉండొచ్చని ఆర్‌బిఐ అంచనా వేసింది. 2023-24 మూడో త్రైమాసికంలో ఇది 5.6 శాతంగా, నాలుగో త్రైమాసికంలో 5.2శాతం ఉండొచ్చని తెలిపింది. లక్షిత పరిధి అయిన నాలుగు శాతానికి ఇంకా చేరుకోవాల్సి ఉందని పేర్కొంది. 2023-24లో దేశ జిడిపి వృద్ధిరేటు అంచనాలను 6.5శాతం నుంచి 7శాతానికి ఆర్‌బిఐ పెంచింది. మూడో త్రైమాసికంలో ఇది 6.5శాతంగా, నాలుగో త్రైమాసికంలో 6శాతంగా ఉండొచ్చని తెలిపింది. వచ్చే ఆర్థిక సంవత్సరం తొలి మూడు త్రైమాసికాల్లో వృద్ధిరేటు వరుసగా 6.7శాతం, 6.5శాతం, 6.4 శాతంగా ఉండే అవకాశం ఉందని పేర్కొంది. వర్ధమాన ఆర్థిక వ్యవస్థ కరెన్సీలతో పోలిస్తే రూపాయి విలువలో ఒడుదుడుకులు చాలా తక్కువగా ఉన్నాయని దాస్ తెలిపారు. 2023 డిసెంబరు 1 నాటికి భారత విదేశీ మారక నిల్వలు 604 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు ఆర్‌బిఐ వెల్లడించింది. డిజిటల్ రుణాల్లో మరింత పారదర్శకత తెచ్చేలా రుణ ఉత్పత్తులను అందించే వెబ్ అగ్రిగేటర్ల కోసం ఆర్‌బిఐ మార్గదర్శకాలను రూపొందించనున్నట్లు శక్తికాంత దాస్ తెలిపారు.



# ఐపిఒకు ఇండియా షెల్టర్ ఫైనాన్స్

**న్యూఢిల్లీ, డిసెంబరు 8:** గృహ రుణాలు అందించే ఇండియా షెల్టర్ ఫైనాన్స్ ఐపిఒ డిసెంబరు 13న ప్రారంభం కానుంది. డిసెంబరు 15 వరకు షేర్లకు బిడ్లు దాఖలు చేయొచ్చు. ఐపిఒ షేరు ధరల శ్రేణిని రూ.469-493గా నిర్ణయించారు. గరిష్ట ధర వద్ద మొత్తం రూ.1,200 కోట్లు సమీకరించాలని కంపెనీ యోచిస్తోంది. ఈ ఐపిఒలో రూ.800 కోట్ల విలువ చేసే కొత్త షేర్లను ఇండియా షెల్టర్ ఫైనాన్స్ జారీచేయనుంది. మరో రూ.400 కోట్ల విలువ చేసే షేర్లను 'ఆఫర్ ఫర్ సేల్' కింద అందుబాటులో ఉంచుతున్నారు. క్యాటలిస్ట్ ట్రస్టీషిప్ లిమిటెడ్, మ్యాడిసన్ ఇండియా ఆపర్చునిటీస్-4, నెక్సస్ వెంచర్స్ 3 లిమిటెడ్, నెక్సస్ ఆపర్చునిటీ ఫండ్ 2 లిమిటెడ్, ఎంఐఒ స్టారాక్ ప్రమోటర్లు తమ షేర్లను ఆఫర్ ఫర్ సేల్‌లో విక్రయిస్తున్నారు. ఈ ఐపిఒ ద్వారా సమకూరిన నిధులను ఇండియా షెల్టర్ ఫైనాన్స్ తమ భవిష్యత్ మూలధన అవసరాలు, సాధారణ కార్పొరేట్ అవసరాల కోసం వినియోగించనుంది. తాజా పబ్లిక్ ఇష్యూలో అందుబాటులో ఉన్న షేర్లలో సగం వరకు అర్హతగల సంస్థాగత కొనుగోలుదారులకు, 35శాతం రిటైల్ ఇన్వెస్టర్లకు, 15శాతం సంస్థాగతేతర ఇన్వెస్టర్లకు కేటాయించారు. ఇన్వెస్టర్లు గరిష్టంగా 30 షేర్లకు బిడ్ దాఖలు చేయాల్సి ఉంటుంది. ఈ లెక్కన గరిష్ట ధర వద్ద రూ.14,790 పెట్టుబడిగా పెట్టాలి. వెస్ట్‌బ్రిడ్జ్ కేపిటల్, నెక్సస్ వెంచర్ పార్ట్‌నర్స్ మద్దతు ఉన్న ఇండియా షెల్టర్ ఫైనాన్స్, రిటైల్ గృహ రుణాలు జారీ చేస్తుంటుంది. ఈ కంపెనీకి బలమైన టెక్నాలజీ మౌలిక వసతులు, విస్తృత పంపిణీ నెట్‌వర్క్ ఉంది. స్వయం ఉపాధి కస్టమర్లే లక్ష్యంగా ఇది సేవలందిస్తోంది. అల్ప, మధ్యాదాయ వర్గాల్లో తొలిసారి గృహ రుణం తీసుకుంటున్న వారిపై ప్రధానంగా దృష్టిసారిస్తుంది.




# ప్రజ్ ఇండస్ట్రీస్ షేర్లు భారీ పతనం

**ముంబై, డిసెంబరు 8:** దేశంలోని పలు రాష్ట్రాల్లో వర్షభావం కారణంగా ఈ సంవత్సరం చెరకు దిగుబడి తగ్గింది. దీంతో దేశీయంగా చక్కెర కొరత ఏర్పడింది. దీంతో ప్రభుత్వం ఎగుమతులపై ఆంక్షలు విధించింది. అయినప్పటికీ చక్కెర కొరత కొనసాగడంతో చెరకు నుంచి ఇథనాల్ ఉత్పత్తిని అరికట్టాలని భావిస్తోంది. దీంతో చక్కెర నుంచి ఇథనాల్ తయారు చేసే కంపెనీల షేర్లు పడిపోతున్నాయి. శుక్రవారం ప్రజ్ ఇండస్ట్రీస్ దాదాపు 8శాతం నష్టపోయింది. 2023-24లో ఇథనాల్ ఉత్పత్తికి చెరకు రసం లేదా చక్కెర సిరప్‌ను ఉపయోగించకుండా ఉండాలని అన్ని చక్కెర కర్మాగారాలు, డిస్టిలరీలను ఆదేశిస్తూ వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆదేశించింది. 'గత త్రైమాసికాల్లోఇథనాల్‌లోకి మళ్లించడం చాలా అర్థవంతంగా ఉంది. చక్కెర కంపెనీలకు మార్జిన్ అక్రెటివ్ ఉంది. ఇథనాల్ సేకరణలో మందగమనం ఉన్నందున అటువంటి అభివృద్ధి చక్కెర కంపెనీలకు మంచిది కాదు. ఒఎంసిలు, దాని మార్జిన్‌లపై ప్రభావం చూపుతుంది' అని ఫిస్డమ్ రీసెర్చ్ హెడ్ నిరవ్ కర్కేరా తెలిపారు. అనేక చక్కెర కంపెనీలు తమ ఆదాయాల్లో గణనీయమైన వాటా కోసం ఇథనాల్ ఉత్పత్తిపై ఆధారపడతాయి. ప్రజ్ ఇండస్ట్రీస్ భారతదేశంలో దేశీయ ఇథనాల్ తయారు చేయడంలో బలమైన అధిక వాటా కలిగి ఉంది. ప్రజ్ ఇండస్ట్రీస్ దాదాపు 60-65 శాతం మార్కెట్ వాటాను కలిగి ఉంది. 2023-24 ఆర్థిక సంవత్సరం సెప్టెంబరుతో ముగిసిన త్రైమాసికంలో కంపెనీ తన ఆదాయంలో 75శాతం బయో-ఎనర్జీ విభాగం నుంచి ఉత్పత్తి చేసింది. ప్రభుత్వం నిర్ణయంతో ప్రజ్ ఇండస్ట్రీస్ స్టాక్‌పై ఒత్తిడి కొనసాగుతోంది.




# వాణిజ్యం

# యుపిఐ లిమిట్ రూ.5 లక్షలకు పెంపు

**న్యూఢిల్లీ, డిసెంబరు 8:** దేశంలో ఆన్‌లైన్ చెల్లింపులు ఏటికేడాది పెరుగుతున్నాయి. అదే సమయంలో మోసాలు కూడా పెరుగుతున్నాయి. దీంతో ఆర్‌బిఐ యుపిఐ చెల్లింపు విధానంలో ఎప్పటికప్పుడు సమీక్షలు జరుపుతూ మార్పులు చేర్పులు చేస్తోంది. ఇదే క్రమంలో శుక్రవారం జరిగిన ఆర్‌బిఐ ద్రవ్య పరపతి సమీక్షలో కీలక నిర్ణయం తీసుకుంది. ఆసుపత్రులు, విద్యాసంస్థలకు చేసే చెల్లింపుల పరిమితిని భారీగా పెంచుతూ ఆర్‌బిఐ కీలక నిర్ణయం వెలువరించింది. దేశంలో యుపిఐకి సంబంధించి రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా గవర్నర్ శక్తికాంత దాస్ రెండు ప్రకటనలు చేశారు. ఇందులో మొదటిది ఆన్‌లైన్ చెల్లింపుల వ్యవస్థకు సంబంధించి ఓ ప్రత్యేక నిర్ణయం కాగా, మరొకటి యుపిఐ వ్యవస్థకు సంబంధించింది. మొదటి నిర్ణయం ప్రకారం ఇకపై ఆసుపత్రులు, విద్యాసంస్థలకు చేసే




చెల్లింపులను ప్రస్తుతం ఉన్న లక్ష రూపాయల నుంచి 5 లక్షలకు పెంచారు. విద్య, ఆరోగ్య సంరక్షణ ప్రయోజనాల కోసం ఎక్కువ మొత్తంలో యూజర్లు చెల్లింపులు చేయడానికి ఇది ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. మరోవైపు కొన్ని నిర్దిష్ట వర్గాలకు చేసే రిపీటెడ్ చెల్లింపుల కోసం ఆన్‌లైన్ ఇ-ఇన్‌స్ట్రక్షన్ పరిమితిని కూడా పెంచుతూ ఆర్‌బిఐ మరో నిర్ణయం తీసుకుంది.

ఇందులో మ్యూచువల్ ఫండ్ సబ్‌స్క్రిప్షన్‌లు, ఇన్సూరెన్స్ ప్రీమియం సబ్‌స్క్రిప్షన్‌లు, క్రెడిట్ కార్డు రీపేమెంట్‌లు ఉన్నాయి. ఇలా రిపీట్ పేమెంట్స్ చేసే పరిమితిని లక్ష రూపాయలకు పెంచారు. ప్రస్తుతం 15వేలకు మించి తరచుగా చేసే పేమెంట్స్‌కు అదనపు ప్రామాణీకరణ అవసరం అవుతుంది. దీన్ని ఇప్పుడు లక్షకు పెంచారు.


# అర్బన్ బ్యాంకు లైసెన్స్ రద్దు చేసిన ఆర్‌బిఐ

**ముంబై, డిసెంబరు 8:** గత కొన్ని రోజులుగా ప్రభుత్వ, ప్రైవేట్ అనే తేడాలేకుండా నిబంధనలు అతిక్రమించిన బ్యాంకుల లైసెన్స్ క్యాన్సిల్ చేయడం, లేదా భారీ జరిమానాలు విధించడం వంటి కఠిన చర్యలు తీసుకుంటున్న రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా తాజాగా మరో బ్యాంకు లైసెన్స్ రద్దు చేస్తూ, ఉత్తర్వులు జారీచేసింది. ఉత్తరప్రదేశ్‌లోని సీతాపూర్‌లోని అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్ లైసెన్స్‌ను ఆర్‌బిఐ క్యాన్సిల్ చేసింది. ఈ బ్యాంకుకు సరైన ఆదాయం లేకపోవడమే కాకుండా ఆదాయ మార్గాలు వచ్చే అవకాశాలు కూడా బాగా క్షీణించడంతో ఆర్‌బిఐ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. బ్యాంకు లైసెన్స్ రద్దు చేయడంతో లావాదేవీలన్నీ కూడా వెంటనే నిలిపివేయాలని రిజర్వ్ బ్యాంకు ఆదేశించింది. అయితే కస్టమర్లు ఆందోళన చెందకుండా ఉండడానికి ప్రతి డిపాజిటర్ డిపాజిట్ ఇన్సూరెన్స్ అండ్ క్రెడిట్ గ్యారెంటీ కార్పొరేషన్ నుంచి రూ.5 లక్షల బీమా క్లెయిమ్ స్వీకరించడానికి అర్హులని వెల్లడించింది. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్యాంకుల లైసెన్స్ రద్దు చేయడం ఇదే మొదటిసారి కాదు, గత కొన్నిరోజులకు ముందు కొల్లాపూర్ కేంద్రంగా పనిచేస్తున్న 'శంకర్రావు పూజారి నూతన్ నగరి సహకారి బ్యాంకు లిమిటెడ్' లైసెన్స్‌రద్దు చేస్తూ ఆర్‌బిఐ ఉత్తర్వులు జారీచేసింది. అంతే కాకుండా బ్యాంకు ఆఫ్ అమెరికా, ఎన్ఎ, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు లిమిటెడ్ వంటి వాటికి భారీ జరిమానాలు విధించింది.




# ఉల్లి ఎగుమతులపై కేంద్రం నిషేధం..

**న్యూఢిల్లీ, డిసెంబరు 8:** దేశంలో ఉల్లి ధరలు మళ్లీ మండిపోతున్నాయి. చాలా రాష్ట్రాల్లో కిలో ఉల్లి కనీస ధర రూ.50పైనే పలుకుతోంది. దీంతో వీటి ధరల కట్టడికి కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. 2024 మార్చి 31 వరకు ఉల్లి ఎగుమతులపై నిషేధం విధించింది. ఈ మేరకు డైరెక్టరేట్ జనరల్ ఆఫ ఫారిన్ ట్రేడ్ (డిజిఎఫ్‌టి) తాజాగా నోటిఫికేషన్ విడుదల చేసింది. దేశీయంగా ఉల్లి అందుబాటులో ఉంచడంతో పాటు ధరలు అదుపు చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. శుక్రవారం డిసెంబర్ 8 నుంచే ఈ నిషేధం అమల్లోకి వచ్చినట్లు తెలిపింది. అయితే ఇందులో కొన్ని మినహాయింపులు కల్పించింది. ఈ నోటిఫికేషన్‌కు ముందే ఓడల్లో లోడ్ అయిన ఉల్లిని, ఇప్పటికే కస్టమ్స్‌కు అప్పగించిన ఉల్లి లోడ్‌ను ఎగుమతి చేసుకోవచ్చని డిజిఎఫ్‌టి వెల్లడించింది. అయితే ఇతర దేశాల అభ్యర్థనల మేరకు భారత ప్రభుత్వం అనుమతిస్తే, ఆయా దేశాలకు ఉల్లి ఎగుమతులు చేసుకోవచ్చని స్పష్టం చేసింది. దేశీయ మార్కెట్లలో ఉల్లి ధరలను అదుపు చేసేందుకు ఇటీవల కేంద్రం పలుమార్లు ఎగుమతుల పాలసీని సవరించిన విషయం విదితమే. ఈ యేడాది ఆగస్టులో ఉల్లి ఎగుమతులపై 40శాతం కస్టమ్స్ సుంకాన్ని విధించింది. ఆ తర్వాత అక్టోబర్‌లో దాన్ని సవరిస్తూ, ఉల్లికి కనీస ఎగుమతి ధరలను 800 డాలర్లుగా నిర్ణయించింది. తాజాగా ఎగుమతుల పై నిషేధం అమల్లోకి తెచ్చింది.



# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, డిసెంబరు 8:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం లాభాల్లో ముగిసాయి. కీలక వడ్డీరేట్లను యధాతథంగా కొనసాగిస్తున్నట్లు ఆర్‌బిఐ ప్రకటించడంతో సూచీలు శుక్రవారం సరికొత్త గరిష్టాలను తాకాయి. చివరికి సెన్సెక్స్ 303.91 పాయింట్లు పెరిగి 69,825.60పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 68.25 పాయింట్లు పెరిగి 20,969.40 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.38 వద్ద నిలిచింది. హెచ్‌సిఎల్ టెక్నాలజీ, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, ఇన్ఫోసిస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, విప్రో, యాక్సిస్‌బ్యాంకు, ఐసిఐసిఐబ్యాంకు టైటాన్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఎల్‌అండ్‌టి, ఎస్‌బిఐ వంటి షేర్లు అత్యధికంగా లాభపడ్డాయి. ఐటిసి, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్ టాటా మోటార్స్, నెస్లే, ఏసియన్ పెయింట్స్, టాటా స్టీల్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.